శివసూర్య

SHIVA SURYA TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

RNI APTEL : 2023/88704

కర్నూలు సంపుటి : 04, సంచిక : 24 ఛీఫ్ ఎడిటర్.. పేజిలు : 08, వెల రూ. 2రూ/ ఆదివారం - 04 - అక్టోంబర్ - 2026

Published From Kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram, Hyderabad

కరువు వేళ ఈవెంట్లు కాదు..

రైతులను ఆదుకోండి

- రాయలసీమ తీవ్ర కరువుతో అల్లాడుతుంటే చంద్రబాబు ఈవెంట్లతో కాలం గడుపుతున్నారని.. 'రైజింగ్ రాయలసీమ' ఈవెంట్లు ఎవరి కోసం అంటూ వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి కురసాల కన్నబాబు మండిపడ్డారు.
- రైతుకు కావాల్సింది ఈవెంట్లు, పబ్లిసిటీ కాదు.. కష్టకాలంలో ప్రభుత్వ భరోసా. రైతులకు తక్షణమే రుణాల రీ షెడ్యూల్, ఇన్‌పుట్ సబ్సిడీ, పంట నష్టపరిహారం అందించాలి" అని డిమాండ్ చేశారు.

రాయలసీమ తీవ్ర కరువుతో అల్లాడుతుంటే చంద్రబాబు ఈవెంట్లతో కాలం గడుపుతున్నారని. మిగతా 2లో

రాయలసీమను గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌గా

తయారు చేస్తాం

కరవుసీమ ఇకపై కనకసీమగా మారుతుంది: చంద్రబాబు

- గాంధీజీ, లాల్ బహదూర్ శాస్త్రి చూపిన మార్గంలో నడుద్దాం: సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్
- మదనపల్లెలో గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌కు శంకుస్థాపన
- సాగునీరు అందిస్తే సీమ రైతులు బంగారం పండిస్తారన్న చంద్రబాబు
- మూడేళ్లలో 36 ప్రాజెక్టులు పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని వ్యాఖ్య
- కరవుపీడిత రాయలసీమ తలరాతను, రూపురేఖలను మార్చేందుకు గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌ను తీసుకొచ్చామని, ఈ ప్రాంతాన్ని ఫ్రూట్ బౌల్‌గా తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు.
- అన్నమయ్య జిల్లా మదనపల్లెలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో కలిసి 'రాయలసీమ హార్టికల్చర్ హబ్', 'ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్'లకు ఆయన శంకుస్థాపన చేశారు.
- సాగునీరు అందిస్తే సీమ రైతులు బంగారం పండిస్తారని అన్నారు.
- రూ. లక్ష కోట్ల పెట్టుబడితో రాయలసీమను గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌గా అభివృద్ధి చేసే బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని, కరవు సీమ ఇకపై కనకసీమగా మారుతుందని ధీమా వ్యక్తం చేశారు.

కరవుపీడిత రాయలసీమ తలరాతను, రూపురేఖలను మార్చేందుకు గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌ను తీసుకొచ్చామని, ఈ ప్రాంతాన్ని ఫ్రూట్ బౌల్‌గా తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. అన్నమయ్య జిల్లా మదనపల్లెలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో కలిసి 'రాయలసీమ హార్టికల్చర్ హబ్', 'ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్'లకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. సాగునీరు అందిస్తే మిగతా 2లో

సుదీర్ఘకాలంగా అనధికార విధుల గైర్హాజరీ వైద్యులపై ప్రభుత్వ కొరడా

- 70 మంది వైద్యులకు ఉద్వాసన
- వివిధ దశల్లో మరో 193 మందిపై చర్యలు
- వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్‌కు నివేదిక అందజేసిన డీఎస్‌హెచ్, డీఎంఈ అధికారులు
- గత మే నెలలోనే డిఎంఈ పరిధిలోం 51 మంది వైద్యుల తొలగింపు
- ఉపేక్షించొద్దని అధికారులకు మంత్రి స్పష్టమైన ఆదేశాలు

సుదీర్ఘకాలంగా విధులకు గైర్హాజరీలో ఉన్న 70 మంది వైద్యులను డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ (డీఎస్‌హెచ్) తొలగించింది. ఏడాదికిపైగా అనధికారికంగా విధులకు గైర్హాజరీలో మిగతా 2లో

రాష్ట్రంలో బీజేపీ ప్రత్యామ్నాయ శక్తిగా ఎదుగుతోంది

- బీజేపీలో చేరిన సీరియల్ నటులు.. ఆహ్వానించిన రాంచందర్ రావు
- బీజేపీలో చేరిన స్వర్ణలత తదితర నటులు
- సామాన్యులను కాంగ్రెస్, బీఆర్ఎస్ పట్టించుకోవడం లేదని రాంచందర్ రావు విమర్శ
- బీజేపీ గూటికి సీరియల్ ఆర్టిస్టులు.. ఆహ్వానించిన టీబీజేపీ చీఫ్

నగరంలోని బీజేపీ కార్యాలయంలో పలువురు సీరియల్ ఆర్టిస్టులు కాషాయం తీర్థం పుచ్చుకున్నారు. ఈ మేరకు ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు.. టీవీ ఆర్టిస్ట్ వేములపల్లి స్వర్ణలత సహా పలువురు సీరియల్ ఆర్టిస్టులను పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రాంచందర్ రావు మీడియాతో మాట్లాడు తూ.. 'కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు మిగతా 2లో

రైతుల ఆదాయం రెట్టింపు చేయడమే

హబ్ ప్రధాన లక్ష్యం

- సీమ స్వరూపాన్ని మార్చే గ్లోబల్ హార్టికల్చర్ హబ్.. రాయలసీమ రైతు సత్తా ప్రపంచానికి చూపిస్తాం
- మదనపల్లెలో గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌కు శంకుస్థాపన
- హైదరాబాద్ ఐఎస్‌బీ తరహాలో సీమలో వ్యవసాయ విప్లవం సృష్టిస్తామని ధీమా
- యువగళం పాదయాత్రలో రైతుల కష్టాలు చూశాకే 'మిషన్ రాయలసీమ' ఆలోచన
- చంద్రబాబు ముందుచూపుతోనే సీమకు జలకళ
- ఆయనే అసలైన 'వాటర్ మ్యాన్' అన్న మంత్రి లోకేశ్

ఒకప్పుడు హైదరాబాద్‌లో ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ (ఐఎస్‌బీ) ఎలాంటి అద్భుతాన్ని సృష్టించిందో, ఇప్పుడు అలాంటిదే రాయలసీమలో ఆవిష్కృతం కాబోతోందని రాష్ట్ర ఐటీ, విద్యా శాఖల మంత్రి నారా లోకేశ్ అన్నారు. మదనపల్లెలో ఏర్పాటు చేయబోతున్న గ్లోబల్ హార్టికల్చర్ హబ్ (జీహెచ్‌హెచ్), మిగతా 2లో

భారత్ బద్నాం కాకుండా మీరే కాపాడారు! లేకుంటేనా..

- ఫ్లైదుబాయ్ విమానంలో పెను ప్రమాదాన్ని అడ్డుకుని వందలాది మంది ప్రాణాలను కాపాడిన భారత పైలట్ కెప్టెన్ స్మిట్ మచ్చార్‌తో ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడారు.
- ఘటన మరోలా ముగిసి ఉంటే.. భారత్‌పై ఎలాంటి ముద్ర పడేదో ఊహించలేమంటూ ఆయన పేర్కొన్నారు.



ఫ్లైదుబాయ్ విమానంలో పెను ప్రమాదాన్ని అడ్డుకుని వందలాది మంది ప్రాణాలను కాపాడిన భారత పైలట్ కెప్టెన్ స్మిట్ మచ్చార్‌తో ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడారు. ఈ సందర్భంగా మోదీ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. మిగతా 2లో

సీఎం చంద్రబాబు గారూ.. 'నన్ను ఆంధ్రా బిడ్డగా భావించండి.. రాష్ట్రానికి ఏం చేయగలనో చెప్పండి

- ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్‌తో రైతులను సీఈఓలుగా మారుస్తామన్న అనంత్
- ఏపీలో రూ.1 లక్ష కోట్లతో సీబీజీ ప్లాంట్లు ఏర్పాటు చేస్తామన్న రిలయన్స్
- ఏఐ, డ్రోన్ల టెక్నాలజీతో రైతులకు పూర్తిస్థాయిలో సహకారం అందిస్తామని వెల్లడి
- అనంత్ ప్రసంగానికి మంత్రముగ్ధులైన నేతలు

రిలయన్స్ ఇండస్ట్రీస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అనంత్ అంబానీ ఆంధ్రప్రదేశ్ ప్రజల పట్ల తనకున్న అభిమానాన్ని, రాష్ట్ర అభివృద్ధికి చేయూతనివ్వాలన్న తన సంకల్పాన్ని బలంగా చాటిచెప్పారు. "నన్ను మీ ఆంధ్ర బిడ్డగా భావించండి. మిగతా 2లో

డిసెంబర్ 9న రాష్ట్రవ్యాప్తంగా ఒకేసారి సెంట్రల్

కిచెన్ల ప్రారంభమవ్వాలి

పాఠశాలల్లో అల్పాహార పథకం.. సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు

- డిసెంబర్ 9న రాష్ట్రవ్యాప్తంగా అల్పాహార పథకం ప్రారంభం
- సెంట్రలైజ్డ్ కిచెన్ల ఏర్పాటుకు హరేకృష్ణ ఫౌండేషన్‌తో ఒప్పందాలు
- నాగర్‌కర్నూల్, వికారాబాద్‌లలో వంటశాలల కోసం ముందుకొచ్చిన ప్రైవేటు సంస్థలు
- నవంబర్ 30 కల్లా ఏర్పాట్లు పూర్తి చేయాలని సీఎం రేవంత్ ఆదేశం
- ఆహార నాణ్యత పర్యవేక్షణకు కమాండ్ కంట్రోల్ సెంటర్ ఏర్పాటు చేయాలని సూచన
- తెలంగాణలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల బ్రేక్‌ఫాస్ట్ స్కీమ్‌కు సంబంధించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు.
- శుక్రవారం ముఖ్యమంత్రిని హరే కృష్ణ ఫౌండేషన్ ప్రతినిధులు జూబ్లీహిల్స్ నివాసంలో కలిశారు.
- నవంబర్ 30లోగా సెంట్రల్ కిచెన్లు పూర్తయ్యేలా చూడాలని.. డిసెంబర్ 9న రాష్ట్రవ్యాప్తంగా ఒకేసారి సెంట్రల్ కిచెన్ల ప్రారంభమవ్వాలని స్పష్టం చేశారు.
- సీఎం సమక్షంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల బ్రేక్‌ఫాస్ట్ స్కీమ్ కోసం హరే కృష్ణ ఫౌండేషన్‌తో జున్నా సోలార్ సిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్, చైన్ ల్యాబ్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఒప్పందం చేసుకుంది.

తెలంగాణలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల బ్రేక్‌ఫాస్ట్ స్కీమ్‌కు సంబంధించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. నవంబర్ 30లోగా సెంట్రల్ కిచెన్లు పూర్తయ్యేలా చూడాలని.. డిసెంబర్ 9న రాష్ట్రవ్యాప్తంగా ఒకేసారి సెంట్రల్ కిచెన్ల ప్రారంభమవ్వాలని స్పష్టం చేశారు. శుక్రవారం ముఖ్యమంత్రిని హరే కృష్ణ ఫౌండేషన్ ప్రతినిధులు జూబ్లీహిల్స్ నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా సీఎం సమక్షంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల బ్రేక్‌ఫాస్ట్ స్కీమ్ కోసం హరే కృష్ణ ఫౌండేషన్‌తో జున్నా సోలార్ సిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్, చైన్ ల్యాబ్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఒప్పందం చేసుకుంది. నాగర్‌కర్నూల్, వికారాబాద్‌లలో ఆధునిక సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్ల మిగతా 2లో

రాయలసీమ ప్రపంచ స్థాయి

ఉద్యాన హబ్‌గా మారబోతోంది

రాయలసీమ రైతుల తల రాతలు మారబోతున్నాయి: పవన్ కల్యాణ్

- రాయలసీమలో గ్లోబల్ హార్టికల్చర్ హబ్ ఏర్పాటుకు అంకురార్పణ
- మదనపల్లెలో శంకుస్థాపన చేసిన నిర్మలా సీతారామన్, చంద్రబాబు
- రైతులకు సాంకేతికతను అందిస్తే అద్భుతాలు సృష్టిస్తారన్న పవన్
- రాయలసీమను ప్రపంచ స్థాయి ఉద్యాన కేంద్రంగా (గ్లోబల్ హార్టికల్చర్ హబ్) తీర్చిదిద్దే ప్రాజెక్టుకు శుక్రవారం అంకురార్పణ జరిగింది

రాయలసీమను ప్రపంచ స్థాయి ఉద్యాన కేంద్రంగా (గ్లోబల్ హార్టికల్చర్ హబ్) తీర్చిదిద్దే ప్రాజెక్టుకు శుక్రవారం అంకురార్పణ జరిగింది. మదనపల్లెలో 'రాయలసీమ రైజింగ్' పేరుతో చేపట్టిన ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టుకు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, మిగతా 2లో

కొడంగల్‌లో బీఆర్ఎస్ సభ.. రేవంత్‌కు చెమటలు పట్టిస్తాం

- ఖైరతాబాద్‌లో వందశాతం మేమే గెలుస్తాం..
- బీఆర్ఎస్ సభతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెమటలు పట్టిస్తామని మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు.
- త్వరలోనే కొడంగల్‌లో బీఆర్ఎస్ సభను నిర్వహించనున్నట్లు వెల్లడించారు.

హైదరాబాద్ : బీఆర్ఎస్ సభతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెమటలు పట్టిస్తామని మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ఈరోజు(శుక్రవారం) మీడియాతో మిగతా 2లో

స్థానిక ఎన్నికలను సాఫీగా

జరిపించే ఉద్దేశం చంద్రబాబుకు లేదు

గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రికి వైఎస్ జగన్ నివాళులు

- బాబు కుట్రలను దీటుగా ఎదుర్కొందాం
- వైఎస్సార్‌సీపీ శ్రేణులకు పార్టీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ పిలుపు
- స్థానిక సంస్థల ఎన్నికలపై పార్టీ రీజినల్ కో--ఆర్డినేటర్లు, జిల్లా అధ్యక్షులతో సుదీర్ఘ కసరత్తు
- జిల్లాల వారీగా క్షేత్రస్థాయి పరిస్థితులపై నేతలతో సమగ్ర సమీక్ష

మహాత్మా గాంధీ, మాజీ ప్రధాని లాల్‌బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నివాళులు అర్పించారు. ఇద్దరి చిత్రపటాలకు పూలమాలలు వేసి మిగతా 2లో

సీఎం చంద్రబాబు గారూ.. 'నన్ను ఆంధ్రా బిడ్డగా భావించండి.. రాష్ట్రానికి ఏం చేయగలనో చెప్పండి

"రాష్ట్రానికి నేనేం చేయాలో, ఏ సేవ అందించాలో మీరే మార్గనిర్దేశం చేయండి" అంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిని ఆయన వినమ్రంగా కోరారు. గ్లోబల్ హార్టికల్చర్ హబ్, 'ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్' (ఐఎస్ఏ) శంకుస్థాపన కార్యక్రమంలో అనంత్ అంబానీ చేసిన ప్రసంగం సభికులను, వేదికపై ఉన్న ప్రముఖులను విశేషంగా ఆకట్టుకుంది. ఆయన ప్రసంగం ముగిసిన వెంటనే సీఎం చంద్రబాబు అనంత్‌ను ఆప్యాయంగా ఆలింగనం చేసుకుని అభినందించారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ కూడా ఆయన ప్రసంగాన్ని ప్రశంసించారు. ఈ సందర్భంగా అనంత్ అంబానీ మాట్లాడుతూ.. రాయలసీమలో ఏర్పాటవుతున్న హార్టికల్చర్ హబ్, ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తాయని విశ్వాసం వ్యక్తం చేశారు. "ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ (ఐఎస్‌బీ) తరహాలోనే ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ కూడా ఉన్నత ప్రమాణాలతో ఎదుగుతుంది. ఈ సంస్థ ద్వారా అన్నదాతలను వారి కుమారులకు సీఈఓలుగా మారుస్తాం. ఆంధ్రభూమి స్వర్ణభూమిగా మారడం ఖాయం" అని ఆయన అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ కలలుగన్న 'వికసిత్ భారత్' స్వప్నాన్ని తనలాంటి యువత సాకారం చేసి చూపిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

భారత్ బద్నాం కాకుండా మీరే కాపాడారు! లేకుంటేనా..

ఘటన మరోలా ముగిసి ఉంటే.. భారత్‌పై ఎలాంటి ముద్ర పడేదో ఊహించలేమంటూ ఆయన పేర్కొన్నారు. "మీరు అందరినీ కాపాడారు. చాలా గొప్ప పని చేశారు" అంటూ కెప్టెన్ మచ్చార్‌ను ప్రధాని మోదీ అభినందించారు. యూఏఈలో చికిత్స పొందుతున్న మచ్చార్‌తో ఫోన్‌లో మాట్లాడిన మోదీ.. "ఇలా జరగకపోయి ఉంటే.. భారత్ ఏం ఎదుర్కోవాల్సి వచ్చేదో, భారత్ పైలట్లు ఎలాంటి పరిస్థితులను ఎదుర్కోవాల్సి వచ్చేదో, వారిని ప్రజలు ఎలా చూసేవారో ఎవరికి తెలుసు. మీరు అందరినీ కాపాడారు. మీరు చాలా గొప్ప పని చేశారు. భారత్, భారత పైలట్ల ప్రతిష్ఠను కాపాడారు" అని మోదీ వ్యాఖ్యానించినట్లు జాతీయ మీడియా సంస్థలు కథనాలు ఇచ్చాయి. తీవ్రంగా గాయపడినప్పటికీ మచ్చార్ చూపిన ధైర్యం, సమయస్ఫూర్తిని ప్రధాని ప్రశంసించారు. "దేశం మొత్తం మీ కోసం ప్రార్థిస్తోంది. మీ ఆరోగ్యం కోసం మహా మృత్యుంజయ జపం కూడా చేస్తున్నారు. మీ ధైర్యం, సమయస్ఫూర్తి, ప్రశాంతత ఎంతోమంది ప్రాణాలను కాపాడాయి. భారతీయులు ఇతరుల ప్రాణాలు తీసేవారు కాదు.. ఇతరులను కాపాడేందుకు తమ ప్రాణాలను సైతం పణంగా పెట్టేవారు అని దేశం గర్వంగా చెప్పుకోగలదు" అని మోదీ పేర్కొన్నారు. ఇదే సమయంలో.. సోషల్ మీడియాలో ఈ ఘటనపై జరుగుతున్న చర్చల నేపథ్యంలో ఈ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.దుబాయ్ నుంచి టెల్ అవీవ్ వెళ్తున్న ఫ్లైదుబాయ్ విమానంలో ఒమన్‌కు చెందిన కో-పైలట్ కెప్టెన్ మచ్చార్‌పై కత్తితో దాడి చేశాడు. ఆ తర్వాత విమానాన్ని కూల్చేయాలని అతను ప్లాన్ చేసినట్లు తెలుస్తోంది.

రాష్ట్రంలో బీజేపీ ప్రత్యామ్నాయ శక్తిగా ఎదుగుతోంది

అక్రమ సంపాదనల విషయంలో ఒకదానిపై ఒకటి ఆరోపణలు చేసుకుంటున్నాయి. కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు సంపాదించుకోవడం కాదు.. అసలు ప్రజలేం సంపాదించుకున్నారో ఎప్పుడైనా చెప్పారా.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక వంద రోజుల్లో బీఆర్ఎస్ అవినీతి చిట్టా బయట పెడతామని హామీ ఇచ్చింది. అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులైనా.. ఒక్కరినైనా జైలుకు పంపలేదు. అవినీతి పాల్పడంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఒకదానితో మరొకటి పోటీ పడుతున్నాయి. ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన ప్రీమియం కట్టకుండా రాష్ట్ర ప్రభుత్వం రైతులను మోసం చేస్తోంది. రైతు సమస్యలు పరిష్కరించాలని కాంగ్రెస్ భవన్ వద్ద ధర్నా చేస్తున్న బీజేపీని అరెస్ట్ చేసింది. ప్రభుత్వానికి చిత్త శుద్ధి ఉంటే విద్యార్థులు, ఉపాధ్యాయులు, రైతులను పట్టించుకోవాలి. బీఆర్ఎస్, కాంగ్రెస్ తీరుతో ప్రజలు విసిగిపోయారు. రాష్ట్రంలో బీజేపీ ప్రత్యామ్నాయ పార్టీగా అవతరిస్తోంది" అని అన్నారు.తెలంగాణలో బీజేపీలో పలువురు టెలివిజన్ సీరియల్ కళాకారులు చేరారు. హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఈరోజు జరిగిన కార్యక్రమంలో టీవీ నటి వేములపల్లి స్వర్ణలతతో పాటు మరికొందరు సీరియల్ నటులు ఆ పార్టీ కండువా కప్పుకున్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు వారికి కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

రైతుల ఆదాయం రెట్టింపు చేయడమే హబ్ ప్రధాన లక్ష్యం

ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ (ఐఎస్ఏ) ఈ ప్రాంత వ్యవసాయ రంగ రూపురేఖలను సమూలంగా మార్చేస్తాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు. మదనపల్లెలో జరిగిన ఈ ప్రతిష్ఠాత్మక సంస్థల శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌తో కలిసి లోకేశ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ.. "విత్తనం నుంచి ప్రపంచ స్థాయి ఉత్పత్తుల వరకు అన్ని దశల్లోనూ ఇక్కడ పరిశోధనలు జరుగుతాయి. ఉత్పాదకత, కోల్డ్ స్టోరేజ్, ప్యాకేజింగ్, యాంత్రీకరణ, జీరో బడ్జెట్ ప్రకృతి వ్యవసాయం వంటి అంశాలపై దృష్టి సారిస్తాం. మన రైతుల ఆదాయం రెట్టింపు చేయడమే ఈ హబ్ ప్రధాన లక్ష్యం. కేవలం ఇతర రాష్ట్రాలకు కాదు, ఇతర దేశాల మార్కెట్లకు అవసరమైన మామిడి, అరటి, టమాటా, దానిమ్మ, డ్రాగన్ ఫ్రూట్ వంటి మేలైన వంగడాలను పండించి, రాయలసీమ రైతు సత్తాను ప్రపంచానికి చాటి చెబుతాం" అని స్పష్టం చేశారు.యువగళం పాదయాత్రలో తాను 124 రోజుల పాటు రాయలసీమలో పర్యటించినప్పుడు రైతుల కష్టాలను కళ్లారా చూశానని లోకేశ్ గుర్తుచేసుకున్నారు. "నాపై సోడా బాటిళ్లు, రాళ్లతో దాడులు చేసినా వెనక్కి తగ్గకుండా 1,587 కిలోమీటర్లు నడిచాను. ప్రతి రోజూ రైతులతో మాట్లాడి, వారి సమస్యలను నేరుగా తెలుసుకున్నాను. ఆ అనుభవంతోనే 2023 జూన్ 7న కడపలో 'మిషన్ రాయలసీమ' ప్రకటించాను. అందులో ప్రధానమైనదే ఈ హార్టికల్చర్ హబ్. ఆనాటి కల ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్, సీఎం చంద్రబాబు సహకారంతో ఈరోజు నిజమవుతోంది" అని వివరించారు.రైతు కుటుంబంలో పుట్టిన చంద్రబాబుకు రైతుల కష్టాలు బాగా తెలుసని లోకేశ్ అన్నారు. "ఈ మధ్య ఒక ఆంగ్ల పత్రిక చంద్రబాబును 'వాటర్ మ్యాన్' అని అభివర్ణించింది. అది చూసి గొడ్డలి పార్టీ నేతలు ఏడుస్తున్నారు. సీమ రైతులకు వరంలాంటి డ్రిప్ ఇరిగేషన్ సబ్సిడీని ఎత్తేసింది ఎవరు? పట్టిసీమతో ప్రయోజనం లేదన్నది ఎవరు? పోలవరం అర్థం కాలేదన్నది ఎవరు? అని నేను వారిని ప్రశ్నిస్తున్నాను. 1997లోనే ఇజ్రాయెల్ టెక్నాలజీతో సీమకు బిందు సేద్యాన్ని పరిచయం చేసి, కరవు నేలను సస్యశ్యామలం చేసిన ఘనత చంద్రబాబుది. తెలుగు గంగ, హంద్రీ-నీవా, గాలేరు-నగరి వంటి ప్రాజెక్టులను దేవాలయాల్లా భావించి పూర్తి చేసే సంకల్పం ఆయనది. అందుకే ఆయన్ను అందరూ వాటర్ మ్యాన్ అంటున్నారు" అని లోకేశ్ పేర్కొన్నారు.

కరువు వేళ ఈవెంట్లు కాదు.. రైతులను ఆదుకోండి

'రైజింగ్ రాయలసీమ' ఈవెంట్లు ఎవరి కోసం? అంటూ వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి కురసాల కన్నబాబు మండిపడ్డారు. శుక్రవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. రైతుకు కావాల్సింది ఈవెంట్లు, పబ్లిసిటీ కాదు.. కష్టకాలంలో ప్రభుత్వ భరోసా. రైతులకు తక్షణమే రుణాల రీ షెడ్యూల్, ఇన్‌పుట్ సబ్సిడీ, పంట నష్టపరిహారం అందించాలి" అని డిమాండ్ చేశారు."కేవలం 388 మండలాలకే కరువు పరిమితం చేయడం అన్యాయం. వాస్తవ పరిస్థితులను పరిశీలించి అర్హమైన అన్ని మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలి. జూన్ నుంచే వర్షాభావ పరిస్థితులు ఉన్నా సెప్టెంబరు చివరి వరకు కరువు ప్రణాళిక ఎందుకు సిద్ధం చేయలేదు?. వేల ఎకరాల్లో చీనీ సహా పండ్ల తోటలు ఎండిపోతున్నాయి. రైతులు లక్షలు ఖర్చుపెట్టి కొత్త బోర్లు వేసుకోవాల్సిన పరిస్థితి వచ్చింది. టమోటా, అరటి, బత్తాయి, ఉల్లి రైతులకు గిట్టుబాటు ధరలు లేవు. ఈ రెండేళ్లలో ఉద్యాన రంగానికి ప్రభుత్వం ఏం చేసిందో చెప్పాలి" అంటూ కన్నబాబు నిలదీశారు.'వ్యవసాయ రంగం సంక్షోభంలో ఉంటే ఇప్పుడు 'హబ్‌లు ఏర్పాటు చేస్తాం' అంటూ కొత్త ప్రకటనలు చేయడం వల్ల రైతుకు తక్షణ ప్రయోజనం ఏమిటి?. గతంలో అనేక ప్రాజెక్టులు రాష్ట్రానికి వస్తున్నాయని ప్రచారం చేశారు. ప్రకటించిన వాటిలో ఎన్ని ప్రాజెక్టులు వాస్తవంగా గ్రౌండ్ అయ్యాయో ప్రభుత్వం చెప్పాలి. చంద్రబాబును 'వాటర్ మ్యాన్' అని పొగిడే వారు ఒక్కసారి రాయలసీమలో ఎండిపోయిన పొలాలు, రైతుల కష్టాలను చూడాలి. విశాఖకు తన ప్రార్థనల వల్లే వర్షం వచ్చిందని చంద్రబాబు చెప్పుకున్నారు. అదే నిజమైతే నాలుగు నెలల ముందే ప్రార్థించి కరువును ఎందుకు నివారించలేకపోయారు?" అంటూ కన్నబాబు ప్రశ్నించారు."ఇప్పుడు 'రోడ్డు డాక్టర్లు' అంటున్నారు.. ముందు 'కరువు డాక్టర్లను' తీసుకొచ్చి రైతులను దుర్భిక్షం నుంచి బయటపడేయండి. ఈవెంట్లతో కరువు పోదు.. పబ్లిసిటీతో రైతు కష్టాలు తీరవు. 'రైజింగ్ రాయలసీమ' అని పేరు పెట్టడం కాదు.. కరువుతో కుంగిపోతున్న రాయలసీమ రైతును కాపాడండి" అని కన్నబాబు హితవు పలికారు.

సుదీర్ఘకాలంగా అనధికార విధుల గైర్హాజరీ వైద్యులపై ప్రభుత్వ కొరడా

ఉన్న వీరికి ప్రభుత్వ సివిల్ సర్వీసు నిబంధనల ప్రకారం సంజాయిషీ నోటీసులు జారీ చేసి, ఇతర నిబంధనలను అనుసరించి చివరి చర్యగా విధుల నుంచి తప్పించాలని శాఖాపరంగా నిర్ణయించినట్లు అధికారులు రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్‌కు వివరించారు. రూల్ నంబర్ 20 ఆఫ్ ఏపీసీఎస్ (సీసీఏ) రూల్స్-1991 అనుసరించి వీరిపై చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. సివిల్ అసిస్టెంట్ సర్జన్ హోదాలో ఉన్న వీరిలో గైనిక్, ఈఎన్‌టీ, జనరల్ మెడిసిన్, ఇతర స్పెషాల్టీ వైద్యులు ఉన్నారని డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ చక్రధర్ బాబు తెలిపారు.ఏఎస్‌హెచ్ పరిధిలోనే మరో 154 మంది వైద్యులు అనధికారికంగా విధులకు గైర్హాజరీలో ఉన్నారు. వీరి విషయంలోనూ నిబంధనలను అనుసరించి సంజాయిషీ నోటీసులను జారీ చేశారు. తదుపరి చర్యలు వివిధ దశల్లో ఉన్నాయి. నోటీసుల అనంతరం విధుల్లో చేరేందుకు ముందుకొస్తే ఇంక్రిమెంట్లలో కోత వంటి క్రమశిక్షణా చర్యలను అనుసరించి అవకాశాలను కల్పిస్తున్నారు. ఇలా డీఎస్‌హెచ్ పరిధిలో అంతకుముందు 78 మంది వైద్యులు విధుల్లో చేరారు.డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (డీఎంఈ) పరిధిలో పనిచేస్తూ విధులకు హాజరుకాని 39 మంది వైద్యులకు ప్రభుత్వం తుది అవకాశం కల్పించింది. ఎలాంటి అనుమతి లేకుండా ఏడాదికి పైగా, రెండేళ్లలోపు కాలంగా విధులకు గైర్హాజరవుతున్న వీరికి ఇప్పటికే షోకాజ్ నోటీసులు జారీ చేసినప్పటికీ స్పందించలేదు. విధుల్లోనూ చేరలేదు. సర్వీస్ నిబంధనలను అనుసరించి వీరికి తుదిగా అవకాశం కల్పిస్తామని, స్పందన లేకుంటే విధుల నుంచి తప్పిస్తామని డీఎంఈ డాక్టర్ విష్ణువర్ధన్ తెలిపారు. గైర్హాజరైన 39 మంది వైద్యుల్లో ఐదుగురు ప్రొఫెసర్లు, నలుగురు అసోసియేట్ ప్రొఫెసర్లు, 30 మంది అసిస్టెంట్ ప్రొఫెసర్లు ఉన్నారు. సంబంధిత అధికారులు మంజూరు చేసిన సెలవులు లేకుండానే వీరు విధులకు దూరంగా ఉన్నారు.

డిసెంబర్ 9న రాష్ట్రవ్యాప్తంగా ఒకేసారి సెంట్రల్ కిచెన్ల ప్రారంభమవ్వాలి

ఏర్పాటు కోసం ఈ సంస్థలు సహకారం అందించనున్నాయి. ఇందులో భాగంగా నాగర్‌కర్నూల్‌లో సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్ కోసం రూ. 5.17 కోట్ల చెక్కును సీఎం చేతుల మీదుగా హరే కృష్ణ ఫౌండేషన్‌కు జున్నా సోలార్ సిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్ సీఎండీ శేఖర్ రెడ్డి, సీఈవో అనిల్ బాబు అందజేశారు.అలాగే, వికారాబాద్‌లో ఆధునిక సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్ నిర్మాణం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా రూ.4 కోట్ల చెక్కును హరే కృష్ణ ఫౌండేషన్‌కు చైన్ ల్యాబ్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ప్రతినిధి సమంత డే, వైస్ ప్రెసిడెంట్ బుగత సంతోష్ కుమార్ అందించారు. నిధులు అందించిన సంస్థల ప్రతినిధులను రేవంత్ రెడ్డి అభినందించారు. ఈ సమావేశంలో సీఎం మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థుల ట్రాక్ రికార్డును నిర్వహించాలని అన్నారు. విద్యార్థుల శారీరక పెరుగుదల, విద్యా పురోగతి వంటి అంశాలను ఎప్పటికప్పుడు రికార్డు చేయాలని సూచించారు. ఆహారంలో ఇచ్చే పదార్థాల క్యాలరీలను లెక్కించడానికి యాప్‌లను ఉపయోగించుకోవాలని తెలిపారు.బ్రేక్‌ఫాస్ట్ వల్ల విద్యార్థులు సమయానికి పాఠశాలకు చేరుకుంటారని సీఎం అన్నారు. ఆహార నాణ్యత విషయంలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ప్రాంతాల వారీగా అక్కడి అలవాట్లకు అనుగుణంగా బ్రేక్‌ఫాస్ట్ తయారు చేయాలన్నారు. సెంట్రల్ కిచెన్లను కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు అనుసంధానం చేస్తామని చెప్పారు. జీవితకాలం కొనసాగే కార్యక్రమం ఇదని.. కాబట్టి అత్యంత జాగ్రత్త వహించాలని వెల్లడించారు. నవంబర్ 30లోగా సెంట్రల్ కిచెన్లు పూర్తి అయ్యేలా చూడాలని.. డిసెంబర్ 9న రాష్ట్రవ్యాప్తంగా ఒకేసారి సెంట్రల్ కిచెన్ల ప్రారంభమవ్వాలని ఆదేశించారు. సెంట్రల్ కిచెన్లను విద్యార్థులు సందర్శించేలా చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డి, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీధర్, హరే కృష్ణ ప్రతినిధి సత్య గౌర చంద్ర దాస్ స్వామీజీ పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల కోసం అమలు చేయనున్న అల్పాహార పథకం ఏర్పాట్లను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వేగవంతం చేశారు. డిసెంబర్ 9వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా ఈ పథకాన్ని ప్రారంభించేందుకు వీలుగా నవంబర్ 30 నాటికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆయన ఆదేశించారు. ఈ పథకంలో భాగంగా సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్ల ఏర్పాటుకు సంబంధించిన ఒప్పందాలు నేడు ముఖ్యమంత్రి సమక్షంలో జరిగాయి.జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో జరిగిన ఈ కార్యక్రమంలో, అత్యాధునిక వంటశాలల ఏర్పాటుకు హరేకృష్ణ ఫౌండేషన్‌కు మద్దతుగా జున్నా సోలార్ సిస్టమ్స్, చైన్ ల్యాబ్స్ ఇండియా సంస్థలు ముందుకొచ్చాయి. నాగర్‌కర్నూల్‌లో కిచెన్ ఏర్పాటుకు జున్నా సోలార్ సిస్టమ్స్ తరఫున సీఎండీ శేఖర్ రెడ్డి, సీఈఓ అనిల్ బాబు రూ. 5.17 కోట్ల చెక్కును, వికారాబాద్‌లో కిచెన్ ఏర్పాటుకు చైన్ ల్యాబ్స్ ఇండియా తరఫున ప్రతినిధి డి. సుమంత్, వైస్ ప్రెసిడెంట్ బుగత సంతోష్ కుమార్ రూ. 4 కోట్ల చెక్కును ముఖ్యమంత్రి చేతుల మీదుగా హరేకృష్ణ ఫౌండేషన్‌కు అందజేశారు.ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులకు అందించే ఆహారంలో కేలరీలను లెక్కించేందుకు ప్రత్యేక యాప్‌లను వినియోగించాలని సూచించారు. స్థానిక ఆహారపు అలవాట్లకు అనుగుణంగా మెనూ ఉండాలని, ఆహార నాణ్యతను నిరంతరం పర్యవేక్షించాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం దీర్ఘకాలం కొనసాగేలా సెంట్రల్ కిచెన్లను కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు అనుసంధానించాలని ఆదేశించారు. విద్యార్థుల్లో పోషకాహారం విలువలను పెంచి, హాజరుశాతాన్ని మెరుగుపరచడమే ఈ పథకం ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డి, హరేకృష్ణ ఫౌండేషన్ ప్రతినిధి సత్య గౌర చంద్రదాస్ స్వామీజీ తదితరులు పాల్గొన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన గురువారం జరిగిన క్యాబినెట్ సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకు?న్నారు. త్వరలోనే అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని సీఎం ఆదేశించారు. ఉద్యోగులు, పెన్షనర్ల రెండు డీఏలకు తెలంగాణ క్యాబినెట్ ఆమోదముద్ర వేసింది.గట్టు ప్రాజెక్టు నిర్మాణానికి క్యాబినెట్ పచ్చజెండా ఊపింది. ఇందిరా సాగర్ ఫ్లడ్ ఫ్లో కెనాల్ నిర్మాణానికి ఆమోదం తెలిపింది. బాచారం హైలెవల్ కెనాల్ నిరమాణానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. చిన్న కాళేశ్వరం ప్రాజెక్ట్‌కు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. 2జీ బార్లలో అడిషనల్ ప్రివిలేజ్ ఫీజు పెంచాలని క్యాబినెట్ నిర్ణయం తీసుకుంది. గతంలో ఉన్న నిబంధనలను సడలించాలని నిర్ణయించింది. వైన్ తయారీ కంపెనీల నుంచి వెయ్యి రూపాయల ఫీజు వసూలు చేసేందుకు సన్నాహాలు చేసుకోవాలని నిర్ణయం తీసకుంది. ఫారెన్ లిక్కర్ బేస్ ప్రైస్ కమిటీ 2023 రిపోర్టు అమలు చేయాలని నిర్ణయం తీసుకుంది.

రాయలసీమను గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌గా తయారు చేస్తాం

సీమ రైతులు బంగారం పండిస్తారని అన్నారు. రూ. లక్ష కోట్ల పెట్టుబడితో రాయలసీమను గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌గా అభివృద్ధి చేసే బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని, కరవు సీమ ఇకపై కనకసీమగా మారుతుందని ధీమా వ్యక్తం చేశారు. 2026 అక్టోబర్ 2వ తేదీ ఈ ప్రాంత చరిత్రలో నిలిచిపోతుందని పేర్కొన్నారు. రాష్ట్రంలో అదనంగా ఆరు లక్షల హెక్టార్లలో ఉద్యాన పంటలను విస్తరిస్తామని, ఈ హబ్ ద్వారా పంటల ఉత్పత్తి, ధరల స్థిరీకరణ సాధ్యమవుతుందని వివరించారు.ఎన్టీ రామారావు ప్రారంభించిన సాగునీటి ప్రాజెక్టులను ముందుకు తీసుకెళుతున్నామని, హంద్రీనీవా లేకపోతే మదనపల్లె ప్రాంతం వలసలతో ఖాళీ అయ్యేదని గుర్తుచేశారు. మూడేళ్లలో రూ.35,000 కోట్లతో 36 ప్రాజెక్టులను పూర్తిచేసి జాతికి అంకితం చేస్తామని హామీ ఇచ్చారు. హంద్రీనీవా ఫేజ్-2, వెలిగొండ ఫేజ్-2, మడకశిర బ్రాంచ్ కెనాల్ విస్తరణ పనులను పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న రిలయన్స్ ఇండస్ట్రీస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అనంత్ అంబానీని 'ఆంధ్రా బిడ్డ' అని అభివర్ణించిన చంద్రబాబు, తిరుమలకు ఉచితంగా ఎలక్ట్రిక్ బస్సులు అందించడంపై ప్రశంసించారు. పోలవరం ప్రాజెక్టు పనులు వేగంగా సాగుతున్నాయని, దాన్ని కూడా పూర్తి చేసి ప్రధాని మోదీ చేతుల మీదుగా ప్రారంభిస్తామని తెలిపారు.అన్నమయ్య జిల్లా: రాయలసీమను రూ.లక్ష కోట్లతో గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌గా తయారు చేస్తామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. అన్నమయ్య జిల్లాలోని మదనపల్లెలో రాయలసీమ హార్టికల్చర్ హబ్‌కు ఈరోజు (శుక్రవారం) శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి లోకేశ్, అనంత్ అంబానీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు ప్రసంగించారు.

అనంత్ అంబానీ తెలుగు బిడ్డ..

'ఇవాళ్టి నుంచి అనంత్ అంబానీ తెలుగు బిడ్డ.. మనందరి ముద్దు బిడ్డ' అని ప్రశంసించారు. అనంత్ అంబానీ ఏ ప్రాజెక్ట్ చేపట్టినా విజయవంతం చేస్తారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మదనపల్లె ప్రజల ఉత్సాహం అదిరిపోయిందని అన్నారు. కరువుసీమలో గొప్ప కార్యక్రమం చేపట్టామని వివరించారు. కరువు సీమ.. సిరుల సీమ అవుతుందని చెప్పుకొచ్చారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ సహకారంతో రాయలసీమను గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌గా మార్చబోతున్నామని ఉద్ఘాటించారు. అన్నదాతకు ఉపయోగపడేలా గ్లోబల్ హార్టికల్చర్ హబ్ ఏర్పాటు చేస్తామని తెలిపారు.

ఏపీ అభివృద్ధికి నిర్మలా సీతారామన్ సహకరిస్తున్నారు..

అక్టోబర్ 2, 2026 రాయలసీమ చరిత్రలో నిలిచిపోతుందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఈ అభివృద్ధికి కారణం మీరిచ్చిన విజయమేనని చెప్పారు. ఏపీ అభివృద్ధికి కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ సహకరిస్తున్నారని తెలిపారు. ఏది కావాలని కోరినా అన్నింటికీ ఆమె డబ్బులు ఇస్తున్నారని ప్రశంసించారు. విశాఖపట్నం ఉక్కుకు డబ్బులిచ్చి నిలబెట్టారని కొనియాడారు. సాగునీరు ఇస్తే రాయలసీమ ప్రజలు బంగారం పండించగలరని వెల్లడించారు. యాపిల్ నుంచి స్ట్రాబెర్రీ వరకు రాయలసీమ రైతులు పండించగలరని తెలిపారు. అప్పట్లో తనను జజూా అని, హైటెక్ సీఎం అని అనేవాళ్లని ప్రస్తావించారు. ఇప్పుడు వాటర్‌మెన్ అంటుంటే సంతోషంగా ఉందని అన్నారు. ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ వ్యవసాయంలో పెనుమార్పులు తీసుకువస్తున్నామని వెల్లడించారు. ××వీలో మేనేజ్‌మెంట్ లీడర్లు,.. ××ు టెక్నాలజీ నిపుణులు తయారవుతారని సీఎం చంద్రబాబు పేర్కొన్నారుజాతిపిత మహాత్మా గాంధీ, భారతరత్న లాల్ బహదూర్ శాస్త్రి జయంతి నేడు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎక్స్ వేదికగా వారు పోస్టు పెట్టారు.జాతిపిత మహాత్మా గాంధీ 157వ జయంతి సందర్భంగా, ఆ మహనీయునికి నా వినయపూర్వక నివాళులు అర్పిస్తున్నానని సీఎం చంద్రబాబు తెలిపారు. 'సత్యం, అహింస, పరిశుభ్రత, గ్రామ స్వయం పరిపాలన వంటి గాంధీ ఆదర్శాలు నేటికీ మనకు మార్గదర్శకంగా నిలుస్తున్నాయి. దేశ స్వాతంత్ర్యం కోసం ఆయన చేసిన త్యాగాలు, ప్రజలను ఏకం చేసి నడిపించిన తీరు శాశ్వతంగా స్మరణీయం. గాంధీజీ కలలు కన్న స్వచ్ఛమైన, స్వయం సమృద్ధిగల, పేదరిక రహిత సమాజాన్ని నిర్మించేందుకు మనమందరం కృషి చేద్దాం. భారతదేశ నిర్మాణంలో భాగంగా, అభివృద్ధి చెందిన భారతదేశం, స్వర్ణాంధ్ర కోసం గాంధీజీ చూపిన మార్గంలో నడుద్దాం' అని సీఎం చంద్రబాబు పిలుపునిచ్చారు.

లాల్ బహదూర్ శాస్త్రి నిరాడంబరతకు ప్రతీక: సీఎం చంద్రబాబు

భారతరత్న లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా సీఎం చంద్రబాబు నివాళి అర్పించారు. 'స్వతంత్ర భారతదేశపు రెండో ప్రధానమంత్రి, భారతరత్న లాల్ బహదూర్ శాస్త్రి 122వ జయంతి సందర్భంగా నివాళులు అర్పిస్తున్నాను. ఆయన నిరాడంబరతకు ప్రతీక, దేశభక్తి, నిజాయితీకి ఒక ప్రకాశవంతమైన ఉదాహరణ' అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా ఆ మహనీయుని సేవలను స్మరిస్తూ నివాళులు అర్పిస్తున్నానని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. 'ప్రపంచంలో మీరు చూడాలనుకుంటున్న మార్పు మీరే అవ్వండి. గాంధీ జయంతి సందర్భంగా, సత్యం, అహింస, నిస్వార్థ సేవ పట్ల అచంచలమైన విశ్వాసంతో ఒక జాతికి స్ఫూర్తినిచ్చి, తరతరాలకు స్ఫూర్తినిస్తూనే ఉన్న మహాత్మా గాంధీజీకి నివాళులు అర్పిస్తున్నాను.

రాయలసీమ ప్రపంచ స్థాయి ఉద్యాన హబ్‌గా మారబోతోంది

ముఖ్యమంత్రి చంద్రబాబు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పవన్ కల్యాణ్ మాట్లాడుతూ... రూ. లక్ష కోట్ల పెట్టుబడితో చేపడుతున్న ఈ ప్రాజెక్టుతో రాయలసీమ రైతుల తలరాతలు మారబోతున్నాయని, ఇది ఒక చరిత్రాత్మక ఘట్టమని అన్నారు. కష్టపడి పనిచేసే సీమ రైతులకు ప్రభుత్వం అండగా నిలిచి, సాంకేతికతను అందిస్తే అద్భుతాలు సృష్టిస్తారని కొనియాడారు. హార్టికల్చర్ హబ్‌తో పాటు, అంతర్జాతీయ ప్రమాణాలతో ఏర్పాటు చేయనున్న ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్‌కు కూడా పునాదిరాయి వేశామన్నారు.ఈ ప్రాజెక్టు ద్వారా సీమలోని కరవు పీడిత ప్రాంతాల్లో ఉద్యాన పంటల సాగును గణనీయంగా పెంచుతామని, సూక్ష్మ సేద్యం ద్వారా నీటి సంరక్షణకు పెద్దపీట వేస్తామని పవన్ తెలిపారు. రైతులు పండించే నాణ్యమైన పంటలకు అంతర్జాతీయ మార్కెట్ కల్పించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ మెగా ప్రాజెక్టులతో రాయలసీమ జిల్లాల్లోని లక్షలాది మంది రైతులకు స్థిరమైన ఆర్థిక భద్రత లభిస్తుందని... ఈ ప్రాజెక్టు దేశ వ్యవసాయ రంగంలోనే ఒక రోల్ మోడల్‌గా నిలుస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.రాయలసీమ గడ్డ త్వరలోనే ప్రపంచ స్థాయి ఉద్యానవన కేంద్రంగా అవతరించబోతోందని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. అన్నమయ్య జిల్లా మదనపల్లె వేదికగా నిర్వహించిన ప్రతిష్ఠాత్మక శంకుస్థాపన కార్యక్రమంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యా, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్‌లతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా 'గ్లోబల్ హార్టికల్చర్ హబ్'తో పాటు అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో నిర్మించనున్న 'ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్'కు నేతలు లాంఛనంగా శంకుస్థాపన చేశారు. అనంతరం జరిగిన భారీ బహిరంగ సభలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రసంగిస్తూ.. రూ.లక్ష కోట్ల భారీ పెట్టుబడితో రాయలసీమలో ఉద్యానవన విప్లవానికి నాంది పలికామని, సీమ రైతుల దశను మార్చే చారిత్రాత్మక ఘట్టం ఇదని కొనియాడారు.రాయలసీమ రైతుల్లో అపారమైన పట్టుదల, కష్టపడే తత్వం ఉన్నాయని.. వారికి ప్రభుత్వ తోడ్పాటు, సాంకేతికత అందితే అద్భుతాలు సృష్టిస్తారని పవన్ కల్యాణ్ ప్రశంసించారు. ఉద్యాన పంటల సాగు విస్తీర్ణాన్ని గణనీయంగా పెంచడంతో పాటు, కరవు ప్రాంతమైన సీమలో నీటి సంరక్షణకు ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూ అత్యాధునిక సూక్ష్మ సేద్యం ప్రాజెక్టులను అమలు చేస్తున్నామని వివరించారు. రైతులు పండించే నాణ్యమైన పంటలకు అంతర్జాతీయ మార్కెట్ కల్పించడమే తమ కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ భారీ ప్రాజెక్టుల ద్వారా రాయలసీమ ఉమ్మడి జిల్లాల్లోని లక్షలాది మంది రైతులకు స్థిరమైన ఆర్థిక భరోసా దక్కుతుందని, దేశ వ్యవసాయ రంగంలోనే మదనపల్లె ప్రాజెక్టు ఒక రోల్ మోడల్‌గా నిలవనుందని పవన్ కల్యాణ్ ధీమా వ్యక్తం చేశారు. మంత్రి ప్రారంభించారు. ఒక్కో రేషన్ కార్డుదారుడికి రెండు కిలోల చొప్పున ఇచ్చేలా ఏర్పాట్లు చేస్తున్నామని వెల్లడించారు.కూటమి ప్రభుత్వంలో ప్రజల సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తున్నామని మంత్రి నాదెండ్ల ఉద్ఘాటించారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న పరిణామాలతో ధరలు పెరుగుతున్నాయని వివరించారు. ప్రజలపై భారం పడకుండా సబ్సిడీపై అందిస్తున్నామని చెప్పుకొచ్చారు. ధరల స్థిరీకరణకు నిధిని ఏర్పాటు చేసి, ఎప్పటికప్పుడు సమీక్ష చేస్తున్నామని తెలిపారు.

స్థానిక ఎన్నికలను సాఫీగా జరిపించే ఉద్దేశం చంద్రబాబుకు లేదు

ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నేతలు వెల్లంపల్లి శ్రీనివాస్, రాయన భాగ్యలక్ష్మి, దేవినేని అవినాష్, ఎంపీ మిథున్‌రెడ్డి, పూనూరి గౌతమ్‌రెడ్డి, చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ ఎక్స్ వేదికగా..'అహింసా మార్గంలో దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన జాతిపిత మహాత్మా గాంధీ. 'జై జవాన్.. జై కిసాన్' నినాదంతో దేశానికి స్ఫూర్తినిచ్చిన మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి. వారిద్దరి పోరాటం, త్యాగం తరతరాలకు ఆదర్శనీయం. ఈ మహనీయుల జయంతి సందర్భంగా నివాళులర్పిస్తున్నాను' అని పోస్టు చేశారు. అహింసా మార్గంలో దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన జాతిపిత మహాత్మా గాంధీ గారు, 'జై జవాన్.. జై కిసాన్' నినాదంతో దేశానికి స్ఫూర్తినిచ్చిన మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి గార్ల పోరాటం, త్యాగం తరతరాలకు ఆదర్శనీయం. ఈ మహనీయుల జయంతి సందర్భంగా నివాళులర్పిస్తున్నాను.స్థానిక సంస్థల ఎన్నికల్లో చంద్రబాబు కుట్రలు, కుతంత్రాలను దీటుగా ఎదుర్కొందామని వైఎస్సార్‌సీపీ శ్రేణులకు పార్టీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పిలుపునిచ్చారు. అన్నివర్గాల ప్రజలు చంద్రబాబు పాలనపై ఆగ్రహంతో ఉండటంతో స్థానిక ఎన్నికలను సజావుగా జరిపించే ఉద్దేశం ఆయనకు లేదని చెప్పారు. ఎలాంటి పరిస్థితులు ఎదురైనా పార్టీ నేతలు, శ్రేణులు ధైర్యంగా నిలబడాలని దిశానిర్దేశం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలకు వైఎస్సార్‌సీపీ శ్రేణులను పూర్తిస్థాయిలో సన్నద్ధం చేసే దిశగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విస్తృత కసరత్తు చేపట్టారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలు, అభ్యర్థుల ఎంపిక, వెన్నుపోటు పార్టీ ప్రభుత్వం దౌర్జన్యాలను ఎదుర్కోవడంపై పార్టీ నేతలకు దిశానిర్దేశం చేశారు. తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో గురువారం పార్టీ రీజినల్ కో--ఆర్డినేటర్లు, జిల్లా అధ్యక్షులు, ముఖ్య నేతలతో ఆయన ముఖాముఖి సమావేశమయ్యారు. జిల్లాలవారీగా క్షేత్రస్థాయిలో పరిస్థితులపై సుదీర్ఘంగా, సమగ్రంగా సమీక్షించారు. క్షేత్రస్థాయిలో పార్టీ బలం, ఎన్నికల సన్నాహాలు, అభ్యర్థుల ఎంపిక తదితర అంశాలపై నేతలతో విస్తృతంగా చర్చించారు.జిల్లాల అధ్యక్షులు, రీజినల్ కో--ఆర్డినేటర్లతో వైఎస్ జగన్ జిల్లాల వారీగా సమీక్షించారు. మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో తగిన అభ్యర్థుల ఎంపికలో అనుసరించాల్సిన వ్యూహంపై దిశానిర్దేశం చేశారు. క్షేత్రస్థాయిలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా ఉన్నారని, స్థానిక ఎన్నికలను ఎదుర్కొనేందుకు పార్టీ అన్నివిధాలుగా సన్నద్ధంగా ఉందని పార్టీ నేతలు వైఎస్ జగన్‌కు వివరించారు. వెన్నుపోటు పార్టీ కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలు, పాలన, స్థానిక సమస్యలు తదితర అంశాలపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి ఉందని పలువురు నేతలు వివరించారు. ప్రజల మద్దతు వైఎస్సార్‌సీపీకే ఉందని, ఎన్నికలు స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా జరిగితే పార్టీదే విజయమని చెప్పారు. స్థానిక ఎన్నికల అంశం తెరపైకి వచ్చినప్పటి నుంచి వైఎస్సార్‌సీపీ నేతలు, కార్యకర్తలకు అధికార పార్టీ నుంచి బెదిరింపులు వస్తున్నాయని పలువురు నాయకులు వైఎస్ జగన్ దృష్టికి తీసుకువచ్చారు. పోలీసు వ్యవస్థ దుర్వినియోగం కొనసాగుతోందని, ఎన్నికల్లో పోటీకి అవసరమైన సర్టిఫికెట్ల జారీలో కూడా ఉద్దేశపూర్వకంగా జాప్యం చేస్తున్నారని చెప్పారు. కొన్ని ప్రాంతాల్లో ప్రభుత్వంపై నానాటికీ పెరుగుతున్న అసంతృప్తిని ప్రజాక్షేత్రంలో ఎదుర్కోలేక విపక్షంపై దౌర్జన్యాలకు దిగుతున్నారని వివరించారు.నేతల ద్వారా క్షేత్రస్థాయిలో పరిస్థితులను తెలుసుకున్న వైఎస్ జగన్ మాట్లాడుతూ.. స్థానిక ఎన్నికలను సాఫీగా జరిపించే ఉద్దేశం చంద్రబాబుకు లేదని చెప్పారు. చంద్రబాబు మోసాలు, దౌర్జన్యాలు, స్కామ్‌లు, అరాచకాలపై ప్రజలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని తెలిపారు.

కొడంగల్‌లో బీఆర్ఎస్ సభ.. రేవంత్‌కు చెమటలు పట్టిస్తాం

నిర్వహించిన చిట్‌చాట్‌లో మాట్లాడుతూ.. త్వరలోనే కొడంగల్‌లో బీఆర్ఎస్ సభను నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ముఖ్యమంత్రి హోదాలో రేవంత్ రెడ్డి రాష్ట్రంలో ఎక్కడైనా పర్యటించవచ్చని.. సిరిసిల్లలో బలప్రదర్శన చేయాల్సిన అవసరం లేదన్నారు. సిరిసిల్ల ఏమైనా పక్క రాష్ట్రంలో ఉందా అని ప్రశ్నించారు. రేవంత్.. సిద్దిపేటలో కూడా సభ పెడతానంటున్నారని అన్నారు. సిద్దిపేట సభ తర్వాత కొడంగల్‌లో బీఆర్ఎస్ సభ ఉంటుందని ప్రకటించారు. సిరిసిల్ల సభతో రేవంత్‌కు వచ్చిన మైలేజ్ కంటే నష్టమే ఎక్కువన్నారు.తాము కొడంగల్‌లో పెట్టే సభతో ముఖ్యమంత్రికి చెమటలు పడతాయని తలసాని అన్నారు. ఖైరతాబాద్ బైపోల్స్‌లో వంద శాతం బీఆర్ఎస్ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. పార్టీలు మారటంతో దానం నాగేందర్‌పై ఖైరతాబాద్ ఓటర్లు ఆగ్రహంతో ఉన్నారని తెలిపారు. గతంలో ఓటు హక్కు వినియోగించుకోని వారు కూడా బైపోల్స్‌లో కసితో ఓటు వేస్తారన్నారు. జూబ్లీహిల్స్, కంటోన్మెంట్ ఉపఎన్నిక పరిస్థితి వేరని చెప్పుకొచ్చారు. డబ్బులు ఇచ్చినా ఈసారి ఓటర్లు కాంగ్రెస్‌కు ఓటు వేయరన్నారు. 'అసెంబ్లీ నుంచి సస్పెండ్ చేసేంత సీన్ మేము ఏం చేశాం? బయట జరిగిన గొడవకు స్పీకర్‌కు ఏం సంబంధం' అని తలసాని శ్రీనివాస్ యాదవ్ ప్రశ్నించారు.హైదరాబాద్: ఖైరతాబాద్ అసెంబ్లీ నియోజవర్గం ఉప ఎన్నికల్లో కచ్చితంగా తామే గెలుస్తామని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత తలసాని శ్రీనివాస్ యాదవ్ ధీమా వ్యక్తం చేశారు.వందకు వందశాతం తామే గెలుస్తామన్నారు. ఉప ఎన్నికల్లో ప్రభుత్వ పార్టీకి కొంత అడ్వాన్స్ ఉంటుదనే మాట వాస్తవమే కావొచ్చు కానీ తాము ఇక్కడ గెలిచి చూపెడాతామన్నారు తలసాని.అక్కడ ఎమ్మెల్యేపై అనర్హత వేటు పడిన సందర్భంలో ఓటర్లు కూడా ప్రతిపక్ష పార్టీ పట్టం కడతారన్నారు. ఖైరతాబాద్ నియోజవర్గం అనేది ప్రత్యేకమైన నియోజకవర్గమన్నారు తలసాని. మీడియాతో చిట్‌చాట్‌లో భాగంగా తలసాని మాట్లాడుతూ.. సీఎం రేవంత్ సిరిసిల్ల పర్యటన ద్వారా ప్రభుత్వంపై చాలా వ్యతిరేకత వచ్చిందన్నారు.'సీఎం రేవంత్ సిరిసిల్ల పోయాడు.. సిద్దిపేట పోత అంటున్నాడు.. తర్వాత మేము కొడంగల్‌లో సభ పెడతాం. రానున్న రోజుల్లో కరెంట్ కోతలు తీవ్రంగా రానున్నాయి.దేశ రాజకీయాల్లో సెంటిమెంట్ చాలా పని చేస్తోంది. మొన్న మాక్ అసెంబ్లీ పెడితే ఏం జరిగింది చూశాం. మాజీ ముఖ్యమంత్రి ఇంటి మీదకు భూ సర్వే కు పంపిస్తారా?, కేసీఆర్ వ్యవసాయ క్షేత్రానికి ఎంపీలు వెళతారా?' అని ప్రశ్నించారు.బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా స్పందించారు. స్వరాష్ట్ర ఆకాంక్షను బలంగా చాటిచెప్పిన పోరాట రూపం సాగరహారమని అన్నారు.

కనకవీడులో ప్రశాంతంగా ముగిసిన పాఠశాల యాజమాన్య కమిటీ ఎస్ ఎం సి,ఎన్నికలు

నందవరం,శివసూర్య,అక్టోబర్ 3:నందవరం మండల పరిధిలో ?కనకవీడు గ్రామం లో గతంలో పలు కారణాల వల్ల వాయిదా పడిన కనకవీడు గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (గ్రాూ), మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల (వీరా ఖూ రాఎష్ట్రశీశీ) యాజమాన్య కమిటీ ఎస్ ఎం సి,ఎన్నికలు శనివారం

మండల విద్యాధికారి ఎం గోవిందు ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, ఎం ఎం డి షరీఫ్ కె,రఘుమూర్తి స్వామి వారి సమక్షంలో, విద్యార్థుల తల్లిదండ్రుల సమక్షంలో ప్రశాంత వాతావరణంలో పూర్తయ్యాయి.పాఠశాల ఆవరణలో నిర్వహించిన ఈ ఎన్నికల ప్రక్రియలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం సంబంధిత అధికారులు ఎన్నికల నిబంధనలకు లోబడి పారదర్శకంగా ఎన్నికలను పూర్తి చేశారు.నూతన కమిటీ ఎన్నిక జిల్లా పరిషత్ స్కూల్ చైర్మన్ శివరాజ్, వైస్ చైర్మన్ హరిబాబు, ఎంపీపీ యూపీ స్కూల్ చైర్మన్ ఎం ఆనంద్ బాబు, వైస్ చైర్మన్ బి ఎం రాధ,హాజరైన ఓటర్లు/తల్లిదండ్రుల సమక్షంలో కమిటీ సభ్యులతో పాటు ఛైర్మన్, వైస్ ఛైర్మన్‌లను ఏకగ్రీవంగా మెజారిటీ ప్రాతిపదికన ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు ఛైర్మన్‌లతో అధికారులు ప్రమాణ స్వీకారం చేయించారు.?ఈ సందర్భంగా ఎన్నికైన ప్రతినిధులు మాట్లాడుతూ --- పాఠశాల మౌలిక వసతుల కల్పన, విద్యా ప్రమాణాల పెంపు మధ్యాహ్న భోజన పథకం అమలులో పారదర్శకత పాటిస్తూ పాఠశాల సర్వాంగీణ అభివృద్ధికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, నూతన ఎవీజ సభ్యులు విద్యార్థుల తల్లిదండ్రులు టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మిగనూరు మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలి.

మాట్లాడుతున్న ఏపీ రైతు సంఘం నాయకులు అబ్దుల్లా

ఎమ్మిగనూరు,శివసూర్య,అక్టోబర్ 3:ఎమ్మిగనూరు నియోజకవర్గంలోని ఎమ్మిగనూరు, నందవరం, గోనెగండ్ల మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలని రైతు సంఘం నాయకులు అబ్దుల్లా డిమాండ్ చేశారు . శనివారం స్థానిక సుందరయ్య భవన్లో విలేకరుల సమావేశం నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిపిఎం పార్టీ, రైతు సంఘం (ఏఐకేఎస్) ఎమ్మిగనూరు మండలంలో 25 గ్రామాలను పర్యటించారని, అందులో 17 గ్రామాలు కరువుకు గురైనయని వారు తెలియజేశారు. వర్షాలు సరైన సమయంలో కురవక ఎల్ నినో ప్రభావంతో పత్తి, వేరుశనగ, ఉల్లి, మిరప, చిరుధాన్యాల పంటలు పూర్తిగా ఎండిపోయాయని తెలియజేశారు. కర్నూలు జిల్లాలో 27 మండలాలకు గాను 15 మండలాలను మాత్రమే కరువు మండలాలుగా ప్రకటించడాన్ని తీవ్రంగా ఖండించారు. కేవలం ఆఫీసులకే పరిమితమై కరువు నివేదికలను రాష్ట్ర ప్రభుత్వానికి జిల్లా కలెక్టర్లకు పంపించడం వల్ల 15 మండలాలు మాత్రమే కరువు మండలంగా ప్రకటించారని, ఇది సరైన పద్ధతి కాదని విమర్శించారు. ఇప్పటికే రైతు ఒకటికి నాలుగు సార్లు వర్షం వచ్చిన ప్రతి సందర్భంగా విత్తనాలు నాటి సేద్యం చేసి ఎరువు మందులు, పురుగుమందులు, వాడి ఎకరాకు 40,000 వ్యవసాయ ఖర్చులు పెట్టుబడిగా పెట్టారని తెలియజేశారు. రైతు వ్యవసాయ ఖర్చులకు గాను ప్రైవేటు వ్యక్తుల ద్వారా నూటికి మూడు రూపాయలు వడ్డీ తెచ్చి వ్యవసాయ పెట్టుబడులు పెట్టిన విషయాన్ని ప్రభుత్వం అర్థం చేసుకోవాలని కోరారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతు పండించిన పంటకు కనీస గిట్టుబాటు ధర కూడా ప్రకటించకపోవడం రైతు ఆత్మహత్యలకు దారితీస్తుందని హెచ్చరించారు. ఇప్పటికైనా ఎమ్మిగనూరు నియోజకవర్గంలోని ఎమ్మిగనూరు, నందవరం, గోనెగండ్ల మండలాలను కరువు మండలంగా ప్రకటించకపోతే రైతులను సమీకరించి పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ సమావేశంలో సిపిఎం పార్టీ కార్యదర్శి గోవిందు, సిపిఎం నాయకులు రమేష్, సుభాన్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

ఓటర్ నమోదు పై విద్యార్థులకు అవగాహన

కర్నూలు,శివసూర్య,అక్టోబర్ 3: కర్నూలు ముజఫర్ నగర్లోని ఉన్నత పాఠశాలలో ఎలక్షన్ ఓటర్ నమోదు పై పాఠశాల హెడ్ మాస్టర్ ప్రసాద్ ఆధ్వర్యంలో ఓటర్ నమోదు పిల్లలకు అవగాహన కల్పించడం జరిగింది పిల్లలు వారి వీధుల పట్ల పిఓ ఏ పిఓ రిటర్నింగ్ ఆఫీసర్ ఎలక్షన్ కౌంటింగ్ ఏ విధంగా ఉండాలి అని చెప్పి పిల్లలకు అవగాహన కల్పించడం జరిగింది ఎలక్షన్ ఆఫీసర్ పెద్దయ్య మాట్లాడుతూ పిల్లలకు ఇప్పటి నుంచే ఓట్లపై అవగాహన కల్గియుండాలని పిల్లలకు సూచించారు ఎలక్షన్స్ ఆఫీసర్స్ బి శేఖర్ మాట్లాడుతూ ఓట్లు ఏ విధంగా నమోదు చేసుకోవాలి ఓటర్లు ఆర్ఓ పిఓపిఓ వారి ద్వారా ఓట్లు ఏ విధంగా వేయాలి ఓట్లు లెక్కించేటప్పుడు విధి నిర్వహణలో ఎలా ఉండాలని పిల్లలకు అవగాహన కల్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్ ప్రసాద్ మరియు టీచర్లు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు

భవన నిర్మాణ కార్మికులకు ప్రమాద బీమా 10 లక్షల రూపాయలు అమలు చేయాలి - సిఐటియు

సిఐటియు ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేస్తున్న భవన నిర్మాణ కార్మికులు

ఎమ్మిగనూరు,శివసూర్య,అక్టోబర్ 3: భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలు అమలు చేయాలని,కార్మికులకు ప్రమాద బీమా 10 లక్షల రూపాయలు అమలు చేయాలని ఏపీ బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ సిఐటియు పట్టణ నాయకులు బి.గోపాల్ ఏ సురేష్ సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బి రాముడు డిమాండ్ చేశారు. శనివారం స్థానిక అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ శ్రీకాంత్ కు డిమాండ్ల పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ ప్రైవేటు బిల్డింగ్ నిర్మాణం సందర్భంగా నూటికి రూపాయి ప్రకారం సెస్సు పన్ను ప్రభుత్వానికి వేలకోట్ల రూపాయలు చెల్లిస్తున్నారు. గత ప్రభుత్వంలో 4500 కోట్ల రూపాయలు బిల్డింగ్ వెల్ఫేర్ ఫండ్ నిధులు ప్రభుత్వం దగ్గర ఉన్నాయి. ఈ యొక్క నిధులను వెల్ఫేర్ ద్వారా బిల్డింగ్ కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వాలు ఖర్చు చేయాల్సి ఉన్నది కానీ గత ప్రభుత్వం బిల్డింగ్ కార్మికులను మోసం చేసిందని మాజీ సీఎం గారి బొమ్మ వేసుకొని వెల్ఫేర్ పండును తన ఖాతాలోకి వేసుకున్నారని విమర్శించారు. కార్మికులు కష్టపడి భవనాలు నిర్మిస్తే కార్మికులకు ఒక్క రూపాయి కూడా గత ప్రభుత్వ ఇవ్వలేదని తెలిపారు. ఇటీవల రెండు సంవత్సరాల కాలంలో భవన నిర్మాణ కార్మికులు పోరాట ఫలితంగా కూటమి ప్రభుత్వం 2026 మార్చి ఒకటో తేదీ నుండి భవన నిర్మాణ కార్మికులకు కొన్ని సంక్షేమ పథకాలు కేటాయిస్తూ వెల్ఫేర్ బోర్డు కు ఉత్తర్వులు వచ్చాయని కానీ గతంలో మాదిరిగా భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలు ప్రమాద బీమా 10 లక్షలు ఇవ్వాలని, కూతురు పెళ్లిళ్లకు లక్ష రూపాయలు ఇవ్వాలని, అంత్యక్రియల ఖర్చులకు 50 వేల రూపాయలు ఇవ్వాలని సాధారణ మరణము జరిగితే రెండు లక్షల రూపాయలు ఇవ్వాలని ఏపీ బిల్డింగ్ అధర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ సిఐటియు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుందని తెలిపారు. అదేవిధంగా రెండు కాన్పులకు 50 వేలు ప్రకారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిల్డింగ్ వర్కర్స్ సంఘం నాయకులు శిక్షావలి, చిన్న రంగన్న, హనుమంతు, ఉస్మాన్ వలి, బి మధు పాల్గొన్నారు

సేవా సంకల్ప్ అభియాన్ కార్యక్రమం లో భాగంగా అంగన్వాడీల ఉత్సవం

ఎమ్మిగనూరు,శివసూర్య, అక్టోబర్ 3: లిఎమ్మిగనూరు పట్టణం ఎంఎస్ నగర్ అంగన్వాడి సెంటర్ 1నందు అంగన్వాడీల ఉత్సవాన్ని నిర్వహించిన జిల్లా అధికార ప్రతినిధి గురురాజు దేశాయ్ శాలువాతో,చేనేత దండలతో సన్మానం చేసి స్వాగతం పలికిన ఎంఎస్ నగర్ స్థానికులు మరియు బిజెపి నాయకులు నరేంద్ర మోడీ గారి జన్మదిన సందర్భంగా నెలరోజుల పాటు జరిగే సేవా సంకల్ప అభియాన్ కార్యక్రమంలో భాగంగా అంగన్వాడీల ఉత్సవం కార్యక్రమాన్ని ఎమ్మిగనూరు పట్టణం ఎంఎస్ నగర్ నందు నిర్వహించిన జిల్లా అధికార ప్రతినిధి,ఎమ్మిగనూరు నియోజకవర్గ బిజెపి నాయకులు గురురాజు దేశాయ్ గారు. చిన్నపిల్లలు, సిబ్బంది స్వాగతం పలికారు.అంగన్వాడి సెంటర్ లో ఉన్న గర్భిణీ స్త్రీలతో మాట్లాడుతూ వారు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వారికి వివరించారు.అదేవిధంగా అంగన్వాడి సెంటర్ నుండి వారికి అందుతున్న పౌష్టిక ఆహారాన్ని గురించి అడిగి మరీ తెలుసుకున్నారు. అక్కడున్న సిబ్బందితో మాట్లాడుతూ చిన్న పిల్లలకు, గర్భిణీ స్త్రీలకు కూటమి ప్రభుత్వం అందిస్తున్న సరైన పౌష్టిక ఆహారాన్ని అందించాలని వారితో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ సీనియర్ నాయకులు జిల్లా మాజీ ఉపాధ్యక్షులు బి ఎల్ నారాయణ గారు, ఎల్ ఎల్ సి కాల్వ చైర్మన్ రామన్న గౌడ్ గారు, 3 వార్డ్ గనప వీరేష్ గారు,పట్టణ ఉపాధ్యక్షులు సురేంద్ర, వెల్డింగ్ వెంకటేష్ గారు , ఎమ్మిగనూరు మండల ప్రధాన కార్యదర్శి విజయమోహన్ గారు, బనవాసి కర్ణ, 24 వార్డు రంగస్వామి, పట్టణ ప్రధాన కార్యదర్శి ఎంఎస్ నగర్ చేనేత శివ, బండా రవి, కనకే నాగరాజు, తిమ్మాపురం పెద్దయ్య గారు,తిమ్మప్ప, పంపయ్య , మురవని వీరేష్,కార్యకర్తలు వీరితోపాటు చిన్న పిల్లలు ,గర్భిణీ స్త్రీలు, అంగన్వాడి సెంటర్ సిబ్బంది,వార్డు ప్రజలు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సంబంధించి ముందస్తు ప్రణాళికతో ఏర్పాట్లు చేయాలి

జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి

కర్నూలు,శివసూర్య,అక్టోబర్ 3: స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి ముందస్తు ప్రణాళికతో ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డా. ఏ.సిరి మున్సిపల్ కమిషనర్ లను, ఇతర సంబంధిత అధికారులను ఆదేశించారు.శనివారం స్థానిక సంస్థల ఎన్నికల ఏర్పాట్లపై కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు..ఈ సందర్భంగా కలెక్టర్ ముందుగా ఎన్నికల యాక్షన్ ప్లాన్, రవాణా, ఎన్నికల సామగ్రి తరలింపు, కమ్యూనికేషన్, వెబ్‌కాస్టింగ్ తదితర ఏర్పాట్ల పై కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు.. పోలింగ్ స్టేషన్లలో సాధారణ, సెన్సిటివ్, క్రిటికల్, వల్నరబుల్ తదితర కేటగిరీలుగా గుర్తించే ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు. ఎన్నికల సమయంలో శాంతిభద్రతలకు సంబంధించిన అంశాలను కూడా ముందుగానే గుర్తించి అవసరమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ అదనపు ఎస్పీ కి సూచించారు...ఎన్నికల విధుల్లో భాగంగా నోడల్ అధికారులు, జిల్లా స్థాయి అధికారుల నియామకానికి సంబంధించిన ప్రతిపాదనలను ఆలస్యం చేయకుండా పూర్తి చేసి ఫైల్ సమర్పించాలని కలెక్టర్ డిఆర్ఓ ను ఆదేశించారు. పోలింగ్ స్టేషన్లలో కనీస మౌలిక సదుపాయాలు తప్పనిసరిగా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు..పోలింగ్ స్టేషన్లలో కనీస మౌలిక సదుపాయాల కల్పనలో ఎలాంటి అలసత్వానికి తావు ఉండకూడదని, ప్రతి పోలింగ్ స్టేషన్‌ను క్షేత్రస్థాయిలో పరిశీలించి అవసరమైన సౌకర్యాలను ఏర్పాటు చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.ఎన్నికల నిర్వహణలో భాగంగా స్ట్రాంగ్ రూమ్‌లు, డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్, కౌంటింగ్ కేంద్రాలను ముందుగానే గుర్తించి, భద్రతా ప్రమాణాలను పరిశీలించి తుది నిర్ణయం తీసుకోవాలన్నారు. స్ట్రాంగ్ రూమ్‌లు పూర్తిస్థాయిలో భద్రతతో ఉండేలా చూడడంతో పాటు, డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్, కౌంటింగ్ కేంద్రాల్లో ప్రవేశం మరియు నిష్క్రమణ మార్గాలు వేర్వేరుగా, తగిన వెంటిలేషన్, లైటింగ్, అవసరమైన టేబుల్స్ తదితర సౌకర్యాలు ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికల విధుల్లో ప్రిసైడింగ్ అధికారులు (ూం), అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు (ూూం), ఇతర పోలింగ్ సిబ్బంది నియామకానికి అవసరమైన సిబ్బందిని ముందుగానే గుర్తించి, ఎన్నికల విధులపై పూర్తి అవగాహన ఉన్న సిబ్బందిని వినియోగించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా ఎన్నికల విధుల్లో సిబ్బంది బాధ్యతలు, ప్రక్రియలు, నిబంధనలపై స్పష్టమైన అవగాహన కల్పించాలన్నారు. ఎన్నికల ప్రక్రియలో వీడియోగ్రాఫర్లు, వీజజ టీమ్స్, రూట్ ఆఫీసర్లు, వెబ్ కెమెరాలు, మైక్రో అబ్జర్వర్లు తదితర ఏర్పాట్లను వేగవంతం చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సమావేశంలో అదనపు ఎస్పీ హుస్సేన్ పీరా, డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, కర్నూలు మున్సిపల్ కమిషనర్ ఓబులేసు, జిల్లా పరిషత్ సీఈఓ సుధాకర్ రెడ్డి, డిపిఓ భాస్కర్, ఎమ్మిగనూరు మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి, ఆదోని మున్సిపల్ కమిషనర్ నయీం అహ్మద్, గూడూరు మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు, అదనపు మున్సిపల్ కమిషనర్ కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

కొసమాల గ్రామంలో రూ.32 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

మెళియాపుట్టి, శివ సూర్య,అక్టోబర్ 03: మెళియాపుట్టి మండలం కొసమాల గ్రామంలో రూ.32 లక్షల వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి కార్యక్రమాలకు శనివారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు , పాతపట్నం శాసనసభ్యులు మామిడి గోవిందరావు పాల్గొని శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ..– గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడుతున్న వ్యక్తి బొచ్చు ప్రసాదరావు ని అభినందించారు. కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ.... – “కొసమాల గ్రామానికి నేను ఎప్పుడూ రుణపడి ఉంటానని అన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కూడా ఈ గ్రామ ప్రజలు నన్ను ఎంతో ఆదరించారు” అని ఈ సందర్భంగా తెలియజేశారు.

శాసనసభ్యులు మాట్లాడుతూ... “గడిచిన రెండున్నర సంవత్సరాలలో కొసమాల గ్రామానికి సుమారు రూ.3 కోట్ల నిధులు కేటాయించాం” అని తెలిపారు.శనివారం శంకుస్థాపన చేసిన పనుల వివరాలు:1. రూ.9 లక్షలతో – రాజ స్మశాన వాటికకు సిసి రోడ్డు నిర్మాణం2. రూ.12.50 లక్షలతో – మహేంద్రతనయ నదిలో స్నాన ఘట్టం మెట్ల నిర్మాణం3. రూ.10 లక్షలతో – హిందూ శ్మశాన వాటికల భవన నిర్మాణంఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ , సీతంపేట ఐటిడిఏ పిఓ పవార్ స్వప్నిల్ జగన్నాథ్ , ఆర్డీవో ఎం. కృష్ణమూర్తి , మండల అధికారులు, కూటమి నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

బీసీలకు నిజమైన అండ తెలుగుదేశం పార్టీ

- బీసీ రిజర్వేషన్లపై కూటమి ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంది
- వైసీపీ, సాక్షి చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని బీసీ సమాజం నమ్మదు

- ఎమ్మిగనూరు ఎమ్మెల్యే డాక్టర్ బి.వి జయ నాగేశ్వర్ రెడ్డి

ఎమ్మిగనూరు,శివసూర్య, అక్టోబర్ 3: సాక్షి పత్రికలోశనివారం న బీసీ రిజర్వేషన్ల అంశంపై ప్రచురించిన కథనాన్ని చూస్తే, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మరియు ఆ పార్టీ అనుకూల మీడియా బీసీలపై చూపిస్తున్న కపట ప్రేమ మరోసారి స్పష్టమవుతోందని ఎమ్మిగనూరు ఎమ్మెల్యే డాక్టర్ బి. విజయ నాగేశ్వర రెడ్డి విమర్శించారు.బీసీలకు రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా ప్రాధాన్యత కల్పించిన పార్టీ ఏదైనా ఉందంటే అది తెలుగుదేశం పార్టీయేనని ఆయన అన్నారు. తెలుగుదేశం పార్టీ స్థాపించిన నాటి నుంచి విశ్వవిఖ్యాత నటసార్వభౌమ నందమూరి తారక రామారావు గారి నాయకత్వంలో బీసీలకు రాజకీయ ప్రాధాన్యత లభించిందని, అదే విధానాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ కొనసాగిస్తున్నారని తెలిపారు.బీసీలకు స్థానిక సంస్థల్లో 34 శాతం రిజర్వేషన్లు కల్పించాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం జిఓ ఎంఎస్ .నెంబర్. 105ను జారీ చేసిందని, శాసనసభలో కూడా బీసీ రిజర్వేషన్లపై స్పష్టమైన నిర్ణయం తీసుకున్నామని ఎమ్మెల్యే తెలిపారు. అయితే తాజాగా ఆంధ్రప్రదేశ్ హైకోర్టు జి ఓ 105తో పాటు పట్టణ స్థానిక సంస్థలకు సంబంధించిన జి ఓ 1065ను రద్దు చేసింది. ఈ తీర్పుపై సుప్రీంకోర్టును ఆశ్రయించి బీసీలకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు స్పష్టం చేశారని ఆయన పేర్కొన్నారు.బీసీలపై నిజమైన చిత్తశుద్ధి ఉంటే వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు ఎందుకు చేయలేదు.వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో కేంద్రంలో కీలక పరిణామాలు జరిగినప్పుడు, రాజ్యసభలో ఆ పార్టీ సభ్యుల మద్దతు కేంద్ర ప్రభుత్వానికి అవసరమైన సందర్భాలు ఉన్నాయని ఎమ్మెల్యే అన్నారు. అప్పుడు బీసీలకు 34 శాతం రిజర్వేషన్ల కోసం కేంద్రంపై ఒత్తిడి ఎందుకు తీసుకురాలేదని ప్రశ్నించారు.అదేవిధంగా న్యాయపరమైన అంశాలు ఎదురైనప్పుడు కూడా బీసీల రిజర్వేషన్ల కోసం ఎందుకు పోరాడలేదని ప్రశ్నించారు. ఈరోజు కూటమి ప్రభుత్వం బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు చర్యలు తీసుకుంటుంటే, దానిని వక్రీకరించి ప్రజల్లో అపోహలు సృష్టించేందుకు వైసీపీ ప్రయత్నిస్తోందని విమర్శించారు.బీసీలకు తెలుగుదేశం పార్టీ చేసిన మేలు చరిత్రలో నిలిచిపోతుంది.తెలుగుదేశం పార్టీ బీసీలకు కేవలం ఎన్నికల సమయంలో హామీలు ఇచ్చే పార్టీ కాదని, బీసీల రాజకీయ ఎదుగుదలకు పునాది వేసిన పార్టీ అని ఎమ్మెల్యే అన్నారు.చంద్రబాబు నాయుడు గారి ప్రభుత్వ హయాంలో అమలు చేసిన ఆదరణ పథకం ద్వారా బీసీ వృత్తిదారులకు పనిముట్లు అందించామని, అయితే గత వైసీపీ ప్రభుత్వం ఆ పథకాన్ని కొనసాగించలేదని విమర్శించారు.బీసీ సబ్‌ప్లాన్ నిధుల వినియోగంపై కూడా వైసీపీ ప్రభుత్వ హయాంలో బీసీలకు అన్యాయం జరిగిందని ఎమ్మెల్యే ఆరోపించారు. బీసీల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం పలు కార్యక్రమాలు చేపడుతోందని తెలిపారు.వడ్డెరలకు మైనింగ్ రంగంలో అవకాశాలు, ఈడిగ సామాజిక వర్గానికి వైన్ షాపుల కేటాయింపులో అవకాశాలు, నేతన్నలకు ప్రోత్సాహకాలు వంటి పలు చర్యల ద్వారా బీసీ వర్గాల ఆర్థిక సాధికారతకు ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్పారు.బీసీల రిజర్వేషన్ల కోసం పోరాటం కొనసాగుతుందిలిబీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించాలనే నిర్ణయంపై కూటమి ప్రభుత్వం వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.హైకోర్టు తీర్పు వచ్చినంత మాత్రాన బీసీల హక్కుల కోసం పోరాటం ఆగదని, న్యాయపరంగా ఉన్న అన్ని మార్గాలను వినియోగించుకుంటామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇప్పటికే స్పష్టం చేశారని తెలిపారు.బీసీలకు రాజకీయ ప్రాతినిధ్యం పెంచాలనే సంకల్పంతో తెలుగుదేశం పార్టీ ముందుకు సాగుతోందని, బీసీలకు న్యాయం జరిగే వరకు కూటమి ప్రభుత్వం పోరాడుతుందని ఎమ్మెల్యే అన్నారు.బీసీలు అంటే తెలుగుదేశం తెలుగుదేశం అంటే బీసీలు. ఎన్ని తప్పుడు ప్రచారాలు చేసినా బీసీ సమాజాన్ని తప్పుదోవ పట్టించడం సాధ్యం కాదు. బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించాలనే సంకల్పంతో తెలుగుదేశం పార్టీ, కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉన్నాయి” అని ఎమ్మెల్యే డాక్టర్ బి.వి జయనాగేశ్వర్ రెడ్డి స్పష్టం చేశారు.

బీజేపీకి గుడ్ బై.. వైసీపీలోకి వ రాజీ వార్డు మెంబర్ బేస్తా నారాయణ - కండువా కప్పి ఆహ్వానించిన కన్వీనర్ ప్రహ్లాద ఆచారి

కౌతాళం ప్రతినిధి శరణ బసవ,అక్టోబర్3,(శివ సూర్య న్యూస్)కౌతాళం మండలంలో వైసీపీకి రోజురోజుకూ ఆదరణ పెరుగుతోంది. తాజాగా మండల పరిధిలోని మాజీ 13వ వార్డు మెంబర్ బేస్తా నారాయణ బీజేపీని వీడి తిరిగి సొంతగూటికి చేరారు.కౌతాళం మండల వైఎస్ఆర్సీపీ కన్వీనర్ దేసాయి ప్రహ్లాద ఆచారి గారి సమక్షంలో జరిగిన కార్యక్రమంలో ఆయనకు కండువా వేసి పార్టీలోకి ఘనంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా బేస్తా నారాయణ మాట్లాడుతూ... "బీజేపీలో ఉన్నప్పుడు ప్రజలకు చేసేది ఏమీ లేదు. వైఎస్ఆర్సీపీకి ప్రజల్లో ఉన్న ఆదరణ, మాజీ ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి గారి నాయకత్వం నచ్చి తిరిగి పార్టీలో చేరుతున్నాను. పార్టీ బలోపేతానికి కృషి చేస్తాను అని అన్నారు.జై బాలనాగిరెడ్డి నినాదాలతో కార్యక్రమం ఉత్సాహంగా సాగింది.

అంగన్‌వాడీలో 4లో చిన్నారులకు పౌష్టికాహారం - సరైన సమయంలో భోజనం అందిస్తున్న ఆయాలు

కౌతాళం ప్రతినిధి శరణబసవ,అక్టోబర్3,(శివ సూర్య న్యూస్)కౌతాళం మండలంలోని అంగన్‌వాడీ 4 కేంద్రంలో చిన్నారులకు ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారం, మధ్యాహ్న భోజన పథకం సక్రమంగా అమలవుతోంది. కేంద్రంలోని చిన్నారులు ఆయాల పర్యవేక్షణలో వరుసలో కూర్చుని ఎంతో ఇష్టంగా భోజనం చేస్తున్న దృశ్యం ఇది.ప్రతిరోజూ మెనూ ప్రకారం గుడ్డు, పప్పు, అన్నంతో పాటు పౌష్టికాహారం అందిస్తుండటంతో పిల్లల్లో ఆరోగ్యం మెరుగుపడుతోందని తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. అంగన్‌వాడీ కేంద్రం పరిశుభ్రంగా ఉంచుతూ, పిల్లలకు సమయపాలన పాటిస్తూ భోజనం పెడుతున్న సిబ్బందిని పలువురు అభినందిస్తున్నారు.

యం వి ఫౌండేషన్ అధ్వర్యంలో ప్రధానోపాధ్యాయుల సమావేశం..!

ప్రతి బిడ్డకు విద్య -బడి బయట పిల్లలు లేని సమాజమే లక్ష్యం : నేషనల్ కన్వీనర్ వెంకట్ రెడ్డి

సీజనల్ హాస్టళ్ల ఏర్పాటుకు పలు గ్రామాల గుర్తింపు: స్టేట్ కోఆర్డినేటర్ భాస్కర్

హోలగుంద, శివసూర్య న్యూస్ అక్టోబర్ 3:లి బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, బాల్యవివాహాల నిరోధం మరియు ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందించడం వంటి ప్రధాన లక్ష్యాల సాధన కోసం ఈ సమావేశంలో హొళగుంద మండలంలో విద్యాభివృద్ధికి కృషి చేయడంతో పాటు, బడి బయట ఉన్న పిల్లలను తిరిగి పాఠశాలల్లో చేర్పించడం, విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచడం, ప్రతి బాలబాలికకు నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యంగా ఎం.వి. ఫౌండేషన్ (వీ.ఎ. ఖీశీబఅఝఅశీఅ) ఆధ్వర్యంలో మండల స్థాయి ప్రధానోపాధ్యాయుల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ఎం.వి. ఫౌండేషన్ స్టేట్ కోఆర్డినేటర్ భాస్కర్ మాట్లాడుతూ, వలసల కారణంగా విద్యకు దూరమవుతున్న పిల్లలను గుర్తించి, వారి చదువుకు ఆటంకం కలగకుండా సీజనల్ హాస్టళ్లను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. చదువు మధ్యలో ఆపేసిన విద్యార్థులను తిరిగి పాఠశాలల్లో చేర్పించేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక చొరవ చూపాలని సూచించారు.మండలంలోని లిగజ్జెహల్లి, వందవగలి, నేరణికి, హెబ్బటం, సులువాయిలి గ్రామాలను సీజనల్ హాస్టళ్ల ఏర్పాటుకు అనువైన ప్రాంతాలుగా గుర్తించి, ఆయా గ్రామాల్లో విద్యకు దూరమవుతున్న పిల్లలకు అవసరమైన విద్యా సదుపాయాలు కల్పించే అంశంపై సమావేశంలో చర్చించారు.ఈ సందర్భంగా ఎం.వి. ఫౌండేషన్ నేషనల్ కన్వీనర్ వెంకటరెడ్డి మాట్లాడుతూ, విద్యార్థుల నిరంతర హాజరు, బాలల హక్కుల పరిరక్షణ, తల్లిదండ్రుల్లో విద్యపై అవగాహన పెంపొందించడం వంటి అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాలని

పేర్కొన్నారు. బడి బయట ఉన్న పిల్లలను గుర్తించి తిరిగి పాఠశాలల్లో చేర్పించేందుకు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఫౌండేషన్ కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ప్రతి విద్యార్థి తన చదువును నిరంతరాయంగా కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని, వలసలు మరియు ఇతర కారణాలతో ఏ ఒక్క బాలబాలిక కూడా విద్యకు దూరం కాకుండా చూడాలని సమావేశంలో అభిప్రాయపడ్డారు. ఈ లక్ష్య సాధనలో సీజనల్ హాస్టళ్ల ఏర్పాటు కీలకమని, అందుకు అనువైన ప్రాంతాలను గుర్తించి తదుపరి చర్యలు చేపట్టడంపై చర్చించారు.ఈ కార్యక్రమంలో ఎం.వి. ఫౌండేషన్ నేషనల్ కన్వీనర్ వెంకటరెడ్డి, స్టేట్ కోఆర్డినేటర్ భాస్కర్, మండలంలోని వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఫౌండేషన్ కార్యకర్తలు పాల్గొన్నారు.

కౌతాళంను కరవు మండలంగా ప్రకటించాలి - రోడ్డెక్కిన రైతులు: వైసీపీ భారీ ర్యాలీకి సీపీఐ, సీపీఎం మద్దతు

కౌతాళం ప్రతినిధి శరణబసవ, అక్టోబర్3, (శివ సూర్య న్యూస్)కరవు కోరల్లో చిక్కుకున్న కౌతాళం మండలాన్ని తక్షణమే కరవు మండలంగా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం మండల కేంద్రంలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ (వైసీపీ) ఆధ్వర్యంలో వందలాది మంది రైతులతో కలిసి భారీ ర్యాలీ, నిరసన ప్రదర్శన నిర్వహించారు. రైతుల పోరాటానికి వామపక్ష పార్టీలైన సీపీఐ, సీపీఎం పార్టీలు సంపూర్ణ మద్దతు ప్రకటించడంతో ర్యాలీ మరింత ఉధృతంగా సాగింది.

భార్యల పుస్తెలు తాకట్టు పెట్టి బీమా కట్టాం...

ఈ సందర్భంగా రైతు నాయకులు, వైసీపీ నాయకులు ఏకాంబరెడ్డి మాట్లాడుతూ తమ ఆవేదనను వెళ్లగక్కారు. "జిల్లా కలెక్టర్ గారు బీమా కడితే నష్టపరిహారం వస్తుందని భరోసా ఇచ్చారు. ఆ నమ్మకంతో మా దగ్గర డబ్బులు లేకపోయినా, మా భార్యల మెడలోని పుస్తెలు (మంగళసూత్రాలు) కుదువ పెట్టి, అప్పులు తెచ్చి మరీ ఎకరాకు వేల రూపాయలు చెల్లించి పంట బీమా కట్టాము. ఇప్పుడు పరిస్థితి చూడండి. వర్షాలు లేక విత్తిన పత్తి, వేరుశనగ, కంది పంటలు పూర్తిగా ఎండిపోయాయి.

పెట్టుబడి కూడా రాలేదు. మేము కష్టపడి కట్టిన బీమా డబ్బులు మాకు సకాలంలో వస్తాయని గ్యారెంటీ ఎవరు ఇస్తారు?" అని ప్రశ్నించారు.కౌతాళం మండలంలో ఈ ఏడాది వర్షపాతం 60% కంటే తక్కువగా నమోదయిందని, బోర్లలో నీరు అడుగంటిందని రైతులు వాపోయారు. పశువులకు కూడా మేత, నీరు లేక ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు.

డిమాండ్లు ఇవే:

1. తక్షణమే కౌతాళం మండలాన్ని కరవు మండలంగా ప్రకటించాలి. 2. ప్రతి గ్రామంలో వ్యవసాయ అధికారులు పంట నష్టాన్ని క్షేత్రస్థాయిలో అంచనా వేయాలి. 3. రైతులు కట్టిన పంట బీమాను వెంటనే చెల్లించి, ఇన్‌పుట్ సబ్సిడీ అందించాలి. 4. ఉపాధి హామీ పనులు పెంచి, తాగునీటి సమస్య పరిష్కరించాలి.ర్యాలీ అనంతరం రైతులు, వివిధ పార్టీల నాయకులు కలిసి స్థానిక తహశీల్దార్ కార్యాలయానికి వెళ్లి తహశీల్దార్ కు, మండల వ్యవసాయ అధికారికి వినతిపత్రం అందజేశారు. తక్షణమే స్పందించకపోతే రాబోయే రోజుల్లో జిల్లా కలెక్టరేట్ ముట్టడి, రాస్తారోకో వంటి ఆందోళనలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్, సీపీఐ నాయకులు, సీపీఎం నాయకులు, రైతు సంఘం ప్రతినిధులు, వందలాది మంది రైతులు, మహిళా రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

2.77 కోట్ల అభివృద్ధి పనులు ప్రారంభించిన కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, ఎమ్మెల్యే ఎంజీఆర్

మెళియాపుట్టి, శివ సూర్య అక్టోబర్ 03: మెళియాపుట్టి మండలంలో ప్రధానమంత్రి జన్మాన్, పల్లె పండుగ 3.0 లో భాగంగా చేపట్టిన అభివృద్ధి పనులను కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు శనివారం ప్రారంభించారు. టి.జి. రోడ్ నుండి సంతలక్ష్మీపురం మీదుగా గంగన్నపేట వరకు 2.65 కోట్లతో నిర్మించిన తారు రోడ్డు. ఈ రోడ్డుతో స్థానిక గిరిజన గ్రామాల ప్రజలకు రాకపోకలు సులభతరం కానున్నాయని అన్నారు. అనంతరం కోదుకొలిగాం గ్రామంలో 12 లక్షలతో పీఎం జగన్ నిధులతో నిర్మించిన అంగన్వాడీ భవనం ప్రారంభం. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..గిరిజన ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు కేంద్ర, రాష్ట్ర కూటమి ప్రభుత్వాలు ప్రాధాన్యత ఇస్తున్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఆర్డీఓ ఎం. కృష్ణమూర్తి, డిప్యూటీ తాసిల్దార్ కె రాము, డిప్యూటీ ఎంపీడీవో అప్పయ్య, వివిధ శాఖ అధికారులు, కోసమాల పిఏసిఎస్ అధ్యక్షులు సలాన మోహనరావు, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు నంబాల వెంకటరావు, బమ్మిడి భాస్కరరావు, లావణ్య, బమ్మిడి చంద్రశేఖర్, బమ్మిడి జగన్నాథం, కుమార్, ఢిల్లీ, తారక్, కృష్ణ, తిరుపతిరావు, రమేష్, విష్ణు పండా, వాసు, ఢిల్లీ రావు, చౌదరి లక్ష్మీనారాయణ, కూటమి నాయకులు పాల్గొన్నారు.

20 లక్షల ఎంపీ నిధులతో సామాజిక భవనానికి శంకుస్థాపన

---కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, ఎమ్మెల్యే ఎంజీఆర్ చేతుల మీదుగా శంకుస్థాపన

మెళియాపుట్టి, శివ సూర్య,అక్టోబర్ 03: మెళియాపుట్టి మండలం చాపర గ్రామంలో 20 లక్షల ఎంపీ నిధులు తో నిర్మించనున్న సామాజిక భవన నిర్మాణానికి శంకుస్థాపన శనివారం జరిగింది. కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు సంయుక్తంగా శంకుస్థాపన చేశారు. ఈ భవనం నిర్మాణంతో గ్రామ ప్రజలకు సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించుకునేందుకు మరింత ఉపయోగకరంగా ఉంటుందని, గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు

కూటమి ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తోందని ఈ సందర్భంగా నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ , ఆర్డీఓ ఎం. కృష్ణమూర్తి, డిప్యూటీ తాసిల్దార్ కే రాము, డిప్యూటీ ఎంపీడీవో అప్పయ్య , వివిధ మండల స్థాయి అధికారులు, కోసమాల పి ఎస్ సి ఎస్ అధ్యక్షులు సలాన మోహనరావు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నంబాల వెంకటరావు, రాష్ట్ర గౌడ్ కార్పొరేషన్ డైరెక్టర్ భాస్కర్ గౌడ్, గిరిజన సంఘ నాయకుడు బైరిసింగి దినకర్, బిజెపి నాయకులు డాక్టర్ సలాన శరత్ కుమార్, చాపర తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.ద

2.50 కోట్లతో రెవెన్యూ పెట్రోల్ బంక్ కు, 18 లక్షలతో గ్రంథాలయం భవన శంకుస్థాపన

---కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, ఎమ్మెల్యే ఎంజీఆర్ చేతుల మీదుగా శంకుస్థాపన

మెళియాపుట్టి, శివ సూర్య,అక్టోబర్ 03: మెళియాపుట్టి మండల కేంద్రంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ

రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ (×ూజూ) సహకారంతో నిర్మించనున్న రెవెన్యూ ఫిల్లింగ్ స్టేషన్ ,18 లక్షల ఎంపీ నిధులతో గ్రంథాలయం నిర్మాణం శంకుస్థాపన ఘనంగా నిర్వహించారు. 2.50 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న ఈ ఫిల్లింగ్ స్టేషన్, 18 లక్షల రూపాయలకు గ్రంథాలయ నిర్మాణానికి కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు శనివారం శంకుస్థాపన ఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.... ఈ ఫిల్లింగ్ స్టేషన్ వల్ల ప్రాంతీయ అభివృద్ధితో పాటు స్థానిక ప్రజలకు, రైతులకు, వాహనదారులకు మెరుగైన సేవలు అందుతాయని, ప్రభుత్వ ఆదాయం కూడా పెరుగుతుందని తెలిపారు.ఈ గ్రంథాలయ భవనం విద్యార్థులు, యువత, పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే అభ్యర్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, గ్రామీణ ప్రాంతాల్లో విద్యా, విజ్ఞాన వనరులను అందుబాటులోకి తీసుకురావడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ , ఆర్డీఓ ఎం. కృష్ణమూర్తి , డిప్యూటీ తాసిల్దార్ కే రాము, రెవెన్యూ సిబ్బంది, కోసమాల పి ఎస్ ఎస్ చైర్మన్ సలాన మోహన్ రావు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నంబాల వెంకట్రావు, శ్రీకాకుళం పార్లమెంటరీ నియోజకవర్గ ఆర్గనైజింగ్ సెక్రటరీ అనపాన రాజశేఖర్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాడుగుల రామారావు, యువత అధ్యక్షుడు బసవ పరమేశ్వర్ రెడ్డి, సర్పంచ్ ప్రతినిధి రేఖన వాసు, మండల అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గిరిజన గ్రామాలలో 2.94 కోట్ల అభివృద్ధి పనులు ప్రారంభించిన

మెళియాపుట్టి, శివ సూర్య,అక్టోబర్ 03: మెళియాపుట్టి మండలంలో పీఎం జన్మ నిధులతో చేపట్టిన రూ.2.94 కోట్ల అభివృద్ధి పనులను కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ఎమ్మెల్యే మామిడి గోవిందరావు ప్రారంభించారు. మారుమూల గిరిజన గ్రామాలలో 92 లక్షలతో ఏ.ఏ. రోడ్డు - కొత్తపేట తారు రోడ్డు, 1.90 కోట్లతో నేలబొంతు - అనంతగిరి - రింపి తారు రోడ్డు,12 లక్షలతో కొత్తపేటలో నూతన అంగన్వాడీ భవనం శంకుస్థాపన చేశారు. మారుమూల గిరిజన గ్రామాలకు రవాణా సౌకర్యాలు మెరుగుపడి విద్య, వైద్యం, వ్యవసాయ అవసరాలకు రాకపోకలు సులభతరం అవుతాయని, చిన్నారులకు అంగన్వాడీ

ద్వారా మెరుగైన వసతులు అందుతాయని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, సీతంపేట ఐటీడీఏ పీవో పవార్ స్వప్నల్ జగన్నాథ్ , ఆర్డీఓ ఎం. కృష్ణమూర్తి , మండల అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతోనే ఆరోగ్యకరమైన జీవనం :

సర్పంచ్ దండేవేన సంధ్యా బాణేష్

మంథని, 03 అక్టోబర్ గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు, కిశోర బాలికల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ అవసరమని సర్పంచ్ దండేవేన సంధ్యా బాణేష్ అన్నారు. శనివారం గ్రామంలో నిర్వహించిన జాతీయ పోషణ అభియాన్ కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. పోషకాహార లోపం, రక్తహీనతను నివారించేందుకు ప్రతి ఒక్కరూ సమతుల్య ఆహారంపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. చిన్నారుల ఎదుగుదలకు అవసరమైన పోషకాలు అందేలా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఆకుకూరలు, పప్పులు, కూరగాయలు, పండ్లు, గుడ్లు, పాలు వంటి ఆహార పదార్థాలను నిత్య ఆహారంలో చేర్చుకోవాలని సూచించారు. తల్లులు ఆరోగ్యంగా ఉంటే కుటుంబం, పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని పేర్కొన్నారు. పోషకాహారం, పరిశుభ్రత, ఆరోగ్యకరమైన జీవనశైలిపై గ్రామస్థులకు అవగాహన కల్పించడంలో అంగన్‌వాడీ సిబ్బంది కీలక పాత్ర పోషించాలని అన్నారు. కార్యక్రమంలో సీడీపీఓ పుష్పలత, సూపర్‌వైజర్ సరిత, అంగన్‌వాడీ టీచర్లు బరిబద్దుల స్వరూప, మట్ట శారద, వంగళూరి కళావతి, అక్కపాక వరుణ, రమాదేవి, ఉప సర్పంచ్ ఎల్క లక్ష్మి, వార్డు సభ్యురాలు దేవుళ్ల లక్ష్మి, గ్రామస్థులు పాల్గొన్నారు.

ధర్మపురిలో గోదావరి పుష్కరాల ఘాట్ల నిర్మాణ పనులను పరిశీలించిన అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్...

జగిత్యాల జిల్లా /ధర్మపురి, అక్టోబర్ 03 : ధర్మపురి పట్టణంలో గోదావరి పుష్కరాల సందర్భంగా చేపడుతున్న ఘాట్ల నిర్మాణ పనులను అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్ శనివారం సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. ఘాట్ల నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించిన ఆయన, పుష్కరాల సమయంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన మౌలిక వసతులు, పారిశుధ్యం, తాగునీరు, విద్యుత్ తదితర ఏర్పాట్లపై అధికారులతో చర్చించారు. పనులను నాణ్యతా ప్రమాణాలతో, నిర్ణీత గడువులో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.అనంతరం ధర్మపురిలోని ఉగ్ర నరసింహస్వామి ఆలయాన్ని పరిశీలించారు. ఆలయ పరిసరాల్లో భక్తులకు కల్పించాల్సిన సౌకర్యాలు, పారిశుధ్య ఏర్పాట్లు, పుష్కరాల సందర్భంగా చేపట్టాల్సిన ఇతర ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించారు.తదుపరి ధర్మపురి ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన ఆసుపత్రిలోని డయాలసిస్ కేంద్రాన్ని పరిశీలించారు. డయాలసిస్ సేవలు, రోగులకు అందుతున్న వైద్య సదుపాయాల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి సిబ్బందితో మాట్లాడి చికిత్స పొందుతున్న రోగుల వివరాలు, రోగుల జాబితా, ఓపీ రిజిస్టర్‌ను పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందేలా, రికార్డులను ఎప్పటికప్పుడు సక్రమంగా నిర్వహించాలని సిబ్బందికి సూచించారు.ఈ పరిశీలనలో మున్సిపల్ చైర్మన్ నాగలక్ష్మి, ధర్మపురి తహశీల్దార్ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, ఎంపీడీఓ రవీందర్, సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్ఐఆర్ నోటీసులు ప్రతి నోటీసుదారునికి అందేలా చర్యలు తీసుకోవాలి...జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

జగిత్యాల జిల్లా, అక్టోబర్ 03, మెట్ పెల్లి ఆర్డీవో కార్యాలయంలో ఎస్ఐఆర్ (సర్) ప్రక్రియకు సంబంధించి జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ శుక్రవారం సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా జారీ చేసిన నోటీసులు ప్రతి నోటీసుదారునికి తప్పనిసరిగా అందేలా బీఎల్‌వోలు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు.నోటీసుల పంపిణీలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా, ప్రతి నోటీసుదారునికి సకాలంలో నోటీసులు అందేలా క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని సూచించారు. నోటీసులు అందించిన వివరాలను పక్కాగా నమోదు చేయడంతో పాటు, పంపిణీ ప్రక్రియను బాధ్యతాయుతంగా పూర్తి చేయాలని బీఎల్‌వోలకు స్పష్టం చేశారు.ఎస్ఐఆర్ ప్రక్రియకు సంబంధించి క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సమస్యలను వెంటనే సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు. ప్రక్రియ మొత్తం పారదర్శకంగా, పకడ్బందీగా జరిగేలా సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. నోటీసుల జారీ, పంపిణీ, స్వీకరణకు సంబంధించిన వివరాలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ప్రక్రియను సక్రమంగా పూర్తి చేయాలని సూచించారు.ఈ సమీక్ష సమావేశంలో మెట్ పెల్లి ఆర్డీవో నరసింహారావు, కోరుట్ల ఆర్డీవో జివాకర్ రెడ్డి, మెట్ పెల్లి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, సంబంధిత మండల తహసీల్దార్లు, బీఎల్‌వోలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఎస్సీ బాలుర, బాలికల వసతి గృహాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

జగిత్యాల జిల్లా, అక్టోబర్ 03,ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని ఎస్సీ బాలుర వసతి గృహాన్ని, మెట్పల్లి పట్టణంలోని ఎస్సీ బాలికల వసతి గృహాన్ని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ శనివారం ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా వసతి గృహాల్లో విద్యార్థులకు అందుతున్న వసతి, భోజనం, తాగునీరు, పారిశుధ్యం,

విద్యుత్ తదితర మౌలిక సదుపాయాలను పరిశీలించి, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు.వసతి గృహాల పరిసరాలను పరిశీలించి పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. విద్యార్థుల ఆరోగ్యం, భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ వసతి గృహాల్లో నాణ్యమైన భోజనం, పరిశుభ్రమైన తాగునీరు, సక్రమమైన పారిశుధ్య నిర్వహణ ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలపై వారితో నేరుగా మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు.అదేవిధంగా వసతి గృహాల్లో అదనంగా నిర్మిస్తున్న వంటశాల, గదుల నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. నిర్మాణ పనులు ఏ దశలో ఉన్నాయో, ఇప్పటివరకు ఎంత మేరకు పనులు పూర్తయ్యాయో, మిగిలిన పనులను ఎప్పటిలోగా పూర్తి చేయవచ్చో సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా చేపట్టి, నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.వసతి గృహాల్లో విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలు సమకూర్చడంతో పాటు, నిర్మాణంలో ఉన్న అదనపు సదుపాయాలను త్వరితగతిన అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు.ఈ పరిశీలనలో మెట్ పెల్లి ఆర్డీవో నరసింహారావు, ఈఈ, పీఆర్ అధికారి లక్ష్మణరావు, జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారి జై రాజ్, మండల తహసీల్దార్‌తో పాటు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

కబడ్డీ పోటీలకు పకడ్బంది ఏర్పాట్లు చేయాలి

రాష్ట్రస్థాయి పోటీల నిర్వహణపై ఎమ్మెల్యే జారె ఆదినారాయణ సమీక్ష

అశ్వరావుపేట ఆర్సి / అక్టోబర్ 3):అశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలో ఈ నెల 10, 11, 12 తేదీల్లో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలను విజయవంతం చేసేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అధికారులను సూచించారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి క్రీడాకారులు,నిర్వాహకులు, క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చే అవకాశం ఉన్నందున ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు.రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల ఏర్పాట్లపై శనివారం

అశ్వారావుపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మండల అధికారులు, క్రీడా కమిటీ ప్రతినిధులు, నిర్వాహకులు, ప్రజాప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పోటీల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లపై సుదీర్ఘంగాచర్చించారు.క్రీడా ప్రాంగణం, క్రీడాకారులకు వసతి, తాగునీరు, విద్యుత్, పారిశుద్ధ్యం, భద్రత, వైద్య సదుపాయాలు, పార్కింగ్ తదితర అంశాలపై ఎమ్మెల్యే అధికారులను అడిగి తెలుసుకున్నారు. క్రీడాకారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రేక్షకుల కోసం కూడా తగిన సౌకర్యాలు కల్పించాలని, ట్రాఫిక్ నియంత్రణకు అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు.

క్రీడలకు ప్రభుత్వం ప్రాధాన్యత...

యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడంతో పాటు శారీరక, మానసిక ఆరోగ్యానికి క్రీడలు ఎంతో దోహదపడతాయని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని ప్రతిభావంతులైన క్రీడాకారులను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. అశ్వారావుపేటలో రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించడం ద్వారా ప్రాంతానికి రాష్ట్రస్థాయిలో గుర్తింపు లభిస్తుందని పేర్కొన్నారు.మూడు రోజుల పాటు జరిగే పోటీల్లో వివిధ ప్రాంతాల నుంచి ప్రతిభావంతులైన క్రీడాకారులు పాల్గొననున్న నేపథ్యంలోనిర్వాహకులు, అధికారులుసమన్వయంతో పనిచేసి పోటీలను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే సూచించారు. అత్యవసర పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని వైద్య సిబ్బంది, ప్రథమ చికిత్స సదుపాయాలను అందుబాటులో ఉంచాలని తెలిపారు.సమీక్ష సమావేశంలో అశ్వారావుపేట మండల అధ్యక్షుడు చిన్నంశెట్టి సత్యనారాయణ, మున్సిపల్ వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ బాబు, జిల్లా జనరల్ సెక్రెటరీ కోలా లక్ష్మీనారాయణ, తుమ్మా రాంబాబు, మున్సిపల్ కౌన్సిలర్లు కట్ట సింధుజ, దండబత్తుల ఆదిలక్ష్మి, కారం కనకదుర్గ, ఆట్టం రమ్య, మిండా హరిబాబు, నార్లపాటి మహేష్, నార్లపాటి దివాకర్, తిరుమలశెట్టి వెంకన్నబాబు, మోర్ల రాజేశ్వరి, కొట్టే నాగసునీత, ఎస్.కె. రెహానా, ఎస్.కె. నూర్జహాన్, మైనార్టీ మండల అధ్యక్షుడు కరీం, మండల అధికారులు, క్రీడా కమిటీ సభ్యులు, నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

క్లీన్ అండ్ గ్రీన్ అవార్డు నుంచి గుంతల బస్టాండ్‌గా..

అధ్వానంగా మారిన కేశవపట్నం బస్టాండ్.. ప్రయాణికులకు తప్పని తిప్పలు

కరీంనగర్ జిల్లా, అక్టోబర్ 3 ఒకప్పుడు పచ్చదనం, పూల మొక్కలు, పరిశుభ్రతతో కళకళలాడుతూ క్లీన్ అండ్ గ్రీన్ బస్టాండ్‌గా అవార్డులు అందుకున్న కేశవపట్నం బస్టాండ్ నేడు అధ్వానంగా మారింది. బస్టాండ్ ఆవరణలో అడుగడుగునా గుంతలు ఏర్పడి, వర్షం పడితే నీటితో నిండిపోతున్నాయి. కొన్ని చోట్ల ఇనుప చువ్వలు బయటకు తేలి కనిపిస్తుండటంతో ప్రయాణికులు భయాందోళనకు గురవుతున్నారు.హుజురాబాద్ డిపోకు చెందిన ఈ బస్టాండ్ ఎన్‌హెచ్–563 కరీంనగర్––వరంగల్ ప్రధాన రహదారిని ఆనుకుని ఉండటంతో నిత్యం రద్దీగా ఉంటుంది. వీణవంక, సైదాపూర్, తిమ్మాపూర్ మండలాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రయాణికులు ఇక్కడికి వచ్చి బస్సులు ఎక్కి తమ అవసరాల నిమిత్తం వరంగల్, కరీంనగర్ వెళుతుంటారు.కరీంనగర్‌కు సుమారు 25 కిలోమీటర్ల దూరంలో ఉండటంతో ఈ బస్టాండ్ ప్రయాణికులకు కీలకంగా మారింది.కంట్రోలర్ లేక ప్రయాణికులకు ఇబ్బందులుగతంలో బస్టాండ్‌లో కంట్రోలర్ అందుబాటులో ఉండేవారని, ప్రస్తుతం ఆ సౌకర్యం లేక ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని స్థానికులు చెబుతున్నారు. బస్సుల రాకపోకలు, సమయాలపై సరైన సమాచారం అందక ప్రయాణికులు అయోమయానికి గురవుతున్నారు.దీనికితోడు ప్రతి సోమవారం జరిగే వారసంతక ఈ బస్టాండ్ కు ఆనుకొని ఉండడంతో వారసంతకు వచ్చే వినియోగదారులు తమ ద్విచక్ర వాహనాలను బస్టాండ్ ఆవరణలో ఇష్టారాజ్యంగా నిలుపుతుండటంతో ప్రయాణికులకు మరిన్ని ఇబ్బందులు ఎదురవుతున్నాయని వారు పేర్కొంటున్నారు.గుంతలతో బస్సు డ్రైవర్లకు అవస్థలుబస్టాండ్ ఆవరణలో సీసీ రోడ్డు సక్రమంగా లేకపోవడంతో బస్సులు లోపలికి తీసుకురావడానికి డ్రైవర్లు ఇబ్బందులు పడుతున్నారు. వచ్చినా ఎక్కడ గుంతలో టైరు పడుతుందోనన్న భయంతో బస్సులను నడపాల్సి వస్తోందని చెబుతున్నారు. వర్షం కురిసిన సమయంలో గుంతల్లో నీరు నిలిచిపోవడంతో ద్విచక్ర వాహనదారులకు గుంతలు కనిపించక ప్రమాదాలు చోటుచేసుకున్న సందర్భాలు ఉన్నాయని స్థానికులు తెలిపారు.పచ్చదనం మాయమై.. ఎండిన చెట్లు దర్శనమిస్తుందిఒకప్పుడు పూల మొక్కలు, పచ్చదనంతో ఆహ్లాదకరంగా కనిపించిన బస్టాండ్ ప్రస్తుతం ముళ్లపొదలు, ఎండిపోయిన చెట్లతో దర్శనమిస్తోంది. ఎండిన చెట్లు ప్రమాదకరంగా మారుతున్నా పట్టించుకునే వారు లేరని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గుర్తుతెలియని వాహనాలను సైతం బస్టాండ్ ఆవరణలో ఇష్టారాజ్యంగా నిలుపుతున్నారని వారు పేర్కొన్నారు.రాబడిపైనే దృష్టి.. సౌకర్యాలు గాలికేనా?బస్టాండ్ నిర్మించి సుమారు 20 సంవత్సరాలు గడుస్తున్నా మౌలిక వసతుల అభివృద్ధిపై ఆర్టీసీ అధికారులు దృష్టి సారించడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఆర్టీసీ ఎండీ విశ్వనాథ్ చెన్నప్ప సజ్జనార్ హయాంలో క్లీన్ అండ్ గ్రీన్ బస్టాండ్‌గా అవార్డు అందుకున్న కేశవపట్నం బస్టాండ్ నేడు గుంతలు, ముళ్లపొదలతో అధ్వానంగా మారడంపై ప్రయాణికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా ఆర్టీసీ అధికారులు స్పందించి బస్టాండ్‌లో సీసీ రోడ్డు నిర్మాణం, గుంతల పూడ్చివేత, పారిశుధ్య పనులు, పచ్చదనం పునరుద్ధరణతో పాటు వాహనాల క్రమబద్ధీకరణకు చర్యలు చేపట్టి ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని స్థానికులు కోరుతున్నారు.

సింగరేణిలో స్వచ్ఛత ప్రతిజ్ఞతో పాటు ప్రత్యేక పరిశుభ్రత కార్యక్రమాలు

సత్తుపల్లి ఆర్సి/ అక్టోబర్ 3 సత్తుపల్లి ఏరియాలోని అన్ని ఓపెన్‌కాస్ట్ గనులు, వివిధ విభాగాల్లో నెల రోజుల పాటు స్వచ్ఛత ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు సింగరేణి అధికారులు తెలిపారు. సత్తుపల్లి ఏరియా జనరల్ మేనేజర్ ఎస్. వెంకటాచారి ఆదేశాల మేరకు అక్టోబర్ 3 నుంచి అక్టోబర్ 31 వరకు ప్రత్యేక స్వచ్ఛత కార్యక్రమాలు నిర్వహించనున్నారు.ఇందులో భాగంగా శనివారం సత్తుపల్లి ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంతో పాటు జేవీఆర్ ఓపెన్‌కాస్ట్, కిష్టారం ఓపెన్‌కాస్ట్ ప్రాజెక్టు, జేవీఆర్ సీహెచ్‌పీ ప్రాంతాల్లో స్వచ్ఛత ప్రతిజ్ఞ, ప్రత్యేక పరిశుభ్రత కార్యక్రమాలను నిర్వహించారు. కార్యాలయాలు, గని ప్రాంగణాలు, పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచడంపై ఉద్యోగులు, కార్మికులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఏరియా జనరల్ మేనేజర్ ఎస్. వెంకటాచారి, జనరల్

మేనేజర్‌కు ప్రత్యేక అధికారి బొల్లం శ్రీనివాస్, జేవీఆర్ ఓపెన్‌కాస్ట్ ప్రాజెక్టు అధికారి ప్రహ్లాద్, కిష్టారం ఓపెన్‌కాస్ట్ ప్రాజెక్టు అధికారి ఏ.ఎల్.ఎస్.వి. సునీల్ వర్మ, ఏరియా ఇంజనీర్ సోమశేఖర్, కిష్టారం ఓపెన్‌కాస్ట్ ప్రాజెక్టు ఇంజనీర్ వెంకటేశ్వరరావు, జేవీఆర్ ఓపెన్‌కాస్ట్ ప్రాజెక్టు ఇంజనీర్ డి. శ్రీనివాసరావు, జేవీఆర్ ఓపెన్‌కాస్ట్ గని మేనేజర్ బెజ్జంకి రాజేశ్వరరావు, కిష్టారం ఓపెన్‌కాస్ట్ గని మేనేజర్ బి. రామకృష్ణ, విద్యుత్ మరియు యాంత్రిక విభాగం సీనియర్ అధికారి పి. సాయినాథ్, ఏరియా పర్యావరణ అధికారి ఎం.డి. ఫజల్ రెహమాన్ పాల్గొన్నారు.అలాగే ఆయా ఓపెన్‌కాస్ట్ గనుల్లోని గుర్తింపు పొందిన కార్మిక సంఘాల పిట్ కార్యదర్శులు, ఇతర అధికారులు, సూపర్‌వైజర్లు, ఉద్యోగులు, కార్మికులు తదితరులు పాల్గొని పరిశుభ్రత కార్యక్రమాలను విజయవంతం చేశారు.

ప్రజల ఆరోగ్య పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యే మట్టా రాగమయి...

సత్తుపల్లి ఆర్సి / అక్టోబర్ 3 ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ప్రతిఒక్కరూభాగస్వాములు కావాలని రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి అన్నారు. సత్తుపల్లిమండలంనారాయణపురం గ్రామంలో షిర్డీ సాయి బాబా ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్యాన్సర్‌పై అవగాహన కార్యక్రమం, స్క్రీనింగ్ పరీక్షల కార్యక్రమంలో వారు పాల్గొన్నారు.ఈ సందర్భంగా క్యాన్సర్ వ్యాధిపై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తించేందుకు నిర్వహిస్తున్న స్క్రీనింగ్ పరీక్షలను పరిశీలించారు. క్యాన్సర్‌పైభయపడకుండా ముందస్తు పరీక్షలు చేయించుకోవడం ద్వారా వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తించి తగిన వైద్య చికిత్స పొందవచ్చని తెలిపారు.ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ఇటువంటి అవగాహన, స్క్రీనింగ్ కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్నిసద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ

చైర్మన్ దోమ ఆనంద్ బాబు, మున్సిపల్ చైర్మన్ రిహాన కమల్ పాషా, మున్సిపల్ కౌన్సిలర్లు, సత్తుపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రభుత్వ అధికారులు, షిర్డీ సాయి బాబా ట్రస్ట్ ప్రతినిధులు, వైద్య సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

సబ్సిడీపై ఉలవల విత్తనాలు పంపిణీ

పలమనేరు అక్టోబర్3:పలమనేరు మండలంలోని పెంగరగుంట రైతు సేవ కేంద్రం పరిధిలో వ్యవసాయాధికారి సంధ్య ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు 80 శాతం సబ్సిడీపై ఉలవ విత్తనాలు పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగినది. పలమనేరు మండలంకు 125 క్వింటాళ్ల ఉలవ విత్తనాలు కేటాయింపు జరిగినది.10 కిలోల విత్తనం సంచి.... పూర్తి ధర రూపాయలు 740ప్రభుత్వ సబ్సిడీ రూపాయలు 592రైతు వాటా రూపాయలు 148కావున రైతులందరూ తమ ఆధార్ కార్డును ఆధార్ లింక్ అయిన మొబైల్ నెంబర్ తీసుకుని మీకు నిర్ణయించ తేదీలలో రైతు సేవ కేంద్రంలో ఉలవ విత్తనాలను పొందాలని తెలియజేస్తున్నాను. ఈ కార్యక్రమంలో సహకార సంఘం అధ్యక్షులు వెంకట ముని రెడ్డి, హరీష్, ప్రజా నాయకులు నాగరాజు రెడ్డి ,అమర్నాథ్ రెడ్డి పెద్దబ్బ,దేవా,స్వతంత్ర బాబు, రామచంద్ర,నక్షత్రయ్య, జయప్రకాష్,నాగరాజు,చలపతి, శ్రీనివాసులురెడ్డి,దామోదర్ రైతు సేవ కేంద్రం సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

చిన్న జలాలపురం ప్రభుత్వ పాఠశాలకు తాగునీరు, కాంపౌండ్ వాల్ ఏర్పాటు చేయాలి

శింగనమల, చిన్న జలాలపురం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో నెలకొన్న తాగునీటి సమస్యను తక్షణమే పరిష్కరించడంతో పాటు, విద్యార్థుల భద్రత కోసం పాఠశాలకు కాంపౌండ్ వాల్ నిర్మించేందుకు నిధులు మంజూరు చేయాలని కోరుతూ స్కూల్ కమిటీ చైర్మన్ మొండిపోగుల స్వామి జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్, శింగనమల నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ బండారు శ్రావణి శ్రీకి వినతిపత్రం సమర్పించారు.వినతిపై స్పందించిన జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే పాఠశాలలోని తాగునీటి సమస్యను తక్షణమే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అలాగే కాంపౌండ్ వాల్ నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరైన వెంటనే నిర్మాణ పనులు చేపడతామని హామీ ఇచ్చారు.విద్యార్థుల సౌకర్యం, భద్రతను దృష్టిలో ఉంచుకుని సమస్యల పరిష్కారానికి స్పందించిన జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్, ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీకి స్కూల్ కమిటీ చైర్మన్ మొండిపోగుల స్వామి కృతజ్ఞతలు తెలిపారు.

అభిజీత్ దీప్కేను కలిసిన నటుడు నసీరుద్దీన్ షా

ముంబై: ప్రఖ్యాత బాలీవుడ్ నటుడు నసీరుద్దీన్ షా శుక్రవారం ముంబైలోని ఆజాద్ పార్క్‌లో కాక్రోజ్ జనతా పార్టీ (సీజేపీ) వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కేను కలిశారు. నసీరుద్దీన్ షా చూడగానే అభిజీత్ సంతోషం వ్యక్తం చేశారు. శిరసు వంచి ఆయనకు స్వాగతం పలికాడు. 'నేను మీకు పెద్ద అభిమానిని' అని చెప్పగానే.. అతడిని నసిరుద్దీన్ షా ఆత్మీయ ఆలింగనం చేసుకున్నారు. దేశ ప్రజల కోసం పోరాడుతున్న అభిజీత్‌ను అభినందించారు. 'నేనే నీకు పెద్ద అభిమానిని' అంటూ అభిజీత్‌ను మెచ్చుకున్నారు. ఈ మధుర క్షణాలకు సంబంధించిన వీడియోను తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేశారు అభిజీత్ దీప్కే. కాగా, ఇంతకుముందు జూలైలో ఢిల్లీలో సీజేపీ చేపట్టిన ఆందోళన కార్యక్రమానికి నసీరుద్దీన్ షా సంఘీభావం ప్రకటించిన విషయం గుర్తుండే ఉంటుంది. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్‌కు వ్యతిరేకంగా సీజేపీ ఈరోజు శివాజీ పార్క్ గేట్ నంబరు 6 వద్ద నిరసన కార్యక్రమం చేపట్టింది. జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని, సర్ ప్రక్రియను తక్షణమే నిలిపివేయాలని సీజేపీ డిమాండ్ చేస్తోంది. సీజేపీ నిరసన కార్యక్రమానికి సినిమా పరిశ్రమకు చెందిన పలువురు ప్రముఖులు సంఘీభావం ప్రకటించారు. ప్రకాశ్‌రాజ్, కిశోర్, జైన్ మేరీ ఖాన్, విశాల్ దద్లానీ.. సీజేపీకి మద్దతు తెలిపిన వారిలో ఉన్నారు. సీజేపీ ఆందోళన నేపథ్యంలో శివాజీ పార్క్ వద్దకు భారీగా జనం చేరుకున్నారు. మరోవైపు Gogyanugo హాష్‌ట్యాగ్‌తో సోషల్ మీడియాలో జ్ఞానేష్ కుమార్‌కు వ్యతిరేకంగా ప్రచారం జరుగుతోంది.

మహారాష్ట్రలో ఘోర రోడ్డు ప్రమాదం.. బొలెరో, ట్రక్కు ఢీ.. ఏడుగురు మృతి!

మహారాష్ట్ర: ధర్మాంగాన్‌లో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. బొలేరో వాహనాన్ని ట్రక్కు ఢీకొట్టడంతో ఐదుగురు మృతి చెందారు. మరో 21 మందికి గాయాలయ్యాయి. స్థానికుల వివరాల ప్రకారం.. మహారాష్ట్రలోని ధర్మాంగాన్ వద్ద ప్రయాణికులతో వెళ్తున్న బొలేరో వాహనాన్ని ఓ ట్రక్కు ప్రమాదవశాత్తు ఒక్కసారిగా ఢీకొట్టింది. దీంతో బొలేరోలో ప్రయాణిస్తున్న వారిలో ఏడుగురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మరికొందరికి తీవ్ర గాయాలైనట్లుగా తెలుస్తోంది. అయితే, స్థానికులు క్షతగాత్రులను వెంటనే సమీపంలోని ఆస్పత్రికి తరలించినట్లుగా తెలుస్తోంది. దీంతో సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. పోలీసులు మృతుల వివరాలను సేకరించే పనిలో ఉన్నారు. అయితే ప్రమాదానికి గల పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

కరువు వేళ ఈవెంట్లు కాదు.. రైతులను ఆదుకోండి..

తాడేపల్లి: రాయలసీమ తీవ్ర కరువుతో అల్లాడుతుంటే చంద్రబాబు ఈవెంట్లతో కాలం గడుపుతున్నారని.. 'రైజింగ్ రాయలసీమ' ఈవెంట్లు ఎవరి కోసం? అంటూ వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి కురసాల కన్నబాబు మండిపడ్డారు. శుక్రవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. రైతుకు కావాల్సింది ఈవెంట్లు, పబ్లిసిటీ కాదు.. కష్టకాలంలో ప్రభుత్వ భరోసా. రైతులకు తక్షణమే రుణాల రీ షెడ్యూల్, ఇన్‌పుట్ సబ్సిడీ, పంట నష్టపరిహారం అందించాలి" అని డిమాండ్ చేశారు. "కేవలం 388 మండలాలకే కరువు పరిమితం చేయడం అన్యాయం. వాస్తవ పరిస్థితులను పరిశీలించి అర్హమైన అన్ని మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలి. జూన్ నుంచే వర్షాభావ పరిస్థితులు ఉన్నా సెప్టెంబరు చివరి వరకు కరువు ప్రణాళిక ఎందుకు సిద్ధం చేయలేదు?. వేల ఎకరాల్లో చీనీ సహా పండ్ల తోటలు ఎండిపోతున్నాయి. రైతులు లక్షలు ఖర్చుపెట్టి కొత్త బోర్లు వేసుకోవాల్సిన పరిస్థితి వచ్చింది. టమోటా, అరటి, బత్తాయి, ఉల్లి రైతులకు గిట్టుబాటు ధరలు లేవు. ఈ రెండేళ్లలో ఉద్యాన రంగానికి ప్రభుత్వం ఏం చేసిందో చెప్పాలి" అంటూ కన్నబాబు నిలదీశారు. "వ్యవసాయ రంగం సంక్షోభంలో ఉంటే ఇప్పుడు 'హబ్‌లు ఏర్పాటు చేస్తాం' అంటూ కొత్త ప్రకటనలు చేయడం వల్ల రైతుకు తక్షణ ప్రయోజనం ఏమిటి?. గతంలో అనేక ప్రాజెక్టులు రాష్ట్రానికి వస్తున్నాయని ప్రచారం చేశారు. ప్రకటించిన వాటిలో ఎన్ని ప్రాజెక్టులు వాస్తవంగా గ్రౌండ్ అయ్యాయో ప్రభుత్వం చెప్పాలి. చంద్రబాబును 'వాటర్ మ్యాన్' అని పొగిడే వారు ఒక్కసారి రాయలసీమలో ఎండిపోయిన పొలాలు, రైతుల కష్టాలను చూడాలి. విశాఖకు తన ప్రార్థనల వల్లే వర్షం వచ్చిందని చంద్రబాబు చెప్పుకున్నారు. అదే నిజమైతే నాలుగు నెలల ముందే ప్రార్థించి కరువును ఎందుకు నివారించలేకపోయారు?" అంటూ కన్నబాబు ప్రశ్నించారు. "ఇప్పుడు 'రోడ్డు డాక్టర్లు' అంటున్నారు.. ముందు 'కరువు డాక్టర్లను' తీసుకొచ్చి రైతులను దుర్భిక్షం నుంచి బయటపడేయండి. ఈవెంట్లతో కరువు పోదు.. పబ్లిసిటీతో రైతు కష్టాలు తీరవు. 'రైజింగ్ రాయలసీమ' అని పేరు పెట్టడం కాదు.. కరువుతో కుంగిపోతున్న రాయలసీమ రైతును కాపాడండి" అని కన్నబాబు హితవు పలికారు. "మదనపల్లెలో సీఎం చంద్రబాబు మొదలుకాని సినిమాకే విజయోత్సవ సభ నిర్వహించారు. ప్రచారం తప్ప పని చేయకుండా తనకు తానే డబ్బా కొట్టుకోవడం ఒక్క చంద్రబాబుకే సాధ్యం. మదనపల్లెలో ప్రకటించింది లక్ష కోట్ల హార్టికల్చర్ హబ్ కాదు... లక్ష అబద్ధాల ప్రభుత్వం. పంటలు, తోటలు ఎండిపోయి రైతులు అల్లాడుతుంటే హార్టికల్చర్ హబ్ పేరిట సంబరాలు జరుపుతారా?. వ్యవసాయాన్ని గబ్బు పట్టించి, ఇప్పుడు హబ్‌లంటూ సరికొత్త విన్యాసాలు చేస్తున్నారు. ..గతంలో అమరావతికి హైపర్‌లూప్, బుల్లెట్ ట్రైన్, మెట్రో, సీ-ప్లేన్ అన్నట్లే ఇదీ ఒక పిట్టల దొర కథ. లాక్‌హీడ్ ప్లాంట్, సౌదీ అరాంకో, ఎయిర్‌బస్, అలీబాబా డేటా సెంటర్ తరహాలోనే ఈ హబ్ ప్రచారం కూడా గాల్లో కలిసిపోతుంది. రోజూ మాటలు, ఈవెంట్లతో ప్రజలను మభ్యపెట్టడమే కూటమి ప్రభుత్వ నైజం. 2026-27 బడ్జెట్‌లో హార్టికల్చర్ శాఖకు కేటాయించింది కేవలం రూ. 1,123 కోట్లే. లక్ష కోట్ల ప్రాజెక్టు అని ప్రచారం చేసుకుంటున్న హబ్‌కు బడ్జెట్‌లో పెట్టింది కేవలం రూ. 200 కోట్లా?. హబ్‌లో రూ. 60 వేల కోట్ల ప్రైవేట్ పెట్టుబడులు ఎవరు పెడుతున్నారో ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలి" కురసాల కన్నబాబు డిమాండ్ చేశారు.

క్రీడాకారిణి బొల్లు లిఖితకు వైఎస్ జగన్ అభినందనలు

తాడేపల్లి: క్రీడాకారిణి బొల్లు లిఖితకు వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అభినందనలు తెలిపారు. కామన్వెల్త్ పవర్‌లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్‌లో స్వర్ణ పతకం గెలవటంపై హర్షం వ్యక్తం చేశారు. గుంటూరుకు చెందిన లిఖిత అంతర్జాతీయ వేదికపై సత్తా చాటటం.. దేశానికి బంగారు పతకం అందించడం గర్వకారణం" అని వైఎస్ జగన్ ట్వీట్ చేశారు. లిఖిత విజయానికి అండగా నిలిచిన ఆమె కుటుంబ సభ్యులు, కోచ్‌ల ప్రోత్సాహం అభినందనీయం. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి.. దేశానికి, ఆంధ్రప్రదేశ్‌కు మరింత పేరు తీసుకురావాలని ఆకాంక్షిస్తున్నాను" అని వైఎస్ జగన్ పేర్కొన్నారు.

విటమిన్-డి లోపిస్తే గుండెకు ముప్పే

విటమిన్ తక్కువైతే గుండె రక్షణ వ్యవస్థ అస్తవ్యస్తం

కణాల స్థాయిలోనే నష్టం జరుగుతోందని గుర్తింపు

ఎన్ఐఎన్ పరిశోధనలో వెల్లడి



సాధారణంగా ఎముకల బలానికి, గట్టితనానికి విటమిన్--డి కావాలని అందరికీ తెలుసు. అయితే శరీరంలో విటమిన్--డి తక్కువగా ఉంటే, అది నేరుగా గుండె ఆరోగ్యాన్ని కణాల స్థాయిలో దెబ్బతీస్తుందని తేలింది. ఈ విటమిన్ స్థాయిలు తగినంతగా లేకపోవడం వల్ల గుండెను కాపాడే సహజ రక్షణ వ్యవస్థ పూర్తిగా పాడైపోతుందని హైదరాబాద్‌కు చెందిన భారతీయ వైద్య పరిశోధన మండలి--జాతీయ పోషకాహార సంస్థ (ఐసీఎంఆర్--ఎన్ఐఎన్) శాస్త్రవేత్తలు తమ పరిశోధన ద్వారా కనుగొన్నారు. విటమిన్--డి తగినంత లేకపోతే గుండె కణాల్లో హానికరమైన ఒత్తిడి పెరిగిపోయి, అవి దెబ్బతినడమే కాకుండా కణాలు అకాలంగా చనిపోయే ప్రమాదం కూడా ఉందని శాస్త్రవేత్తలు గుర్తించారు. ఈ వివరాలు స్టెరాయిడ్స్ అనే ప్రముఖ అంతర్జాతీయ పత్రికలో ప్రచురితమయ్యాయి.

పరిశోధన ఇలా..

శాస్త్రవేత్తలు ఈ పరిశోధన కోసం ల్యాబ్‌లో ఎలుకలపై రకరకాల ప్రయోగాలు చేశారు. సాధారణ ఆహారం తీసుకునే, తక్కువ విటమిన్--డి ఉన్న ఆహారం తీసుకునే, అలాగే, విటమిన్--డి పూర్తిగా లేని ఆహారం తీసుకునే ఎలుకల గుండెల్లో జరుగుతున్న మార్పులను చాలారోజుల పాటు గమనించారు. దీనితోపాటు ప్రయోగశాలలో ప్రత్యేకంగా పెంచిన గుండె కణాలపైనా పరిశోధనలు జరిపారు. విటమిన్--డి లోపించిన ఆహారాన్ని తీసుకున్న ఎలుకల గుండెల్లో చెడు ఒత్తిడి, ఆక్సీకరణ నష్టం చాలా ఎక్కువగా ఉన్నట్లు శాస్త్రవేత్తలు గుర్తించారు. మన శరీరంలో కణాలను రక్షించడంలో కీలక పాత్ర పోషించే 'గ్లుటాథియోన్' అనే ముఖ్యమైన రసాయన నిల్వలు వాటిలో పూర్తిగా అడుగంటాయి. గుండెను కాపాడే ఇతర రక్షణ ఎంజైముల పనితీరు కూడా బాగా తగ్గిపోయింది. కణాలను ఒత్తిడి నుండి కాపాడే ప్రధాన అంతర్గత రక్షణ మార్గమైన 'ఎన్ఆర్ఎఫ్--2' కూడా ఈ విటమిన్--డి లోపం కారణంగా తీవ్రంగా దెబ్బతిన్నట్లు పరిశోధకులు నిరూపించారు.

ఒత్తిడిని తట్టుకుని సురక్షితంగా...

శరీరంలో విటమిన్--డి తగినంతగా లేకపోవడం వల్ల సుదీర్ఘకాలం పాటు కొనసాగే ఒత్తిడి కారణంగా గుండె కణాలపై భారం పెరిగిపోతుందని ఈ పరిశోధనా బృందానికి నాయకత్వం వహించిన సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ ఆయేషా ఇస్మాయిల్ చెప్పారు. దీనివల్ల కణాలు తీవ్రంగా గాయపడతాయని, కణాలు తమను తాము నాశనం చేసుకునే ప్రక్రియ మొదలవుతుందని వివరించారు. అయితే గుండె కణాలకు ముందే విటమిన్--డి అందించినప్పుడు, అవి ఆ ఒత్తిడిని తట్టుకుని చనిపోకుండా సురక్షితంగా ఉన్నట్లు ల్యాబ్‌లో రుజువైందని తెలిపారు. శరీరంలో తగినంత మోతాదులో విటమిన్--డి ఉండటం వల్ల గుండె కణాలు ఒత్తిడి పరిస్థితులను సమర్థవంతంగా తట్టుకోగలవని ఎన్ఐఎన్ డైరెక్టర్ డాక్టర్ భారతి కులకర్ణి పేర్కొన్నారు.

మళ్లీ ఉన్మాద ఛాయలు!

కొన్ని హఠాత్సంఘటనలు అరుదైన వ్యక్తులనూ, మనుషుల్లోని అసాధారణతనూ ప్రపంచం ముందు ఆవిష్కరిస్తాయి. బుధవారం ఒక దుండగుడి హైజాక్ యత్నంలో చిక్కుబడి, ప్రమాదపుటంచుల్లోపడిన ఫ్లై దుబాయ్ విమానం తిరిగి నిలదొక్కుకున్న ఉదంతంలో ఆ విమానం పైలెట్ కెప్టెన్ స్మిత్ మచ్చర్ పేరు ఇప్పుడు ప్రపంచం మూలమూలనా మార్మోగటానికి ఆయన ప్రదర్శించిన తెగువ, సాహసాలే కారణం. కో కెప్టెన్ దాడితో శరీరంనిండా కత్తిపోట్లున్నా, నెత్తురోడుతూ అపస్మారకంలోకి పోతున్నా కెప్టెన్ మచ్చర్ ఏమాత్రం జంకక సమయస్ఫూర్తితో, విమానాన్ని రక్షించి తీరాలన్న పట్టుదలతో కాక్‌పిట్ తలుపు లాక్ తెరవడం చరిత్రలో ఎప్పటికీ గుర్తుండిపోయే సన్నివేశం. ఆయన స్ఫూర్తిదాయక వ్యవహారశైలి దేశదేశాల్లోని పైలెట్లకు, మొత్తం విమానయాన సిబ్బందికి భవిష్యత్తులో ఒక అధ్యయనాంశంగా మారుతుంది. సరిగ్గా పాతికేళ్లనాడు అమెరికాలో నాలుగు విమానాల్ని దారిమళ్లించి కూల్చివేసి, వేలాదిమంది మరణానికి కారణమైన ఉగ్రవాద ఉన్మాదంనుంచి ప్రపంచ దేశాలింకా సరైన గుణపాఠం నేర్చుకోలేదని ఈ హైజాక్ యత్నం రుజువుచేసింది. అది ఆత్మాహుతి దాడా... మరేదైనానా అన్నది తేల్చాల్సివున్నదని ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహూతో సహా పలువురు చెబుతున్నా, దీనివెనక ఇరాన్ హస్తమున్నదని బ్రిటన్ ప్రధాని ఆండీ బర్న్‌హామ్ ఆరోపిస్తున్నారు. ఈ దుండగానికి కారకుడైన కో పైలెట్ ఒమన్ జాతీయుడు. 174 మంది ప్రయాణిస్తున్న ఆ విమానం ఎన్నో అవాంతరాలెదురైనా చివరకు సురక్షితంగా సౌదీ అరేబియాలో అడుగుపెట్టింది. కెప్టెన్ మచ్చర్‌పై కో పైలెట్ దాడి,వారి పెనుగులాట... అనుకోకుండా కాక్‌పిట్ తలుపు లాక్ తెరుచుకోవడం వంటి వరస పరిణామాలు అందులో ప్రయాణిస్తున్న వారందరినీ దిగ్భ్రాంతిలో పడేశాయి. ఈమధ్యలోనే విమానం నియంత్రణ కోల్పోయి నిమిషంలోపే 34,000 అడుగుల ఎత్తునుంచి 17,000 అడుగులకు పడిపోవటంతో ప్రయాణికులంతా ప్రాణభయంతో కేకలు వేయటం వీడియోలో రికార్డయింది. మరో 2,000 అడుగుల కిందకు జారాక అది మళ్లీ క్రమేపీ గాల్లోకి లేవడం ఒకరకంగా అదృష్టమని చెప్పాలి. ప్రయాణికుల్లో కొందరు చొరవగా లోపలికెళ్లి జరిగిందేమిటో గ్రహించి కోపైలెట్‌ను అదుపు చేయటం, ప్రయాణికుల్లో ఒకరైన డెంటిస్టు రక్తస్రావం కాకుండా కెప్టెన్‌ను కాపాడటం ప్రశంసించ దగ్గ పనులు. ఇంకా ఆశ్చర్యకరమైన సంగతేమంటే... అనుకోకుండా ఆ విమానంలో రిలీఫ్ పైలెట్లు ఉండటం. అత్యవసర సమయంలో విమానం నడపాల్సిన కో పైలెటే నేరగాడు కావటం, పైలెట్‌కు స్పృహ లేకుండా పోవడం వంటి పరిణామాల మధ్య ఆ రిలీఫ్ పైలెట్లు లేకుంటే ఏం జరిగివుండేదో ఊహించుకుంటేనే వణుకొస్తుంది. అమెరికాలో జరిగిన ఉగ్రదాడి తర్వాత పైలెట్ లేదా కో పైలెట్ కోరుకుంటే తప్ప కాక్‌పిట్ తలుపు తెరుచుకోకుండా విమానాల్లో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. బయటినుంచి తెరిచే ప్రయత్నం దుర్లభమయ్యేంత పటిష్టంగా ఆ తలుపుంటుంది. హైజాక్ యత్నం, బెదిరింపులు వంటివి క్యాబిన్‌లో మాత్రమే జరుగుతాయనీ,కాక్‌పిట్ సురక్షితంగా ఉండేలా చూస్తే సరిపోతుందనీ ఈ సాంకేతికత తీసుకొచ్చారు. కానీ తాజా ఉదంతంలో ప్రమాదం క్యాబిన్‌లో కాకుండా, కాక్‌పిట్‌లోనే పొంచివుండటం గమనించదగ్గది. వీటి సంగతలావుంచి అసలు దుబాయ్‌లో కో పైలెట్ చాకుతో విధులకు ఎలా రాగలిగాడు? అంటే భద్రత విషయంలో మునుపటి అప్రమత్తత సన్నగిల్లిందన్నమాట! నిత్యం వేలాదిమంది ప్రయాణించే దుబాయ్ విమానాశ్రయంలో ఇలాంటి భద్రతాపరమైన లోపం చోటుచేసుకోవటం ఊహకందనిది. ప్రపంచం కక్షలు, కార్పణ్యాలతో భయానకంగా మారింది. ఇప్పుడు జరిగిన ఉదంతానికి పురిగొల్పిన పరిణామాలేమిటన్నది ఇంకా తెలియాల్సే వున్నా ఇజ్రాయెల్ గాజాలో సాగిస్తున్న మారణకాండకు ప్రతీకారంగా కో పైలెట్ ఆ దేశ పౌరులు అధికంగా వున్న విమానాన్ని కూల్చేయదల్చుకున్నాడన్న కథనాలు వెలువడుతున్నాయి. 'కంటికి కన్ను...' సిద్ధాంతం మనిషిని ఉన్మాదిగా మారుస్తుంది. సహేతుక పోరాటాలపై నీలినీడలు కమ్మేలా చేస్తుంది. ఒక ఉన్మాదానికి మరో ఉన్మాదం ఎప్పటికీ జవాబు కాదు.

ఫ్లైదుబాయ్ విమాన ఘటనలో ఇరాన్ హస్తం?.. వెలుగులోకి ఆధారాలు?

టెల్ అవీవ్: దుబాయ్ నుండి ఇజ్రాయెల్‌లోని టెల్ అవీవ్‌కు బయలుదేరిన ఫ్లైదుబాయ్ విమానం హైజాక్ యత్నం ఘటనలో విస్తుపోయే నిజాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. భారతీయ పైలట్‌పై కత్తితో దాడి చేసి విమానాన్ని కూల్చేందుకు యత్నించిన ఒమన్ కో-పైలట్‌కు సంబంధించిన మరిన్ని సంచలన వివరాలను ఇజ్రాయెల్ మీడియా, అధికారులు బయటపెట్టారు. నిందితుడు తన సోషల్ మీడియా ఖాతాలలో యూదులను చంపడం గురించి తరచూ చర్చించాడని ఓ ఇజ్రాయెల్ అధికారి 'ది టైమ్స్ ఆఫ్ ఇజ్రాయెల్'తో పేర్కొన్నారు. దాడికి పాల్పడిన ఒమన్ జాతీయుడు పూర్తిగా ఇస్లామిస్ట్ ఉగ్రవాద భావజాలానికి బానిసయ్యాడని, అతని సోషల్ మీడియా పోస్టులే ఈ విషయాన్ని స్పష్టం చేస్తున్నాయని అధికారులు వెల్లడించారు.

కరపత్రాల్లో ఏముందంటే?

ఎమిరేట్స్ వర్గాలను ఉటంకిస్తూ 'ఐ24న్యూస్' జర్నలిస్ట్ వెల్లడించిన వివరాల ప్రకారం.. నిందితుడైన కో-పైలట్ లగేజీలో 'ఫ్రీ పాలస్తీనా' గ్రూపులకు సంబంధించిన కరపత్రాలు, ప్రచురణలు, ఇతర పాలస్తీనా అనుకూల సామగ్రి లభించాయి. ఆ పైలట్ పదేపదే పాలస్తీనియన్లకు మద్దతు తెలుపుతూ, ఇజ్రాయెల్ పట్ల తీవ్రమైన శత్రుత్వాన్ని వ్యక్తం చేశాడని ఆ మూలం తెలిపింది. కో-పైలట్ ఇస్లామిక్ తీవ్రవాద భావజాలం, ఉగ్రవాద ఉద్దేశ్యాల కోణంలో ఈ ఆధారాలు కీలకంగా మారాయి.

నన్ను చంపండి.. నన్ను చంపండి

ప్రయాణికులు, సిబ్బంది కలిసి దాడి చేసిన వ్యక్తిని అదుపులోకి తీసుకుని కట్టేసిన తర్వాత, అతను విమాన సిబ్బందిని ఉద్దేశించి 'నన్ను చంపండి.. నన్ను చంపండి' అంటూ అరిచాడని అధికారులు తెలిపారు. ఇతను ఆత్మహత్య చేసుకోవడానికి, విమానంతో సహా కుప్ప కూలిపోవడానికి పక్కా ప్రణాళికతో వచ్చినట్లు స్పష్టమవుతోందని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు 'ఫాక్స్ న్యూస్'తో అన్నారు. అక్కడ ఉన్న ప్రయాణికుల భద్రత, నిందితుడి ఇస్లామిస్ట్ ధోరణులు, తీవ్రవాద భావజాలం, దొరికిన కరపత్రాలను పరిగణనలోకి తీసుకుంటే ఇదొక ఉగ్రవాద యత్నంగా భావించడానికి తగిన ఆధారాలున్నాయని నెతన్యాహు పేర్కొన్నారు. అయితే, దర్యాప్తు పూర్తిగా ముగిసే వరకు తుది ఉద్దేశంపై కచ్చితమైన నిర్ధారణకు రాలేమని, సౌదీ అరేబియా, యూఏఈ, ఇజ్రాయెల్ దర్యాప్తు బృందాలు సంయుక్తంగా విచారణ జరుపుతున్నాయని అధికారులు వెల్లడించారు.

ఎఫ్‌జెడ్ 1073 విమానంలో ఏం జరిగింది?

ఫ్లైదుబాయ్ విమానం ఎఫ్‌జెడ్ 1073 యూఏఈలోని దుబాయ్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు నుంచి ఇజ్రాయెల్ మెట్రో నగరం టెల్ అవీవ్‌లోని బెన్ గురియన్ ఎయిర్‌పోర్టుకు బయలుదేరింది. ప్రయాణం ప్రారంభమైన సుమారు రెండున్నర గంటల తర్వాత, ఒమన్ జాతీయుడైన కో-పైలట్ అకస్మాత్తుగా విమానాన్ని హైజాక్ చేసి కూల్చేందుకు ప్రయత్నించాడు. ఈ క్రమంలో కాక్‌పిట్‌లో ఆపత్కాలంలో సిబ్బంది వినియోగించే క్రాష్ యాక్స్‌తో భారతీయ సంతతి పైలట్ స్మిత్ మచ్చార్‌పై విచక్షణా రహితంగా దాడి చేశాడు. ఈ పెనుగులాట కారణంగా విమానం ఒక్కసారిగా 33 వేల అడుగుల క్రూయిజింగ్ ఎత్తు నుంచి దాదాపు 16,600 అడుగుల ఎత్తు వరకు (17 వేల అడుగులకు పైగా) కుప్పకూలినట్లు ఫ్లైట్ ట్రాకింగ్ డేటా స్పష్టం చేసింది.

ప్రాణాలకు తెగించి.. సురక్షిత ల్యాండింగ్

ఈ ప్రమాదకర సమయంలో తీవ్ర గాయాలనప్పటికి, కెప్టెన్ స్మిత్ మచ్చర్ వెనకడుగు వేయలేదు. ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ఎంతో ధైర్యసాహసాలు ప్రదర్శించి కాక్‌పిట్ డోర్ తెరిచి విమానాన్ని అదుపులోకి తెచ్చేందుకు పోరాడారు. ఇంతలో అప్రమత్తమైన సిబ్బంది, ప్రయాణికులు వెంటనే కాక్‌పిట్‌లోకి చొచ్చుకెళ్లి దాడి చేసిన నిందితుడిని అదుపులోకి తీసుకుని కట్టేశారు. ఆ తర్వాత కెప్టెన్ మచ్చార్ సౌదీ అరేబియాలోని తబుక్ విమానాశ్రయంలో విమానాన్ని సురక్షితంగా ల్యాండ్ చేశారు.

ఇంట్లో అగ్నిప్రమాదం..
ఎమ్మెల్యేకు గాయాలు, ఆసుపత్రికి తరలింపు

కోల్‌కతా: పశ్చిమ బెంగాల్‌లోని ముర్షిదాబాద్ జిల్లా ధులియాన్‌లో శనివారం ఉదయం సాగర్‌దిఘి నియోజకవర్గ ఎమ్మెల్యే బైరన్ బిశ్వాస్ నివాసంలో అగ్నిప్రమాదం జరిగింది. ఈ ఘటనలో ఎమ్మెల్యే బైరన్ బిశ్వాస్ గాయపడ్డారు. మంటల కారణంగా ఆయన శరీర దిగువ భాగంలో కాలిన గాయాలు కనపడినట్లు స్థానికులు తెలిపారు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆయన పరిస్థితి ప్రస్తుతం నిలకడగా ఉంది. పోలీసుల ప్రాథమిక దర్యాప్తు ప్రకారం.. ఉదయం 11 గంటల సమయంలో ఇంట్లో మంటలు చెలరేగాయి. ప్రమాద సమయంలో కుటుంబంలోని ఇతర సభ్యులు ఇంట్లో ఉన్నప్పటికీ ఎవరికీ గాయాలు కాలేదు. ఇంటి నుంచి భారీగా నల్లటి పొగ వెలువడటాన్ని స్థానికులు గమనించారు. గాయపడిన బైరన్ బిశ్వాస్‌ను తొలుత ధులియాన్‌లోని కుటుంబానికి చెందిన నర్సింగ్‌హోమ్‌కు తరలించి చికిత్స అందించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం ముర్షిదాబాద్ మెడికల్ కాలేజ్ అండ్ హాస్పిటల్‌కు తరలించే అవకాశం ఉందని ఆయన కుటుంబ సభ్యులు తెలిపారు. అగ్నిప్రమాదం ఎలా మొదలైంది, బైరన్ బిశ్వాస్‌కు ఏ విధంగా గాయాలు అయ్యాయన్నది ఇప్పటివరకు స్పష్టంగా తెలియలేదని పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది తెలిపారు. ఘటనపై దర్యాప్తు కొనసాగుతోంది. బైరన్ బిశ్వాస్ ఇటీవల రాజకీయ పరిణామాల కారణంగా కూడా వార్తల్లో నిలిచారు. ఆయన రితబ్రత బెనర్జీ నేతృత్వంలోని డెమోక్రటిక్ తృణమూల్ కాంగ్రెస్‌లో చేరారు. అంతకుముందు ఆయన ఆల్ ఇండియా తృణమూల్ కాంగ్రెస్ ఎమ్మెల్యేగా ఉన్నారు. పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి సువేందు అధికారి ఈ ఘటనపై స్పందిస్తూ.. “నేను తెలుసుకుంటాను. ఆయన త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నాను” అని మీడియాతో అన్నారు. కాంగ్రెస్ సీనియర్ నేత అధీర్ రంజన్ చౌధురి స్పందిస్తూ.. “నేను చాలా ఆందోళన చెందుతున్నాను. ఆసుపత్రికి వెళ్తాను. ఆయన త్వరగా కోలుకోవాలని దేవుడిని ప్రార్థిస్తాను” అని తెలిపారు. ప్రస్తుతం బైరన్ బిశ్వాస్ ఆరోగ్య పరిస్థితిపైనే ప్రధానంగా దృష్టి ఉంది. అదే సమయంలో అగ్నిప్రమాదానికి కచ్చితమైన కారణాన్ని నిర్ధారించాల్సి ఉంది.

‘ఆమ్ ఆద్మీ’కి షాక్: కాంగ్రెస్‌లో చేరిన ప్రియాంక కక్కర్

న్యూఢిల్లీ: ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్)ప్రధాన జాతీయ అధికార ప్రతినిధి ప్రియాంక కక్కర్ కాంగ్రెస్ పార్టీలో చేరడంతో ఆప్‌కు ఎదురుదెబ్బ తగిలింది. ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నేతలు రాజీవ్ శుక్లా, పవన్ ఖేడా, దేవేందర్ యాదవ్ సమక్షంలో ఆమె కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఆమెతో పాటు మాజీ ఎమ్మెల్యే శ్యామ్ సుందర్ శర్మ, రజత్ రాకేశ్ టండన్ కూడా కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా ప్రియాంక మాట్లాడుతూ, తాను చిన్నప్పటి నుంచి చూసిన పరిశుభ్రమైన, పచ్చని, సురక్షితమైన ఢిల్లీని మళ్లీ కాంగ్రెస్ మాత్రమే తీసుకురాగలదని, రాజకీయాల్లో నిజాయితీగా నిలబడే ఏకైక నాయకుడు రాహుల్ గాంధీ మాత్రమే అని పేర్కొన్నారు. ఇదే సమయంలో ఆప్ తన మూల సిద్ధాంతాల నుంచి తప్పుకుందని, బంగ్లాలు, కార్లు వద్దన్నవారే ఇప్పుడు వ్యక్తిగత ప్రయాణాలకు చాపర్లు వాడుతున్నారని, పార్టీ కోసం పనిచేసిన వారిని పక్కనపెట్టి కొత్తవారికి పెద్ద పదవులు కట్టబెడుతున్నారని ఆమె తీవ్రస్థాయిలో ఆరోపించారు.

మమతకు మరో చిక్కు..
గాయం ఫేక్ అంటూ సీఎం సువేందు వ్యాఖ్యలు

కోల్‌కతా: పశ్చిమ బెంగాల్ రాజకీయాల్లో మరోసారి పాత వివాదం తెరపైకి వచ్చింది. 2021 అసెంబ్లీ ఎన్నికల సమయంలో నందిగ్రామ్‌లో అప్పటి సీఎం మమతా బెనర్జీ కాలికి తగిలిన గాయం ‘ఫేక్’ అంటూ ప్రస్తుత సీఎం సువేందు అధికారి సంచలన ఆరోపణలు చేశారు. తన ఆరోపణలకు మద్దతుగా వైద్యపరమైన పత్రాలు తన వద్ద ఉన్నాయని, ఎవరైనా సవాల్ చేస్తే వాటిని బహిర్గతం చేస్తానని చెప్పారు. నందిగ్రామ్-2 బ్లాక్‌లోని బిరులియా బజార్‌లో బీజేపీ అభ్యర్థి హసిరాణి రథ్ తరఫున ప్రచారం చేస్తూ సువేందు అధికారి ఈ వ్యాఖ్యలు చేశారు. 2021లో మమతకు గాయం జరిగిన ప్రాంతం ఇదే. తాను ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఎస్ఎస్‌కేఎం ఆస్పత్రికి వెళ్లానని సువేందు తెలిపారు. భబానీపూర్ నియోజకవర్గ పరిధిలో ఆస్పత్రి ఉండటంతో ఆస్పత్రి కమిటీ అధ్యక్షుడిగా తనకు కొన్ని వివరాలు అందుబాటులోకి వచ్చాయని చెప్పారు. మమతకు సంబంధించిన ఎక్స్‌రే రిపోర్టు కాపీ తన వద్ద ఉందని, అందులో ఆమె వైద్యులు ‘ఫ్రాక్చర్ లేదు’ అని పేర్కొన్నారని ఆయన ఆరోపించారు.

అసలు ఏం జరిగింది?

2021 మార్చి 10న నందిగ్రామ్‌లో ఎన్నికల ప్రచారం సందర్భంగా మమతా బెనర్జీ గాయపడ్డారు. తన వాహనం వద్ద భారీగా గుమిగూడిన జనంతో జరిగిన తోపులాటలో కాలు వాహనం తలుపు మధ్య ఇరుక్కుపోయిందని ఆమె అప్పట్లో చెప్పారు. అనంతరం ఆమెను కోల్‌కతాలోని ఎస్ఎస్‌కేఎం ఆస్పత్రికి తరలించారు. ఆ సమయంలో ఎస్ఎస్‌కేఎం వైద్యులు చేసిన ప్రాథమిక పరీక్షల్లో ఎడమ చీలమండ, పాదంలో తీవ్ర బోన్ ఇంజరీస్‌తో పాటు కుడి భుజం, ముంజేయి, మెడ తదితర ప్రాంతాల్లో గాయాలు ఉన్నట్లు వెల్లడించారు. మార్చి 12న ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయిన మమత ఎడమ కాలికి కాస్ట్‌తో వీల్‌చైర్‌లోనే ఎన్నికల ప్రచారాన్ని కొనసాగించారు. అయితే తాజాగా సువేందు అధికారి మాత్రం ఆ గాయం తీవ్రతపై ప్రశ్నలు లేవనెత్తారు. వాహనం తలుపు రోడ్డుపక్కన ఉన్న ఇనుప స్తంభాన్ని ఢీకొని తిరిగి మమత కాలికి తగిలిందని, దాంతో స్వల్ప గాయం మాత్రమే అయిందని ఆయన వాదించారు. ఈ ఆరోపణలకు సంబంధించిన పత్రాలను బహిరంగపరుస్తానని సువేందు ప్రకటించడంతో 2021 నాటి నందిగ్రామ్ ఘటన మరోసారి పశ్చిమ బెంగాల్ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. అయితే ఆయన తాజాగా ప్రస్తావించిన పత్రాలు పూర్తిగా బహిరంగంగా అందుబాటులోకి వచ్చాయా, వాటిలో ఏముంది అనే విషయం ఇంకా స్పష్టంగా వెల్లడికాలేదు.

తెలంగాణలో అమిత్ షా పర్యటన రద్దు



హైదరాబాద్: కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఆదివారం (అక్టోబర్ 4న) తెలంగాణలో పర్యటించాల్సి ఉండగా దాన్ని రద్దు చేసుకున్నారు. ముందుగా ప్రకటించాల్సిన షెడ్యూల్ ప్రకారం కరీంనగర్‌లోని ఓ ప్రైవేట్ కార్యక్రమంలో అమిత్ షా ముఖ్య అతిథిగా హాజరుకావాల్సి ఉంది ఆ తర్వాత హైదరాబాద్‌కు వస్తారని బీజేపీ వర్గాలు భావించాయి. ఇటీవల తెలంగాణకు కొత్తగా నియమితులైన ఇన్‌ఛార్జ్‌లతో భేటీ అయ్యే ఛాన్స్ ఉందని బీజేపీ నేతలు అనుకున్నారు. అమిత్ షా ఆదివారం తూప్రాన్ మండలంలోని బ్రహ్మణపల్లిలో పర్యటించనున్నారన్న సమాచారం నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లపై ఇప్పటికే తూప్రాన్ మున్సిపల్ కార్యాలయంలో ఏఎస్ఎల్ సమావేశం నిర్వహించారు. అమిత్ షా పర్యటనకు సంబంధించిన భద్రతా ప్రణాళిక వేసుకున్నారు. చివరకు అమిత్ షా పర్యటన రద్దయింది.

యోగితో ఢీ.. మోనానే ఎందుకు? తెరవెనుక లెక్క ఇదే!



ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలకు సుమారు ఆరు నెలల సమయం ఉన్న వేళ కాంగ్రెస్ రాష్ట్ర నాయకత్వంలో కీలక మార్పు చేసింది. మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన ఆరాధనా మిశ్రా ‘మోనా’కు యూపీ కాంగ్రెస్ అధ్యక్ష బాధ్యతలు అప్పగించింది. సీనియర్ కాంగ్రెస్ నేత, రాజ్యసభ ఎంపీ ప్రమోద్ తివారీ కుమార్తె అయిన మోనా.. ఇప్పటివరకు కాంగ్రెస్ శాసనసభా పక్ష నేతగా ఉన్నారు. ఇక రాష్ట్రవ్యాప్తంగా పార్టీని నడిపించే బాధ్యత ఆమె భుజాలపై పడింది. మోనాను రాష్ట్ర అధ్యక్షురాలిగా ఎంపిక చేయడంతో పాటు కాంగ్రెస్ సంస్థాగత బృందంలోనూ పలు మార్పులు చేసింది. సహరన్‌పూర్ ఎంపీ ఇమ్రాన్ మసూద్‌ను వర్కింగ్ ప్రెసిడెంట్‌గా, దేవిందర్ నిషాద్, అలోక్ ప్రసాద్‌లను సీనియర్ వైస్ ప్రెసిడెంట్లుగా నియమించింది. మోనా స్థానంలో చౌధరి వీరేంద్ర సింగ్‌ను కాంగ్రెస్ శాసనసభా పక్ష నేతగా నియమించింది. ఈ కూర్పులో బ్రాహ్మణ, ముస్లిం, ఓబీసీ, దళిత ప్రాతినిధ్యాన్ని కలిపే ప్రయత్నం కనిపిస్తోందని రాజకీయ విశ్లేషణలు పేర్కొంటున్నాయి. కాంగ్రెస్ మాత్రం ఈ నియామకాలను సంస్థాగత పునర్వ్యవస్థీకరణగా చెబుతోంది. రాష్ట్రంలో పార్టీని బలోపేతం చేయడం, కార్యకర్తలను సమీకరించడం, ఎన్నికలకు సంస్థను సిద్ధం చేయడం కొత్త బృందం ముందున్న ప్రధాన లక్ష్యాలుగా ప్రకటించుకుంది. 1974 ఏప్రిల్ 20న జన్మించిన ఆరాధనా మిశ్రా రాజకీయ కుటుంబం నుంచి వచ్చారు. ఆమె తండ్రి ప్రమోద్ తివారీ కాంగ్రెస్‌లో సీనియర్ నేత. ప్రతాప్‌గఢ్ జిల్లాలోని రాంపూర్ ఖాస్ నియోజకవర్గం నుంచి 2014 ఉప ఎన్నికలో తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచిన మోనా.. 2017, 2022 ఎన్నికల్లోనూ అదే స్థానాన్ని నిలబెట్టుకున్నారు. దీంతో వరుసగా మూడుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు.

అఖిలేశ్‌తో సమన్వయం కీలకం

మోనా ముందున్న మరో కీలక అంశం సమాజ్‌వాదీ పార్టీతో సమన్వయం. 2027 అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్--ఎస్పీ మధ్య సీట్ల పంపకంపై చర్చలు జరగాల్సి ఉంది. ఇరు పార్టీల మధ్య స్థానాల విషయంలో భిన్నాభిప్రాయాలు ఉన్న నేపథ్యంలో ఈ చర్చలు ప్రాధాన్యం సంతరించుకోనున్నాయి. అయితే అఖిలేశ్ యాదవ్‌తో తనకు మంచి సంబంధాలు ఉన్నాయని మోనా ఇప్పటికే చెప్పారు. ఎస్పీని ఇండియా కూటమిలో కీలక భాగస్వామిగా పేర్కొంటూ.. రాబోయే ఎన్నికల్లో కూటమి సమన్వయాన్ని మరింత బలోపేతం చేస్తామని ఆమె స్పష్టం చేశారు.

యోగి సర్కార్‌ను ఢీకొట్టే బాధ్యత

ప్రస్తుతం ఉత్తరప్రదేశ్‌లో యోగి ఆదిత్యనాథ్ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం అధికారంలో ఉంది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్‌ను రాష్ట్రవ్యాప్తంగా బలోపేతం చేయడం మోనా ముందున్న ప్రధాన బాధ్యత. పార్టీ క్యాడర్‌ను పునర్వ్యవస్థీకరించడం, సంస్థాగత బలాన్ని పెంచడం, ఇతర పార్టీలతో ఎన్నికల సమన్వయం వంటి అంశాలపై ఆమె దృష్టి పెట్టాల్సి ఉంటుంది.

ఆమెనే ఛాయిస్ ఎందుకు?

ఇక్కడే కాంగ్రెస్ తాజా మార్పుపై అసలు చర్చ మొదలవుతోంది. ఇప్పటివరకు యూపీ కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఉన్న అజయ్ రాయ్ స్థానంలో మోనాను తీసుకురావడం కేవలం నాయకత్వ మార్పుగానే కాకుండా పార్టీ సామాజిక, ప్రాంతీయ సమీకరణాలను పునర్వ్యవస్థీకరించే ప్రయత్నంగా కూడా విశ్లేషణలు ఉన్నాయి. అజయ్ రాయ్ బదులుగా తూర్పు యూపీకి చెందిన బ్రాహ్మణ మహిళా నేతను అధ్యక్షురాలిగా, పశ్చిమ యూపీకి చెందిన ముస్లిం నేత ఇమ్రాన్ మసూద్‌ను వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమించడం ఈ కూర్పులో కీలక అంశంగా కనిపిస్తోంది. అదే సమయంలో అఖిలేశ్ యాదవ్‌తో మోనా కుటుంబానికి ఉన్న రాజకీయ సంబంధాలపై కూడా చర్చ జరుగుతోంది. మరోవైపు అఖిలేశ్ నేతృత్వంలోని ఎస్పీపై తరచూ విమర్శలు చేసిన ఇమ్రాన్ మసూద్‌కు కీలక పదవి ఇవ్వడం ఆసక్తికరంగా మారింది. అంటే.. ఒకవైపు ఎస్పీతో సమన్వయానికి అవకాశం ఉన్న నాయకత్వం, మరోవైపు పశ్చిమ యూపీలో పార్టీ సామాజిక విస్తరణకు ఉపయోగపడే ముఖాన్ని ఒకే బృందంలోకి తీసుకురావడం కాంగ్రెస్ తాజా కూర్పులో కనిపిస్తున్న అంశం. మొత్తంగా.. రాజకీయ కుటుంబ నేపథ్యం, మూడుసార్లు ఎమ్మెల్యేగా అనుభవం, రాష్ట్ర రాజకీయాలపై అవగాహనతో పాటు సామాజిక--ప్రాంతీయ సమీకరణాలను దృష్టిలో పెట్టుకున్న కొత్త టీమ్‌లో మోనా కేంద్ర బిందువుగా నిలిచారు. ఇక 2027 ఎన్నికల ముందు ఆమె కాంగ్రెస్ సంస్థను ఎలా నడిపిస్తారన్నదే కీలకం కానుంది.

ఉన్నత ‘మిథ్య’

దేశవ్యాప్తంగా ప్రభుత్వాలనుంచి తీవ్ర ప్రతిఘటన వస్తున్నా, ఒక్కోసారి దౌర్జన్యం జరుగుతున్నా కాక్రోచ్ జనతా పార్టీ(సీజేపీ) కార్యకర్తలు ప్రాథమిక పాఠశాలలు సందర్శించి అక్కడి దారుణ పరిస్థితుల్ని చాటుతున్నారు. ఉన్నత విద్య సైతం ఈ దేశంలో అలాగే అఘోరించిందని ఇటీవల విడుదలైన ఎస్‌బీఐ రీసెర్చ్ నివేదిక కుండబద్దలుకొట్టింది. ఒకపక్క ప్రపంచంలో ఏ దేశానికీ లేని స్థాయిలో మనకు యువశక్తి పుష్కలంగా ఉన్నదని డబ్బా కొట్టుకొంటున్నా... ఆ యువత తమ సత్తా చాటడానికి అవసరమైన సదుపాయాలేమీ లేవని సీజేపీ విడుదల చేస్తున్న వీడియోలు, ఎస్‌బీఐ రీసెర్చ్ నివేదిక ఏక కంఠంతో చెబుతున్నాయి. మరి స్వాతంత్ర్యానంతరం ఇన్ని దశాబ్దాల్లో ప్రభుత్వాలు ఏం సాధించినట్టు? మనది శరవేగంతో అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ అని మొన్న జూలైలో అంతర్జాతీయ ద్రవ్య నిధి(ఐఎంఎఫ్) సంస్థ ప్రకటించింది. ఈ ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో మన వృద్ధి రేటు 7.8 శాతం. రిజర్వ్ బ్యాంక్ అంచనా 7.0 శాతం కన్నా ఇది అధికం. ప్రపంచ ఆర్థిక వ్యవస్థల్లో ప్రస్తుతం మనం ఆరో స్థానంలో ఉండగా... మరో పాతికేళ్లలో భారత్ తొలి స్థానానికి ఎగబాకుతుందని అమెరికాలోని కొలంబియా యూనివర్సిటీ ఆర్థికవేత్త జెఫ్రీ శాక్స్ ఇటీవల అంచనా వేశారు. గర్వపడాల్సిందే. కానీ ప్రాథమిక విద్య మొదలు ఉన్నత విద్య వరకూ అంతా నాసిరకంగా ఉన్నప్పుడు ఇదంతా ఎలా సాధ్యమన్న ప్రశ్న ఎవరికైనా వస్తుంది... పాలకులకు తప్ప! మనం అమెరికా, చైనాలను అధిగమించబోయే క్రమంలో ఉన్నాంగనుక ఆ రెండు దేశాల్లోనూ విద్యావ్యవస్థలెలా వున్నాయో తెలుసుకోవటం అవసరం. అమెరికా యూని వర్సిటీలు 2024లో ఉన్నత విద్యకు సంబంధించిన పరిశోధన, అభివృద్ధి కోసం 11,770 కోట్ల డాలర్ల నిధులు పొందాయని ఒక నివేదిక చెబుతోంది. ఇందులో ప్రభుత్వాలనుంచి వచ్చింది 6,460 కోట్ల డాలర్లు. మన దగ్గర ప్రభుత్వాలే కాదు... వాటినుంచి ఎకరా 99 పైసలకు వందల ఎకరాలు పొందే ప్రైవేటు సంస్థలు సైతం ఉన్నత విద్యకు నిధులు రాల్చటం లేదని దీన్నిబట్టి తెలుస్తుంది. చైనాలో పరిశోధన, అభివృద్ధి రంగాలకు 2024లో కేటాయించిన మొత్తం దాని వృద్ధి రేటులో 2.69 శాతం. అదే కాలంలో ఉన్నత విద్యారంగంలో మన వ్యయం జీడీపీలో కేవలం 0.84 శాతం. ఉన్నత విద్య వరకూ అన్ని దశలూ ప్రజలకు అందుబాటులో ఉండటం, మౌలిక సదుపాయాలపై అపారంగా వ్యయం చేయటం, వ్యూహాత్మక పరిశోధనకు పెద్ద మొత్తంలో నిధులు వ్యయం చేయటం, పటిష్టమైన ప్రభుత్వ సమన్వయం చైనా ప్రత్యేకతలు. మనం ఆ స్థాయికి చేరుకోవటానికి ఎన్ని దశాబ్దాలు పడుతుంది? మన యూనివర్సిటీలు, కళాశాలలు... వాటిల్లో చేరే విద్యార్థుల సంఖ్య గత కొన్నేళ్లుగా గణనీయంగా పెరిగిన మాట వాస్తవమే అయినా, వీరికి బోధించేందుకు అవసరమైన సిబ్బంది లేరు. దాదాపు మంజూరైన అధ్యాపక పోస్టుల్లో అన్నిచోట్లా మూడోవంతు ఖాళీగా పడివున్నాయి. ప్రస్తుత ఉన్నత విద్యా సంస్థల సంఖ్య 64,756 కాగా, 2014తో పోలిస్తే వీటి వృద్ధి 47 శాతం. ప్రస్తుతం విద్యార్థుల సంఖ్య 4.5 కోట్లు. అధ్యాపకులసంఖ్య కూడా 2013--14 మధ్య ఉన్న 13.7 లక్షలనుంచి 17.3 లక్షలకు చేరింది. కానీ ఇంకా 34 శాతం పోస్టులు ఖాళీ. ప్రొఫెసర్ల స్థాయిలో ఈ ఖాళీలు 54 శాతం. కనీసం పెరిగిన సంఖ్యకు తగినట్టయినా ప్రమాణాలు పెంచటం, పరిశోధన రంగాన్ని పటిష్ట పర్చటం, యూనివర్సిటీలను పరిశ్రమలతో అనుసంధానించటం వంటివి చేయనట్టయితే మన యువతకు బంగారు భవిష్యత్తు ఎలా? ప్రపంచశ్రేణి అభ్యసన పద్ధతుల్ని తీసుకొచ్చి మరింత సామర్థ్యంతో, లోపరహితంగా పరీక్షలు నిర్వహించటానికి నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్‌టీఏ) ఏర్పడింది. అంతవరకూ ఆ బాధ్యతల్ని చూస్తున్న సీబీఎస్ఈ, ఏఐసీటీఈ, వివిధ యూనివర్సిటీలను కాదని ఎన్‌టీఏకు అప్పగించారు. సీజేపీ ఆవిర్భావానికి ఎన్‌టీఏ నిర్వాకమే దారితీసిందంటే తన కప్పగించిన బాధ్యతను అది ఎంత దివ్యంగా నిర్వహించిందో గ్రహించవచ్చు. ప్రతిభను పాడె ఎక్కించే విధానాలనూ, నిర్లక్ష్యాన్నీ, నిరాసక్తతనూ ఇప్పటికైనా ప్రభుత్వాలు విడనాడాలి. ప్రాథమిక విద్య మొదలు ఉన్నత విద్యవరకూ సమూల ప్రక్షాళనకు సంసిద్ధం కావాలి. లేనట్టయితే సాధించిన, సాధించబోయే అభివృద్ధి అర్థరహితమవుతుంది.

ఫ్లైదుబాయ్ ఘటన.. ఉగ్రదాడే: యూఏఈ సంచలన ప్రకటన!

ఫ్లైదుబాయ్ విమాన ఘటనపై ఇప్పటివరకు ఉన్న అనుమానాలకు తెరదించే కీలక ప్రకటన వెలువడింది. కెప్టెన్ స్మిట్ మచ్చార్‌పై కాక్‌పిట్‌లోని క్రాష్ యాక్స్‌తోనే కో-పైలట్ హమామ్ అల్-హమ్మామీ దాడికి యత్నించాడని యూఏఈ తెలిపింది. అంతేకాదు.. ఈ ఘటనను ఉగ్రదాడిగా దాదాపుగా నిర్ధారించింది. దుబాయ్ నుంచి టెల్‌అవీవ్ వెళ్తున్న ఎఫ్‌జెడ్1073 విమానంలో కో-పైలట్ హమామ్ అల్-హమ్మామీ.. కెప్టెన్ స్మిట్ మచ్చార్‌పై కాక్‌పిట్‌లోని క్రాష్ యాక్స్‌తో దాడి చేసి, విమానాన్ని తన నియంత్రణలోకి తీసుకునేందుకు ప్రయత్నించాడని యూఏఈ ప్రాసిక్యూటర్ జనరల్ హమద్ సైఫ్ అల్ షమ్సీ శనివారం వెల్లడించారు. ఈ చర్యను ‘టెర్రరిస్ట్ అటాక్’గా పేర్కొన్నారు. ఘటనకు సంబంధించిన పరిస్థితులు, ఉద్దేశం, ఇతరులతో సంబంధాలు, ఫిజికల్-డిజిటల్ ఆధారాలపై దర్యాప్తు కొనసాగుతోందని తెలిపారు.

విమానం కంట్రోల్ కోసం ప్రయత్నం

సెప్టెంబర్ 30న దుబాయ్ నుంచి టెల్‌అవీవ్ బయలుదేరిన ఫ్లైదుబాయ్ విమానంలో ఈ ఘటన చోటుచేసుకుంది. కాక్‌పిట్‌లో కో-పైలట్ స్మిట్ మచ్చార్‌పై దాడి చేసిన అనంతరం విమాన నియంత్రణను చేపట్టేందుకు ప్రయత్నించాడని యూఏఈ అధికారులు తెలిపారు. సాధారణంగా విమానాల్లో అత్యవసర పరిస్థితుల్లో ఉపయోగించే క్రాష్ యాక్స్ కాక్‌పిట్‌లోనే ఉంటుంది. అదే పరికరాన్ని దాడికి ఉపయోగించినట్లు తాజా దర్యాప్తు వివరాలు వెల్లడిస్తున్నాయి.

వేల అడుగుల మేర ఒక్కసారిగా కిందికి

కాక్‌పిట్‌లో ఘర్షణ జరుగుతున్న సమయంలో విమానం ఒక్కసారిగా వేగంగా కిందికి దిగింది. వివిధ నివేదికల ప్రకారం విమానం దాదాపు 14 వేల నుంచి 17 వేల అడుగుల మేర ఎత్తు కోల్పోయింది. విమానంలో 170 మందికి పైగా ఉన్నారు. తీవ్రంగా గాయపడినప్పటికీ కెప్టెన్ మచ్చార్ కాక్‌పిట్ తలుపు తెరవగలిగారు. దీంతో ప్రయాణికులు, సిబ్బంది లోపలికి వెళ్లి కో-పైలట్‌ను అదుపులోకి తీసుకున్నారు.

ఆ ఇద్దరు పైలట్లతోనే విమానం సేఫ్

విమానంలో ప్రయాణిస్తున్న ఇద్దరు ఆఫ్-డ్యూటీ పైలట్లు పరిస్థితిని చక్కదిద్దేందుకు ముందుకొచ్చారు. వారు విమాన నియంత్రణ చేపట్టి దానిని సౌదీ అరేబియాలోని టబుక్ విమానాశ్రయానికి మళ్లించారు. అక్కడ విమానం సురక్షితంగా ల్యాండ్ అయింది. ఘటన అనంతరం సౌదీ అధికారులు కో-పైలట్‌ను అదుపులోకి తీసుకున్నారు. అనంతరం అతడిని విచారణ కోసం యూఏఈకి తరలించారు.

హమామ్.. గతంపైనా దర్యాప్తు

కో-పైలట్‌ను హమామ్ అల్-హమ్మామీగా గుర్తించారు. అతడు ఒమన్ జాతీయుడని దర్యాప్తు వర్గాలను ఉటంకిస్తూ రాయిటర్స్ తెలిపింది. అతడి గత రికార్డులపైనా ఇప్పుడు అధికారులు దృష్టి పెట్టారు. 2024లో ఒమన్ ఎయిర్‌లో కో-పైలట్ ట్రైనీగా ఉన్న సమయంలో అతడి వద్ద తీవ్రవాద భావజాలానికి సంబంధించిన మెటీరియల్ లభించడంతో విమానాలు నడపకుండా నిలిపివేసినట్లు అమెరికా అధికారులు తెలిపినట్లు ఏబీసీ న్యూస్ పేర్కొంది. అయితే ఆ తర్వాత అతడు పరిపాలనా విభాగంలో కొనసాగినట్లు సమాచారం. అసలు అలాంటి నేపథ్యం ఉన్న వ్యక్తి తర్వాత ఫ్లైదుబాయ్‌లో కో-పైలట్‌గా ఎలా చేరాడు? అతడికి క్లియరెన్స్ ఎలా లభించింది? అనే అంశాలపై దర్యాప్తు కొనసాగుతోంది. ఈ ప్రశ్నలే ప్రస్తుతం విచారణలో కీలకంగా మారాయి.

ఉగ్ర సంస్థలతో సంబంధాలున్నాయా?

కో-పైలట్ ఒంటరిగానే ఈ దాడికి పాల్పడ్డాడా? లేదంటే ఏదైనా తీవ్రవాద సంస్థతో సంబంధం ఉందా? ముందస్తు ప్రణాళిక ఉందా? ఎవరైనా అతడిని ప్రేరేపించారా? అనే అంశాలపై అధికారులు దర్యాప్తు చేస్తున్నారు. యూఏఈ ప్రాసిక్యూటర్ జనరల్ ప్రకారం భౌతిక, డిజిటల్ ఆధారాలను పరిశీలిస్తున్నారు. దర్యాప్తు పూర్తయ్యాక తుది వివరాలను వెల్లడిస్తామని అధికారులు తెలిపారు.

మచ్చార్ ధైర్యంతో తప్పిన పెను ప్రమాదం

దాడిలో తీవ్రంగా గాయపడిన కెప్టెన్ స్మిట్ మచ్చార్ మాత్రం పరిస్థితి విషమంగా ఉన్నప్పటికీ కాక్‌పిట్ తలుపు తెరిచారు. దీంతో ప్రయాణికులు లోపలికి వెళ్లి దాడి చేసిన కో-పైలట్‌ను అదుపులోకి తీసుకోగలిగారు. మరోవైపు ఆఫ్-డ్యూటీ పైలట్లు విమానాన్ని సురక్షితంగా ల్యాండ్ చేయడంతో పెను ప్రమాదం తప్పింది. మచ్చార్ ప్రస్తుతం కోలుకుంటున్నారు.

డీప్‌ఫేక్స్ కట్టడిపై కేంద్రం కసరత్తు

ఏఐ కంటెంట్‌కి మార్కింగ్ తప్పనిసరి చేయడంపై దృష్టి

సోషల్ మీడియాపై బాధ్యత

ఐటీ నిబంధనలను సవరించేలా ప్రతిపాదనలు

న్యూఢిల్లీ: జెనరేటివ్ ఏఐతో రూపొందించిన కృత్రిమ కంటెంట్ (డీప్‌ఫేక్స్, సింథటిక్ కంటెంట్) నుంచి యూజర్లకు రక్షణ కల్పించే దిశగా ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐటీ) నిబంధనలను సవరించడంపై కేంద్రం దృష్టి పెట్టింది. ఇందులో భాగంగా 'ఐటీ రూల్స్ 2021'కి కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీ శాఖ పలు సవరణలను ప్రతిపాదించింది. వీటి ప్రకారం అసలు, నకిలీ కంటెంట్‌కి మధ్య వ్యత్యాసాన్ని యూజర్లు సులువుగా గుర్తించేందుకు వీలుగా సింథటిక్ కంటెంట్‌కి లేబులింగ్, మార్కింగ్ చేయాల్సిన బాధ్యత బడా సోషల్ మీడియా ప్లాట్‌ఫాంలపై (ఎస్ఎస్ఎంఐ) ఉంటుంది. అప్‌లోడ్ చేసిన కంటెంట్.. ఏఐతో తయారు చేసినదా లేదా అనేది యూజర్ల నుంచి ఎస్ఎస్ఎంఐలు డిక్లరేషన్ తీసుకోవాల్సి ఉంటుంది. అంతేగాకుండా,వారిచ్చిన డిక్లరేషన్ నిజమే నా కాదా అనేది కూడా తగు సాంకేతికతను ఉపయోగించి ధృవీక రించుకోవాల్సి ఉంటుంది. విజువల్ అయితే కనీసం 10 శాతం స్థలాన్ని ఆక్రమించేలా, లేదా ఆడియో అయితే ప్రారంభంలోనూ, అది సింథటిక్ కంటెంట్ అని యూజర్లకు స్పష్టంగా తెలిసేలా లేబులింగ్ చేయాల్సి ఉంటుంది. సదరు కంటెంట్‌ను క్రియేట్ చేయడానికి లేదా మార్చడానికి తోడ్పడే సంస్థలకు కూడా ఇది వర్తిస్తుంది. ఇక, 'చట్టవిరుద్ధమైన సమాచారాన్ని' తొలగించాలంటూ సోషల్ మీడియా ప్లాట్‌ఫాంలకు ఆదేశాలు జారీ చేసే అధికారం జాయింట్ సెక్రటరీ అంతకు మించిన స్థాయి గల ప్రభుత్వ సీనియర్ అధికారులు, డీఐజీ అంతకు మించిన స్థాయి గలవారికి మాత్రమే ఉంటుందని కేంద్ర ఐటీ మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు.

గ్రోక్ అబద్ధాల్ని బట్టబయలు చేస్తున్న మేధ, వారి పాలిట వరం

కవులు, కళాకారులు, మేధావులు, జర్నలిస్టులు వరుసగా హత్యలకు గురైనందుకు నిరసనగా ఈ దేశంలో పదేళ్ళ క్రితం 'అవార్డు వాపసీ' అనే ఒక కార్యక్రమం జరిగింది. అప్పుడు కూడా ఇదే ప్రభుత్వం అధికారంలో ఉంది. సత్యం కోసం సంఘర్షిస్తున్న ఇలాంటి వారి వెనక ఇప్పుడు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) కూడా నిలబడింది. గ్రోక్ రంగప్రవేశం చేసింది. గ్రోక్ అనే ఇంగ్లిష్ పదానికి అర్థం - ఎవరైనా, ఏదైనా అంశాన్ని లోతుగా అవగతం చేసుకోవడం - అని! ఈ పదాన్ని మొదట రాబర్ట్ ఎ హెన్లీన్ అనే రచయిత, 'అపరిచితుడు ఒక అపరిచిత దేశంలో' అనే తన ఎక్స్ ఏఐ టూల్‌కు 'గ్రోక్' అని పేరు పెట్టుకున్నాడు. మన దేశంలో అబద్ధాలు ప్రచారం చేస్తూ, మత విద్వేషాలు రెచ్చగొడుతూ అధికారంలో కొనసాగుతున్న రాజకీయ పక్షాల బండారాన్ని ఇప్పుడు ఆ గ్రోక్ బయట పెడుతోంది. గత పదకొండేళ్ళలో ఎంతోమంది మేధావులు, రచయితలు, కవులు, కళాకారులు, రైతులు, మహిళలు, బాధ్యత గల పౌరులందరూ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూనే ఉన్నారు. ప్రభుత్వం అణచివేస్తూనే ఉంది. ఇప్పుడు వీరందరి పక్షాన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ చాట్‌బాట్ రంగంలోకి దిగింది. అధికార పక్షపు అగ్ర నాయకుల అబద్ధాల్ని గ్రోక్ బయటికి తీస్తోంది. ఇప్పుడు గ్రోక్ వారికి ఒక ఛాలెంజ్‌గా మారింది. ప్రతి విషయాన్నీ వక్రీకరించి, అబద్ధపు కథనాలతో దేశ ప్రజల్ని ముఖ్యంగా యువతను తప్పుదారిన నడిపించే కార్యక్రమానికి అడ్డుకట్ట పడింది. గాంధీ, నెహ్రూ కుటుంబాలపై అల్లిన తప్పుడు కథనాలన్నీ పటాపంచలయ్యాయి. కల్పిత కథలు, కుహనా దేశభక్తి జనం తెలుసుకోగలుగుతున్నారు. ఇన్నేళ్ళుగా కొందరు కవులూ, రచయితలూ, వక్తలు, చరిత్రకారులు, స్వతంత్ర జర్నలిస్టులు మర్యాదగా, మెత్తగా చెబుతూ ఉంటే జనాల మెదడుకు ఎక్కడం లేదు. ఇప్పుడీ గ్రోక్ ఏం చేస్తుందీ అంటే... దెబ్బకు దెబ్బ అన్నట్లు-సమాచారమందిస్తోంది. నిజాల్ని కుప్పబోస్తోంది. మనిషి కేంద్రంగా సాధిస్తున్న విజయాల ముందు-వైజ్ఞానిక ప్రగతి ముందు- మతం కేంద్రంగా నడిచే దురహంకారుల పాలన ఎంత కాలం సాగగలదూ? తమలోని కుట్రల్ని, కుతంత్రాల్ని రాల్చేసుకుని - మనుషుల్ని ప్రేమించే, గౌరవించే 'మనుషులు' గా మారక తప్పదు! ఒకవేళ ఈ గ్రోక్‌ను బ్యాన్ చేసి నోరు మూయించి అధికారంలో ఉన్నవారు మరిన్ని అరాచకాలకు దిగితే ఎలా? అని బెంబేలు పడాల్సిన పనే లేదు. అప్పుడు సత్యాన్ని సత్యంగా నిక్కచ్చిగా చెప్పే గ్రోక్ లాంటి వెర్షన్లు రూపం మార్చుకుని, మరో పది వస్తాయి. గ్రోక్ ద్వారా నిజాలేమిటో తెలుసుకుంటున్న జనం అబద్ధాలు చెబుతున్న వారి మీదికి తిరగబడొచ్చు. ప్రజా ఉద్యమాలే వచ్చి ప్రభుత్వాల్ని మార్చుకోవచ్చు. ప్రపంచ దేశాల్లో ఎన్నోచోట్ల చూస్తూనే ఉన్నాం కదా? ఏఐ భవిష్యత్తులో ఎలా రూపుదిద్దుకుంటుందో అవివేకులు ఊహించలేరు. వివేకవంతుడి ఊహను, ప్రణాళికను అందుకోనూ లేరు - రాబోయే యుగం, వైజ్ఞానిక దృక్పథం గల పౌరులదీ, వైజ్ఞానికులదీ కాక తప్పదు.

సరికొత్త ఏఐ తయారీకి బ్లూప్రింట్ సిద్ధం



విభిన్నమైన మూలాధారాల నుంచి సమాచారాన్ని విశ్లేషించి వాస్తవిక ప్రపంచ సమస్యలను మరింత సమర్థవంతంగా పరిష్కరించగల కృత్రిమ మేధ ఆవిష్కరణకు బాటలువేసే 'బ్లూప్రింట్'సిద్ధమైంది. బ్రిటన్‌లోని షెఫీల్డ్ విశ్వవిద్యాలయం, అలాన్ ట్యూరింగ్ ఇన్‌స్టిట్యూట్ శాస్త్రవేత్తలు సంయుక్తంగా ఈ బ్లూప్రింట్‌ను రూపొందించారు. ఈ పరిశోధన తాలూకు వివరాలు ప్రఖ్యాత 'నేచర్ మెషీన్ ఇంటెలిజెన్స్'జర్నల్‌లో ప్రచురితమయ్యాయి. కంటికి కనిపించని, తనకు అర్థంకాని భాష నుంచి సైతం సమాచారాన్ని ఎలాగోలా రాబట్టి దాని సారాన్ని ఒడిసిపట్టే సామర్థ్యంతో కొత్త ఏఐను సృష్టించేందుకు ఈ బ్లూప్రింట్ అక్కరకొస్తుందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ప్రస్తుతమున్న ఏఐలు చిత్రాలు, వీడియోలు, వాక్యాలు, శబ్దాలు, సెన్సార్‌లలో ఏకకాలంలో ఏదో ఒకటి, రెండు అంశాల నుంచి మాత్రమే డేటాను సంగ్రహించగలవు. కానీ అన్నిరకాల డేటాను విశ్లేషించేలా మల్టీమోడల్ ఏఐ వ్యవస్థను రూపొందించనున్నారు. దృశ్య, శ్రవణ, పర్యావరణ, పరిసర, సెన్సార్ డేటాలను ఏకకాలంలో విశ్లేషించగలిగితే స్వయంచోదిత కార్ల వంటి వాటిని మరింత సమర్థవంతంగా నిర్వహించవచ్చు. దీంతోపాటే వైద్య, చికిత్స, జన్యు డేటాలను ఏకకాలంలో విశ్లేషించగలిగితే వ్యాధి నిర్ధారణ పరీక్షలతోపాటు ఏఏ ఔషధాల సమ్మేళనం ఎంత మోతాదులో ఖచ్చితత్వంతో పనిచేస్తుందో సులువుగా కనిపెట్టవచ్చు. "భవిష్యత్ విపత్తులు, సుస్థిర ఇంధనం, వాతావరణ మార్పుల వంటి అంశాలకు పరిష్కారాలు వెతకాలంటే విస్తృతస్థాయి డేటాను లోతుగా విశ్లేషించగలగాలి"అనిఈ పరిశోధనకు సారథ్యం వహించిన ప్రొఫెసర్ హైపింగ్ లూ అన్నారు. షెఫీల్డ్ యూనివర్సిటీలో కంప్యూటర్ సైన్స్, మెషీర్ ఇంటెలిజెన్స్ విభాగంలో ఈయన ప్రొఫెసర్‌గా కొనసాగుతున్నారు.

ఆన్‌లైన్ మోసాలను అరికట్టేందుకు.. మెటా కొత్త సెక్యూరిటీ ఫీచర్..!

సోషల్ మీడియా కంపెనీ మెటా ఆన్‌లైన్ మోసాలు అరికట్టేందుకు చర్యలు తీసుకుంటుంది. ఇందులో భాగంగా కొత్తగా సెక్యూరిటీ ఫీచర్స్‌తో పాటు అవెర్నెస్ టూల్స్‌ను ప్రారంభించింది. ప్రత్యేకంగా సైబర్ మోసాల బారి నుంచి వినియోగదారులను రక్షించడమే లక్ష్యంగా వీటిని తీసుకువచ్చింది. చూజర్లు ఇప్పుడు వాట్సాప్‌లో తెలియని వ్యక్తితో తమ స్క్రీన్‌ను షేర్ చేసిన సమయంలో వార్నింగ్ మెస్సేజ్ వస్తుందని మెటా కంపెనీ పేర్కొంది. చాలా మంది స్కామర్స్ బ్యాంక్ వివరాలు, ఓటీపీలు వంటి సున్నితమైన సమాచారాన్ని తస్కరిస్తారని కంపెనీ చెబుతున్నది. ఈ కొత్త టూల్ అనుమానాస్పద కార్యకలాపాల గురించి యూజర్లకు హెచ్చరికలు చేస్తుంది. మెసెంజర్‌లో ఏఐ ఆధారిత స్కామ్ డిటెక్షన్ సిస్టమ్ ప్రస్తుతం మెటా పరీక్షిస్తోంది. అనుమానాస్పద మెస్సేజ్‌లు వస్తే.. యూజర్‌ను హెచ్చరిస్తుంది. అవసరమైతే చాట్‌ను ఏఐ స్కానింగ్ కోసం పంపే అవకాశం ఉంటుంది. అదనంగా, పాస్‌కీస్ ఫీచర్‌ను ఫేస్‌బుక్, మెసెంజర్, వాట్సాప్‌లకు సైతం జోడించొచ్చు. దాంతో యూజర్ల ఫింగర్‌ప్రింట్, ఫేస్, పిన్ ఐడీలను భద్రంగా ఉంచుకోవచ్చు. ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్‌లలోని 'సెక్యూరిటీ చెకప్' ఫీచర్ ఇప్పుడు యూజర్ల తమ అకౌంట్ సెక్యూరిటీ సెట్టింగ్స్‌ను సమీక్షించుకోవడానికి అనుమతిస్తుంది మెటా పేర్కొంటున్నది. వాట్సాప్‌లో 'ప్రైవసీ చెకప్' యూజర్లు వారిని గ్రూప్‌లకు ఎవరు చేర్పించాలో నిర్ణయించడంలోనూ సహాయపడుతుంది. ఈ ఏడాది ప్రథమార్థంలో మయన్మార్, లావోస్, కంబోడియా, యూఏఈ, ఫిలిప్పీన్స్ వంటి దేశాల నుంచి పనిచేస్తున్న ఎనిమిది మిలియన్లకుపైగా స్కామ్ అకౌంటర్లను బ్లాక్ చేసినట్లు మెటా వెల్లడించింది. కస్టమర్ సపోర్ట్ పేరుతో ప్రజలను మోసం చేయడానికి ప్రయత్నిస్తున్న 21వేలకుపైగా ఫేక్ పేజీలు, అకౌంట్లను తొలగించామని చెప్పింది.

ఈ ఆహారాలను రోజూ తినండి.. కంటి చూపు మెరుగు పడుతుంది.. కళ్లద్దాలను వాడాల్సిన అవసరం ఉండదు..



ఒకప్పుడు ప్రజలకు కేవలం వృద్ధాప్యం వస్తేనే కంటి చూపు మందగించేది. వయస్సు మీద పడితేనే కంటి సమస్యలు వచ్చేవి. అద్దాలను కూడా వృద్ధాప్యంలోనే ధరించేవారు. కానీ ఇప్పుడు అలా కాదు. చిన్న వయస్సులో ఉన్నవారు కూడా కంటి సమస్యలతో బాధపడుతున్నారు. కంటి చూపు కూడా సరిగ్గా ఉండడం లేదు. దీంతో చిన్నారులు సైతం కళ్లద్దాలను ధరించాల్సిన పరిస్థితి ఏర్పడింది. అయితే ఇందుకు ప్రధాన కారణం ఆహారం అని చెప్పవచ్చు. సరైన ఆహారాన్ని తీసుకోకపోవడం వల్లనే ప్రస్తుతం చాలా మందికి కంటి చూపు మందగిస్తోంది. పోషకాహార లోపం వల్ల కంటి సమస్యలను ఎదుర్కొంటున్నారు. కానీ సరైన ఆహారాన్ని వేళకు తీసుకుంటే కంటి చూపును సరి చేసుకోవచ్చని, దీంతో కళ్లద్దాలను వాడాల్సిన అవసరం ఉండదని నేత్ర వైద్య నిపుణులు సూచిస్తున్నారు. కళ్లు ఆరోగ్యంగా ఉండాలంటే పౌష్టికాహారం తీసుకోవడం తప్పనిసరి అని వారు చెబుతున్నారు.

వీటిని తినాలి..

కళ్లు ఆరోగ్యంగా ఉండేందుకు గాను పలు రకాల విటమిన్లు, మినరల్స్, ఇతర పోషకాలు సహాయం చేస్తాయి. విటమిన్లు ఎ, సి, ఇలతోపాటు జింక్, యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉండే ఆహారాలను తీసుకోవాల్సి ఉంటుంది. వీటి వల్ల కళ్లలోని కణాలకు జరిగే నష్టం నివారించబడుతుంది. కంటి సమస్యలు రాకుండా అడ్డుకోవచ్చు. క్యారెట్లు, ఎరుపు రంగులో ఉండే క్యాప్సికం, బ్రోకలీ, పాలకూర, స్ట్రాబెర్రీలు, చిలగడదుంపలు, నిమ్మజాతి పండ్లు, యాపిల్స్, టమాటా వంటి ఆహారాలను తీసుకోవడం వల్ల ఆయా పోషకాలు అధికంగా లభిస్తాయి. ఇవి కళ్లను ఆరోగ్యంగా ఉంచుతాయి. కంటి చూపు మెరుగు పడేలా చేస్తాయి. దీంతో కంటి సమస్యలు రాకుండా కళ్లను సురక్షితంగా ఉంచుకోవచ్చు. అలాగే చేపలు, అవిసె గింజలు, బాదంపప్పు వంటి ఆహారాలను తింటుండాలి. వీటిల్లో ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు అధికంగా ఉంటాయి. ఇవి కంటి చూపు మెరుగు పడేలా చేస్తాయి. కళ్లను రక్షిస్తాయి.

ఆకుకూరలు, కోడిగుడ్లు..

ఆకుపచ్చని కూరగాయలు లేదా ఆకుకూరలతోపాటు కోడిగుడ్లను రోజువారి ఆహారంలో భాగం చేసుకోవాలి. వీటిల్లో కెరోటినాయిడ్స్ అధికంగా ఉంటాయి. ఇవి కళ్లను ఆరోగ్యంగా ఉంచుతాయి. కళ్ల కణాలను రక్షిస్తాయి. వృద్ధాప్యంలో కళ్లలో శుక్లాలు ఏర్పడకుండా చూస్తాయి. అలాగే కళ్లు ఆరోగ్యంగా ఉండాలంటే కచ్చితంగా రోజూ వ్యాయామం చేయాల్సి ఉంటుంది. రోజూ కనీసం 30 నిమిషాల పాటు అయినా వ్యాయామం చేస్తుంటే ఫలితం ఉంటుంది. రోజూ వాకింగ్ లేదా యోగా వంటివి చేస్తుంటే కళ్లను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు. ఎండలో ఎక్కువగా తిరిగే వారు కళ్లకు రక్షణగా చలువ కళ్లద్దాలను ధరిస్తే మేలు జరుగుతుంది. దీని వల్ల కళ్లు సుర క్షితంగా ఉంటాయి. ముఖ్యంగా సూర్యుని నుంచి వచ్చే అతినీలలోహిత కిరణాల బారి నుంచి కళ్లకు రక్షణ లభిస్తుంది. కంటి చూపు దెబ్బతినకుండా ఉంటుంది.

ఈ జాగ్రత్తలను కూడా పాటించాలి..

డయాబెటిస్, హైబీపీ వంటి సమస్యలు ఉంటే సహజంగానే కంటి చూపు మందగించడం లేదా కళ్ల ఆరోగ్యం దెబ్బ తినడం జరుగుతుంది. కనుక ఆయా సమస్యలు ఉన్నవారు తరచూ కంటి పరీక్షలు చేయించుకోవాలి. ఏదైనా సమస్య ఉన్నట్లు తేలితే వైద్యుల సూచన మేరకు మందులను వాడుకోవాలి. దీంతో కళ్లను సురక్షితంగా ఉంచుకోవచ్చు. అలాగే రోజూ గంటల తరబడి కంప్యూటర్ల ఎదుట కూర్చుని పనిచేసేవారు కచ్చితంగా మధ్య మధ్యలో విరామం తీసుకోవాలి. అందుకు గాను 20-20-20 అనే నియమాన్ని పాటించాల్సి ఉంటుంది. అంటే ప్రతి 20 నిమిషాలకు ఒకసారి 20 అడుగుల దూరంలో ఉండే వస్తువులను కనీసం 20 సెకన్ల పాటు చూడాలి. ఈ నియమాన్ని పాటిస్తుంటే కళ్లపై పడే ఒత్తిడిని తగ్గించుకోవచ్చు. దీని వల్ల కళ్ల ఆరోగ్యం దెబ్బ తినకుండా చూసుకోవచ్చు. అలాగే పొగ తాగడం, మద్యం సేవించడం మానేయాలి. వీటి వల్ల కళ్ల ఆరోగ్యం దెబ్బ తింటుంది. కళ్లద్దాలు, కాంటాక్ట్ లెన్స్‌ను ధరించే వారు వాటిని ఎల్లప్పుడూ శుభ్రంగా ఉంచుకోవాలి. ఈ విధంగా ఆయా ఆహారాలను తింటుంటూ ఆయా జాగ్రత్తలను పాటిస్తుంటే కంటి చూపు మెరుగు పడుతుంది. కళ్లు ఆరోగ్యంగా ఉంటాయి.

మన మెదడే.. కంప్యూటర్ చిప్!?

చిప్ స్థానంలో 'మినీ బ్రెయిన్స్'

ఏఐకి మానవ మస్తిష్క బలం

స్విట్జర్లాండ్‌లో ప్రయోగాలు

కంప్యూటర్ చిప్‌ల స్థానంలో మానవ మస్తిష్కంలోని కణ సముదాయాలను (మినీ బ్రెయిన్స్) ఉంటే.. మన జీవశక్తితో కంప్యూటర్లు పనిచేయడం మొదలుపెడితే.. అసాధ్యం అనిపిస్తోంది కదూ! కానీ, ఇది సాధ్యం కావచ్చు అంటున్నారు శాస్త్రవేత్తలు. ఇదే జరిగితే జీవశక్తితో కంప్యూటర్లు నడుస్తాయి. దీన్నే 'బయోకంప్యూటింగ్' లేదా 'వెట్‌వేర్' అంటున్నారు. స్విట్జర్లాండ్, వెవీలోని 'ఫైనల్‌స్పార్క్' స్టార్టప్ ప్రయోగశాల శాస్త్రవేత్తలు.. మినీ బ్రెయిన్స్ సజీవంగా ఉంచటానికి అవసరమైన పోషకాలతో కూడిన ద్రవాన్ని తయారు చేయటంతో ఈ పరిశోధనలో మరొక ముందడుగు పడింది. జీవమున్న 'మినీ బ్రెయిన్స్'ను ప్రాథమిక కంప్యూటర్ ప్రాసెసర్‌లుగా ఉపయోగించటానికి అవి 'బతికి' ఉండటం ఎంతో అవసరం. మినీ బ్రెయిన్స్ నిర్జీవం అయిపోతే ల్యాప్‌టాప్‌లోని ప్రాసెసర్‌ల మాదిరిగా వాటిని రీబూట్ చేయలేం. అయితే వీటిని ల్యాబ్‌లో అనంతంగా పునరుత్పత్తి చేయగల అవకాశం ఉండటం 'వెట్‌వేర్'పై పనిచేస్తున్న శాస్త్రవేత్తల్లో ఆశలు రేకెత్తిస్తోంది.

వెట్‌వేర్‌ను ఎలా సృష్టిస్తారు?

అజ్ఞాత మానవ దాతల చర్మం నుంచి మూల కణాలు కొనుగోలు చేసి న్యూరాన్‌లుగా మారుస్తారు. చర్మ కణాలను మిల్లీ మీటరు వెడల్పులో 'బ్రెయిన్ ఆర్గానాయిడ్‌లు' అనే సమూహాలుగా సేకరిస్తారు. అవి 'పండు ఈగ' లార్వా మెదడు ఎంత సూక్ష్మంగా ఉంటుందో అంత సూక్ష్మంగా ఉంటాయి. ప్రయోగశాలలో ఈ ఆర్గానాయిడ్‌లకు ఎలక్ట్రోడ్‌లు (విద్యుత్ వాహకాలు) జత చేస్తారు. ఇవి ఆర్గనాయిడ్‌ల పనితీరును అధ్యయనం చేస్తాయి. ఆర్గనాయిడ్‌లను కొద్దిపాటి విద్యుత్తుతో ప్రేరేపిస్తారు. అవి స్పందిస్తే సంప్రదాయ కంప్యూటింగ్ విధానమైన '1',గానూ, స్పందించకపోతే '0'గానూ గుర్తిస్తారు. అంటే కంప్యూటర్‌లకు జీవం వచ్చినట్లే! 'ఫైనల్ స్పార్క్' చెబుతున్న ప్రకారం ఆర్గానాయిడ్‌లు ఆరు నెలల వరకు జీవిస్తాయి.

'ఏఐ'కి ఏనుగు బలం!

చాట్‌జీపీటీ వంటి భారీ ఏఐ ఇంజిన్‌లను నడిపిస్తున్న సూపర్ కంప్యూటర్‌లు.. మానవ మెదడులోని కణాలను, నాడీ వ్యవస్థను పోలిన సిలికాన్ సెమీ కండక్టర్‌లను ఉపయోగించటం తెలిసిందే. అయితే మెదడు కణాలను లేదా 'మినీ బ్రెయిన్స్'ను ఉపయోగించి తయారు చేసే ప్రాసెసర్‌లు ఏదో ఒక రోజు, ప్రస్తుతం కృత్రిమ మేధ విజృంభణకు శక్తిని ఇస్తున్న చిప్‌ల స్థానాన్ని ఆక్రమిస్తాయని ఫైనల్‌స్పార్క్ ల్యాబ్ సహ%-%వ్యవస్థాపకులు ఫ్రెడ్ జోర్డాన్ ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. అదే జరిగితే.. ఏఐ వల్ల పర్యావరణ కాలుష్యమూ తగ్గిపోతుంది.

'వెట్‌వేర్' సాధ్యమేనా!

ఆర్గానాయిడ్‌లతో ప్రాసెసర్‌ను సృష్టించటం అసంభవమని కొందరు శాస్త్రవేత్తలు వాది స్తున్నారు. 'మానవ మెదడులోని 10,000 కోట్ల న్యూరాన్‌లతో పోలిస్తే ఆర్గానాయిడ్‌లో ఉండేవి పది వేల న్యూరాన్లే. పైగా వీటిల్లో 'నొప్పి గ్రాహకాలు' ఉండవు. అలాగే మాన వ మెదడు.. 'స్పృహ'ను ఎలా కలిగిస్తోందనే విషయం, ఇంకా మెదడు పనితీరుకు సంబంధించిన అనేక అంశాలు నేటికీ మిస్టరీగానే ఉన్నాయి' అనేది వారి వాదన. ప్రపంచ వ్యాప్తంగా.. ఫైనల్‌స్పార్క్ సృష్టించిన ఆర్గానాయిడ్స్‌తో ప్రపంచ వ్యాప్తంగా 10 వర్సిటీలు పరిశోధనలు చేస్తున్నాయి. ఇంగ్లండ్‌లోని యూనివర్సిటీ ఆఫ్ బ్రిస్టల్‌లోని పరిశోధకులు.. ఒక ఆర్గానాయిడ్‌ను రోబో మెదడుగా ఉపయోగించి బ్రెయిలీ అక్షరాల మధ్య తేడాను గుర్తించే ప్రయత్నం చేస్తున్నారు. అమెరికాలోని జాన్ హాప్‌కిన్స్ యూనివర్సిటీ శాస్త్రవేత్తలు ఆటిజం, అల్జీమర్స్ వంటి సమస్యలతో బాధపడేవారి మెదడు పనితీరును తెలుసుకునేందుకు, తద్వారా వాటికి కొత్త ట్రీట్‌మెంట్లు కనుక్కునేందుకు ఫైనల్‌స్పార్క్ ఆర్గానాయిడ్స్‌నే ఉపయోగించారు.



హార్డ్‌వేర్

కంప్యూటర్‌లలో: లోహ భాగాలు, చిప్స్

మానవులలో: మెదడు కణాలు, నాడీ వ్యవస్థ

సాఫ్ట్‌వేర్

కంప్యూటర్‌లలో : ప్రోగ్రామ్‌లు, యాప్‌లు

మానవులలో: ఆలోచనలు,జ్ఞాపకాలు, అభ్యాసం

వెట్‌వేర్

కంప్యూటర్‌లలో : ఇంకా తయారు కాలేదు.

మానవులలో : సేంద్రియ, జీవమున్నహార్డ్‌వేర్

వెట్‌వేర్ ప్రయోజనాలు

రోగ నిర్ధారణ : శరీరంలో నిర్దిష్ట రకాల కణాల గుర్తింపు.

ప్రోస్థెటిక్స్: కృత్రిమ అవయవాల సృష్టిలో తోడ్పాటు

డేటా నిల్వ: డీఎన్ఏ దీర్ఘకాలిక డేటా నిల్వకు స్థిరమైన ఏర్పాటు.

హైబ్రిడ్ బయో ఎలక్ట్రానిక్ పరికరాలు: ఎలక్ట్రానిక్ హార్డ్‌వేర్‌తో కలపటం ద్వారా కొత్త బయో పరికరాల సృష్టి

Printed, Polished, Owned by BESTHA SHIVA RAMUDU & Printed UTTEJITA PRINTERS H.NO -801, BUDHAWAR PETA, KURNOOL, ANDHRA PRADESH - 518001.
APTEL2023/88704 & Published at D.No.4-458, PAIGEAR, NANDAVARAM, V&P. KURNOOL D.T. (A.P)-518343,CELL:9494741301.